
Regd. No. HSE/929/2014-2016
Printed on 05-10-2014
Sthanika Palana
RNI No. APTEL/27888/2009
No. AP/HSE-03/WPP/2013-2014




తాజా సమాచారం కోసం www.apard.gov.in
మరియు YouTube facebook /amrapard
టోల్ ఫ్రీ నెం.: 1800 425 7070






అక్టోబర్, 2014

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 9 పేజీలు: 68 వెల: రూ. 20/-

## దేశ భవిష్యత్తు శాస్త్ర సాంకేతికతపై ఆధార పడి వుంది అందుకు యువతరం గట్టి కృషి చేయాలి - *మహాత్మా గాంధీ*





ది. 03-09-2014 న ఎ.ఎం.ఆర్. అపార్డ్‌లో జరిగిన సాంఘిక, ఆర్థిక సమగ్ర కుటుంబ సర్వే పై మేధోమథన సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణా పంచాయితీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ. జె. రెమండ్ పీటర్ ఐ.ఏ.ఎస్



15.09.2014 తేదిన పీసా చట్టంపై అపార్డులో జరిగిన వర్క్‌షాపులో మాట్లాడుతున్న కేంద్ర పంచాయితీ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి నీరజా శేఖర్, ఐ.ఎ.ఎస్., ఎ.పి. పంచాయతీ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ జవహర్ రెడ్డి ఐ.ఏ.ఎస్., ఎ.పి పంచాయతీ రాజ్ కమీషనర్ శ్రీ డి. వరప్రసాద్, ఐ.ఏ.ఎస్., అపార్డు సెంటర్ హెడ్ శ్రీ సూర్యనారాయణరెడ్డి.






గాంధీ జయంతి సందర్భంగా ది. 2.10.2014 న అపార్డులో మహాత్ముని విగ్రహానికి పూలమాల వేస్తున్న అపార్డ్ సిబ్బంది




24-09-2014 తేదీన అపార్డులో ప్రారంభమైన బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఎ.ఎం.ఆర్-అపార్డ్ జాయింట్ డైరెక్టర్ శ్రీ కె. యాదయ్య.

AMR-APARD

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక


సంపుటి: 6 సంచిక: 9

అక్టోబర్, 2014



ఎడిటర్

**జె. రేమండ్ పీటర్** ఐ.ఏ.ఎస్.

కమీషనర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు

**కె. యాదయ్య**

**హెచ్. కూర్మారావు**

**ఆర్. సూర్యనారాయణరెడ్డి**

**డా॥ కె. ఆసయ్య**

**ఎ. నాగేశ్వరరావు**



కాన్సెప్ట్, ప్లానింగ్, ఎడిటింగ్, డిజైనింగ్

**సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్, అపార్డ్ & కాక్స్టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**

హైదరాబాద్

ప్రచురణ

ఎ.ఎం.ఆర్. - అపార్డ్



రాజేంద్రనగర్

హైదరాబాద్-500 030

ఆంధ్రప్రదేశ్, ఇండియా

ఫోన్ : 040-24018656

ఫ్యాక్స్ : 040-24017005

E-mail : editorsthanikapalana@gmail.com

Website: www.apard.gov.in



ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని అపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.


# విషయ సూచిక


సంపాదకీయం ..... 4

తెలంగాణ నూతన ప్రభుత్వ నిర్ణయాలు ..... 5

ఆదివాసీ పోరాటయోధుడు కొమరం భీం కు ఘననివాళి ..... 6

ఈ-పంచాయతీలుగా గ్రామ పంచాయితీలు ..... 7

సద్దుల పండుగ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం ..... 8

బతుకమ్మ పండుగ ..... 9

ఎ.ఎం.ఆర్. - అపార్డులో బతుకమ్మ ఉత్సవాలు ..... 10

అపార్డ్‌లో 'స్వచ్ఛ భారత్' ..... 11

ప్రతిజ్ఞ ..... 11

స్వచ్ఛ భారత్‌కు శ్రీకారం ..... 12

గ్రామాలలో పారిశుద్ధ్య మెరుగుదలకు గాంధీజీ మార్గదర్శకాలు ..... 14

ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో సి.ఇ.ఓ.పాత్ర ..... 16

గ్రామ పంచాయితీల పాలనలో సమన్వయం ప్రాముఖ్యత ..... 19

గ్రామపంచాయతీ ఆర్థిక వ్యవహారాల నిర్వహణ ..... 22

పంచాయితీలు, మునిసిపాలిటీల సామర్థ్యాలు ..... 28

గ్రామాలు - ప్రజాస్వామ్యం ! ..... 31

బంగారు తెలంగాణ ..... 31

ప్రియమైన స్నేహితులారా... ..... 32

బి.ఎన్.వి.లు నిస్వార్థంగా పని చేయాలి ..... 32

అందరం కలిసి ప్రపంచంలో ఉన్న ఆకలిని అంతమొందిద్దాం ..... 33

భారత్ నిర్మాణ్ వాలంటీర్ల అపూర్వ విజయాలు ..... 34

అపార్డులో సమగ్ర భాగస్వామ్య ప్రణాళిక ప్రక్రియపై శిక్షణ ..... 36

సామాజికవాది ఎస్.ఆర్. శంకరన్! ..... 37

ఆదివాసి మహిళలు - సాధికారత ..... 38

తేట తెలుగు లీవీ - మన పి.వి. ..... 40

మ్యూజిక్ వ్యాధులను నయం చేస్తుంది ..... 44

భారతదేశంలో పంచాయితీరాజ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన వివిధ కమిటీలు ..... 45

ఆనాటి బంజరు భూమి ఈ నాటి బంగారు భూమి ..... 46

భారతీయ రాజనీతి తత్వంలో గాంధేయవాదం ..... 47

ప్రభుత్వ భూములు - పంట భూముల అజమాయిషీ ..... 55

తెలంగాణ ప్రాంతం కౌల్దారీ మరియు వ్యవసాయ భూముల చట్టం 1050 ..... 56

రిజర్వుడు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ల పూర్వపరాలు ..... 58

ప్రజల ప్రణాళికలతో అభివృద్ధిబాట ..... 60

విజయ దశమి ..... 61

భూగర్భ జలాలను జాగ్రత్తగా ఉపయోగించాలి ..... 64

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ 2014-2015 సంక్షేమ అభివృద్ధికి ప్రాధాన్యత ..... 66

# భూమి, భూదానోద్యమం, భూమిలేని పేదలు

**భూ**మి మనిషి మనుగడకు ఆధారం. భూమిలేని వాడు దేశ దిమ్మరి భూమున్న వాడు జమీందారు. భారత దేశంలో అతి ఎక్కువుగా, అతి తక్కువగా భూమున్నవారున్నారు. లేని వారు అతి ఎక్కువుగా వున్నారు. వీరి మధ్య వ్యత్యాసం వలన పేదరికం పరిడవిల్లుతుంది. ఈ ఇద్దరి మధ్య సమానత్వం తెచ్చేందుకు ఎందరో ప్రయత్నం చేశారు. సాధ్యపడలేదు. అందుకనే ఎవరి వద్దనైతే భూమి ఎక్కువగా ఉందో వారు స్వచ్ఛందంగా భూదానం చేయడం వలన ఆ భూమిని భూమిలేని నిరుపేదలకు పంచడం ద్వార వారి భుక్తికి లోటు లేకుండా చేయడానికి కొంతమంది ప్రతిభభూనారు. స్వాతంత్రోద్యమం కాలంలో గాంధీ అనుచరులుగా పేరొందిన ఆచార్య వినోభాభావే 1947 ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్‌లోని పోచంపల్లిలో భూదానోద్యమంను ప్రారంభించారు. ఆ రోజున రామిరెడ్డి అనే రైతు వినోభాభావె ఆధర్శాలకు, ఆయన ఆలోచన విధానాలకు ప్రభావితుడై తనకున్న 145 ఎకరాల భూమిలో నుండి 102 ఎకరాల భూమిని ఆచార్య వినోభాభావేకు అందజేయడం జరిగింది. ఇటువంటి భూదానంతో స్ఫూర్తి పొందిన మరికొంతమంది ప్రభావితులై ఎకరం నుండి వేల ఎకరాలు కూడ దానం చేయడం జరిగింది. అలా పోచంపల్లి నుండి ప్రారంభమైన భూదానోద్యమ యాత్ర వరంగల్ హన్మకొండల మీదుగా మహారాష్ట్రలోని గాంధీ గ్రామ్ వరకు నడిచి చివరకు నాగపూర్ వద్ద ముగిసింది. ఈ మధ్యకాలంలో స్వచ్ఛందంగా 5 వేల ఎకరాలను భూమిని దానంగా సేకరించడం/పొందడం జరిగింది.

ఆచార్య వినోభాభావే తెలుగువాడు కావడం ఒక ఎత్తు ఆయన తెలంగాణ వాడగుట మరొక ఎత్తని చెప్పవచ్చు. సేకరించిన భూమిని భూమిలేని పేదలకు అక్కడికక్కడే పంచిఇవ్వడం అనేది ఆయన దాతృత్వానికి నిలువుటద్దంగా చెప్పవచ్చును. ఈ కార్యక్రమంలో వినోభాభావేకు మహాత్మగాంధీ ఆశీస్సులు కొనసాగడం కూడ భూదానోద్యమంకు మరింత ప్రచారం దొరికింది. ఇట్టి భూదానకమిటీలను జిల్లాల వారీగా ఏర్పాటు చేసి స్వచ్ఛందంగా భూమిని దానం చేసిన వారిని పొగుడుతూ ఇటు పేదలకు సహాయ పడడం జరిగింది. 1947-49 మధ్యకాలంలో భూదానోద్యమం క్రింద 5.76 లక్షల ఎకరాల భూమిని సేకరించి పేదలకు పంచడం జరిగింది. ఇచ్చిన భూమి మంచిదైతే వెంటనే వారు సేద్యపు పనులు చేసి మరికొంతమందికి ఆదర్శప్రాయంగా నిలిచారు. ఈ నేపథ్యంలో నాయకులు, ప్రజలు తమ వంతు సేవా సహకారాన్ని అందించేవారు. ఇదే పద్ధతిలో భూదానోద్యమం క్రింద రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భూమిని సేకరించి భూమిలేని పేదలకు పంచినట్లు రికార్డులు చూపుతున్నాయి. భూదానోద్యమ బోర్డు మిగిలిన భూమిని కాపాడుకొంటు వస్తున్నాయి.

నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం భూమి లేని పేదలకు, ఎస్.సి. లు, ఎస్.టి. లకు 3 ఎకరాల భూమిని పంపిణి చేయాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు నిర్ణయించడం ఎంతో ముదావాహం.

గిరిజన తరగతుల వారి సంరక్షణార్థం భూదాన విధానాన్ని ఏర్పరచి భూమిలేని నిరూపేదలకు పంపిణి చేయడం కూడా జరిగింది. వీరు తండాలు ఏర్పరుచుకొని అచ్చటనే వారి స్థిర నివాసం ఏర్పరుచుకొన్నారు. ఇటీవల గిరిజన తండాలను కూడ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం నడుం బిగించింది.

నేడు భూదానం వలన సేకరించిన భూమి భూదానోద్యమం బోర్డు ఆధ్వర్యంలో ఉంది. పంచకుండ మిగిలిన భూమి బోర్డు సంరక్షణలో నుంచడం జరిగింది. పేదలకు తెలంగాణ రాష్ట్రంలో భూ పంపిణిని 2014 ఆగస్టు 15 న చేపట్టడం హర్షించదగిన విషయం.

(జె. రేమండ్ పీటర్)

# తెలంగాణ నూతన ప్రభుత్వ నిర్ణయాలు

తెలంగాణ ముఖ్యమంత్రిగా కె. చంద్రశేఖర్‌రావు ఈ మూడు నెలల్లో చేసిన దానికంటే ఏం చేయబోతున్నారో చెప్పడానికే ఎక్కువ ప్రాదాన్యత నిచ్చినట్లు వ్యక్తమవుతుంది. తెలంగాణా పునర్నిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి, ఆయన చేయబోయే కార్యచరణ ప్రణాళికను గూర్చి వివరించారు. విదేశాలకు వెళ్ళి సింగపూర్, థాయ్‌లాండ్ నుండి పెట్టుబడులు తెచ్చారు.



ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం హామీలను నెరవేర్చడానికి ఒకసారి కేబినేట్ సమావేశంలో ఒకేసారి 43 నిర్ణయాలు తీసుకొని రికార్డును సృష్టించారు.

వాటిలో ముఖ్యమైనవి ఆటోరిక్షాలపై రవాణా పన్నురద్దు, వ్యవసాయ ట్రాక్టర్లపై రవాణా పన్ను బకాయిలు రూ. 75 కోట్ల మేర రద్దు, నిజామాబాద్ జిల్లాలో ఎర్రజొన్న రైతులకు రూ.11 కోట్లు బకాయిల చెల్లింపు, మరమగ్గాల కార్మికులను ఆదుకొనేందుకు లక్ష దాకా రుణమాఫీ చేయాలన్న నిర్ణయం.

అందుకుగాను తొలివిడతగా రూ. 5.50 కోట్లు విడుదల. బతుకమ్మ బోనాలు పండుగల అధికారికంగా నిర్వహణ, తెలంగాణ ఉద్యమ అమరులకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం వంటి పలు నిర్ణయాలును తీసుకొని వాటిని వరసగా అమలులోకి తెస్తున్నారు.

హైదరాబాదులో పోలీసు వ్యవస్థను ఆధునికరించే చర్యలలో భాగంగా పోలీసులకు కొత్త వాహనాలను సమకూర్చారు. భవిష్యత్తు తెలంగాణాకు దిశానిర్దేశనం చేసే 'మన ఊరు -మన ప్రణాళిక' ను ఆరంభించడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 'సమగ్ర సర్వే' జరిపించి వివిధ పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించే చర్యలు తీసుకొన్నారు. తీసుకొంటున్నారు.

దళితులకు మూడెకరాల భూమి పంపిణీని ఆగస్టు 15 ప్రారంభించి హామీలను మరువలేదు అనే అభిప్రాయాన్ని ప్రజలలో కలిగించారు.

దళితులు, ఎస్‌టిలు, మైనారీటీల ఆడపిల్లల పెళ్ళి ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని చెప్పి, దానికి తగినట్లుగా కె.సి.ఆర్ రూపొందించిన 'కళ్యాణ లక్ష్మీ', 'షాదీ ముబారక్' పథకాలు ఇప్పటిదాక ఆయన ప్రకటించిన పథకాలలో ఎక్కువ పేరు తెచ్చుకున్నాయని చెప్పవచ్చును.

ఈ నిర్ణయాలు, హామీలు అన్నింటిలో రైతు రుణ మాఫీకి మొదటిసారిగా రూ. 4.250 కోట్లు అంటే మొత్తంలో 25% విడుదల చేయడం కె.సి.ఆర్ ప్రభుత్వం ప్రజలకు కల్పించిన భారీ ప్రయోజనం అని చెప్పవచ్చును. ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేయడంతో బ్యాంకర్లు రైతులకు కొత్త ఋణాలు మంజూరు చేసే అవకాశం కలుగుతుంది.

కాని తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాలు మంచి-చెడ్డా అనే దానికంటే ప్రజావసరాలు తీర్చేవిగా ఉన్నాయని చెప్పవచ్చును. కాని పాలన నానాటికి ఆయన చుట్టూ కేంద్రీకృతమౌతుంది. ఎందరు మంత్రులున్నా నిర్ణయాలు ఏకపక్షంగా తీసుకొంటున్నారని కెసిఆర్ ప్రభుత్వం పై ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనా కె.సిఆర్. ప్రభుత్వం బంగారు తెలంగాణ తరపున అడుగులు వేస్తూ ముందుకు పోతుందని చెప్పవలె.

*- సి.ఎం.పి.*

# ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీంకు ఘన నివాళి



కొమరంభీం 74వ వర్థంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 8, 2014న ఆదిలాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని మారుమూల అటవీ ప్రాంతమైన జోడేఘాట్‌లో ఆదివాసి పోరాట యోధుడికి తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖరరావు ఘన నివాళులు అర్పించారు. భీం సమాధి వద్ద ఆది వాసి సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి గిరిజన ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. భీం స్మారక చిహ్నాన్ని ఆవిష్కరించారు. ఆయన పేరిట నిర్మిస్తున్న మ్యూజియంకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన ఆదివాసిల ను ఉద్ధేశించి ఆయన ప్రసగించారు.

''సందీర్‌కు రాం.. రాం... మానవాటే మావరాజ్ (అందరికీ నమస్కారం మా ఊరు... మా రాజ్యం..)'' అంటూ గోండు భాషలో ప్రసంగాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి ఆదివాసీల ఆరోగ్య స్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని ప్రకటించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 500 కళాజాత బృందాలను నియమించి ఆ గిరిజనుల ఆరోగ్య సూత్రాలపై చైతన్యం కలిగిస్తామన్నారు. గోండు గూడెంలో అంటువ్యాధులను అరికట్టేందుకు గ్రామ పంచాయతీలు, స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తామన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

జోడే ఘాట్‌ను పర్యాటక సిటీగా మారుస్తామని హామీ ఇచ్చారు. రూ. 25 కోట్లతో జోడేఘాట్ చుట్టూ ఉన్న వంద ఎకరాల్లో భీం స్మారక వనం నిర్మిస్తామని, ప్రత్యేక ఆర్కిటెక్చర్లతో స్మృతి చిహ్నం ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా ఆదివాసీల విద్యాభివృద్ధి కోసం గిరిజన విశ్వవిద్యాల యం మంజూరు చేస్తామన్నారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న జిల్లాకు కొమరం భీం పేరు పెడతామని ప్రకటించారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి గోండు గూడేనికి త్రాగునీటి వసతి కల్పిస్తామని చెప్పారు. ఏజెన్సీ ఏరియా అభివృద్ధికి ఐటిడిఏ, జిల్లా అధికార యంత్రాంగంతో చర్చించి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామన్నారు.

గిరిజనులకు సమతుల్య ఆహారం అవసరమని, జిల్లాలో సంభవిస్తున్న మరణాల నివారణకు ఆదివాసి గిరిజనులకు వైద్య సౌకర్యం, సమతుల్య ఆహారం విషయమై హైదరాబాద్‌లోని ప్రముఖ కార్పోరేట్ ఆసుపత్రుల వైద్యులతో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.



ఈ సందర్భంగా పలువురు గిరిజన సంఘాల నాయకులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జోగు రామన్న, జడ్పీ ఛైర్మన్, ఎంపి గోడం నగేష్, పెద్దపల్లి ఎంపి బల్కసుమన్ తో పాటు, జిల్లా కలెక్టర్ జగన్మోహన్‌రెడ్డి మరియు జిల్లా గిరిజన సంఘాల నాయకులు, తదితరులు పెద్దసంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

*ఐ & పిఆర్*

# ఈ-పంచాయతీలుగా గ్రామ పంచాయతీలు

గ్రామ పంచాయితీల్లో అన్నిసేవలు ఒకే చోట ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ-పంచాయితీ పథకంపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీ కె.తారక రామారావు సమీక్షించారు.

ఈ కార్యక్రమం ద్వారా గ్రామపంచాయితీ ప్రణాళికలు తయారు చేయడానికి ఉపయోగపడటంతో పాటు జిల్లా రాష్ట్ర అధికారాలకు కూడా పరిపాలనా వ్యవహారాలు సమీక్షించడానికి వీలవుతుందన్నారు. గ్రామపంచాయతీ భూభాగ పరిస్థితులకు సరిపడు టెక్నాలజీ అన్వేషించి



అన్ని పంచాయితీలకూ ఇంటర్నెట్ సేవలు అందించడానికి అనువైన టెక్నాలజీ సర్వీసు ప్రొవైడర్ల కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించేందుకు ప్రభుత్వ పథకాల అమల్లో అక్రమాలకు, అవినీతికి అవకాశం లేకుండా పారదర్శకత పెంచడానికి ఈ పథకాన్ని వినియోగించుకొనునట్లు మంత్రి వెల్లడించారు.

ఈ టెక్నాలజీ ద్వారా సంపూర్ణ పాలనా వ్యవహారాలు అన్నింటినీ డిజిటల్ రూపంలో కంప్యూటర్లలో పొందుపర్చడం జరుగుతుందన్నారు తద్వారా గ్రామ పంచాయితీ ప్రభుత్వాలు, ప్రజలకు అవసరమైన సేవలు సులువుగా అందించేందుకు వీలవుతుందని వివరించారు.

డైరెక్ట్ వి-శాట్ మరియు కేబుల్ బేసిడ్ టెక్నాలజిలను అనువైనవిగా గుర్తించడం జరిగింది.

ప్రతి గ్రామ పంచాయితీకి లక్షరూపాలు ఖర్చు అవుతుందని నిర్ణయించారు. మనం ఉపయోగించే టెక్నాలజీ 2 సంవత్సరాల తరువాత భారత ప్రభుత్వం ప్రవేశపెట్టె టెక్నాలజీకి అనువైనదిగా ఉండాలని సూచించారు. ఈ మేరకు ఆయన సర్వీసు ప్రొవైడర్లకు ప్రభుత్వ ల క్ష్యాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్‌శాఖ అధికారులు, ఇంటర్నెట్ సేవలు అందించే కంపెనీల ప్రతినిధులు మరియు అపార్డ్ అధికారులు పాల్గొన్నారు.



# సద్దుల పండుగ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణా రాష్ట్రం ఏర్పాటయ్యాక జరిగిన తొలి బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించింది. తీరొక్క పూలతో తొమ్మిది రోజులు పాటు బతుకమ్మను కొలిచిన తెలంగాణా ఆడపడుచులు బతుకమ్మ తల్లికి వీడ్కోలు పలికారు. సద్దుల బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా యావత్ తెలంగాణా ప్రజలను పులకించి పోయేలా చేసింది. బతుకమ్మ ఆటపాటలతో మహానగరం సందడిగా మారింది. విద్యుత్ కాంతులతో సాగరతీరం మెరిసిపోయింది.




తెలంగాణ పది జిల్లాల నుండి వేలాది మంది ఆడపడుచులు తరలివచ్చి, ఎల్‌బి స్టేడియం నుండి ప్రదర్శనను ప్రారంభించారు. బతుకమ్మ ప్రదర్శనను డిప్యూటి స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంటు సభ్యురాలు కల్వకుంట్ల కవితలు ప్రారంభించారు.

ఈ ర్యాలీలో తెలంగాణా జానపద కళాకారులు తెలంగాణా వైభవాన్ని చాటి చెప్పారు. బతుకమ్మలతో తరలివస్తున్న మహిళల పై పూలస్వాగతం పలికేందుకు ట్యాంక్‌బండ్ వద్ద ముఖద్వారం ఏర్పాటు చేశారు.

రాత్రి 7.30 నిమిషాలకు లేజర్ షో ప్రదర్శింపబడింది. ఒకవైపు హుస్సేన్‌సాగర్ నీటిపై రంగురంగుల విద్యుత్ దీపాలు ఆకాశంలో లేజర్ కాంతులు బతుకమ్మ భక్తులను సందర్శకులను అనిర్వచనీయ స్థితిలోకి తీసుకెళ్ళిపోయాయి.

జిల్లాకు ఒకటి చొప్పున మొత్తం పది సాంస్కృతిక శకటాలు వేడుకలో తళుకుక్కుమన్నాయి. తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన యాక్షగానం, కోలాటం, కొమ్ముకోయల నృత్యం, గంగిరెద్దుల విన్యాసాలు, ఒగ్గుకథ, బుర్రకథ, చిడతలాట, పగటి వేషాలు మొదలగు కళారూపాలు కనువిందు చేశాయి.

ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి దంపతులతో పాటు, గవర్నర్ నరసింహన్ దంపతులు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొని బతుకమ్మలకు స్వాగతం పలికారు.



# బతుకమ్మ పండుగ

సెప్టెంబర్ అక్టోబరు నెలలు తెలంగాణా రాష్ట్ర ప్రజలకు పండుగ నెలలు. ఈ రెండు నెలల్లో రెండు పెద్దపండుగలు జరుపుకుంటారు. ఈ రెండు పండుగలకు కనీసం పది నుండి పదిహేను రోజులు అటూ ఇటూ అంతా పండుగ సంబరాలు కోలాహలాల కలయికలో నిండిపోయివుంటుంది. ఈ పండుగల్లో ఒకటి బతుకమ్మ పండగ. మరొకటి దసరా (విజయదశమి). అయితే బతుకమ్మ పండుగ మాత్రం తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. ఈ పండుగ తెలంగాణా రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు.

బతుకమ్మ గౌరి పండుగ లేదా సద్దుల పండుగగా పిలవబడుతుంది. బతుకమ్మ పండుగ ఎందుకు జరుపుకుంటారు అని వివరాల్లోకి వెళితే- ఈ పండుగ చరిత్రపై రకరకాల కథలు వినిపిస్తున్నాయి. వాటిలో మూడు కథలనే ప్రధానంగా చెప్పుకుంటారు.

పూర్వకాలంలో తెలంగాణా పల్లెల్లో మహిళలపై జరిగిన అఘాయిత్యాలతో ఆత్మహత్య చేసుకున్న బాలిక ఉదంతమే బతుకమ్మ పండగగా చెబుతారు. భూస్వాముల ఆకృత్యాలను భరించలేక ఆత్మహత్య చేసుకున్న బాలికను చూసి కన్నీరు కార్చిన ప్రజలు చేసేదేమిలేక 'చిరకాలం బతుకమ్మా' అంటూ దీవించారట. అప్పటి నుండి బతుకమ్మను కీర్తిస్తూ మహిళలు పండుగను జరుపుకోవడం అనవాయితీగా వస్తోంది. అలాగే బతుకమ్మను కొలుస్తూ పాటలు పాడితే తమకు ఎలాంటి కష్టాలు వచ్చినా పార్వతీదేవి కాపాడుతుందని నమ్ముతారు.

దక్షిణ పదాన్ని పరిపాలించిన చోళరాజు ధర్మాంగదుడు సంతానం కోసం చేసిన పూజల వల్ల ఆ రాజు భార్య కుమార్తెకు జన్మనిచ్చింది. ఆడ కూతురుకు 'బాలరిష్టాలు' రాకుండా వాటి నుండి బయట పడటానికి రాజు దంపతులు 'బతుకమ్మ' అని నామకరణం చేశారట. అలా ఆమె పెరిగి పెద్దదైందని మరో కథనం ప్రచారంలో ఉంది. దీనిని ధర్మాంగదుడి కథగా చెబుతారు.

ఓ గ్రామంలో దంపతులకు ఆరు కాన్పుల్లో జన్మించిన సంతానం మరణించారు. ఏడో కాన్పులో జన్మించిన పాప బతకాలని 'బతుకమ్మ' అని పేరు పెట్టారు. బతుకమ్మకు యుక్త వయస్సు వచ్చాక వివాహం చేశారు. అత్తారింటికి వెళ్ళిన బతుకమ్మ మరో ఆడబిడ్డతో కలిసి నదికి స్నానానికి వెళ్ళింది. బట్టలు ఒడ్డున పెట్టి స్నానం చేస్తున్న సమయంలో ఆ దుస్తులు గాలికి కొట్టుకుపోయాయి. వాటిని తీసుకొచ్చిన తరువాత ఆ ఆడబిడ్డ దుస్తులును బతుకమ్మ కట్టుకోవడంతో ఆగ్రహించి ఆ ఆడబిడ్డ బతుకమ్మను చంపి అక్కడే పాతిపెట్టి ఇంటికి వెళ్ళిపోయింది. పాతిపెట్టిన స్థలంలో తంగేడు కొమ్మలు పుట్టినట్టు గ్రామాల్లో చెప్పుకుంటారు. భర్తకు రాత్రి కలలో బతుకమ్మ కన్పించి తన వృత్తాంతాన్ని చెప్పడంతో ఆయన అక్కడకు వెళ్ళి బతుకమ్మను బ్రతికించుకుని వెళ్ళాడట. అప్పటి నుండి బతుకమ్మను తంగేడు పూలతో పూజించి గ్రామస్థులు మోక్షం పొందినట్లు కథలుగా చెప్పుకుంటారు. అయితే దీనిని జానపద కథగా అనుకుంటారు.

పువ్వులను కొలిచే పండుగ ప్రపంచంలో బతుకమ్మ ఒక్కటే. మహిళలే ప్రత్యేకంగా జరుపుకునే పండుగల్లో దేశవ్యాప్తంగానే కాకుండా, ప్రపంచ

# ఎ.ఎం.ఆర్ -అపార్డులో బతుకమ్మ ఉత్సవాలు



తెలంగాణా రాష్ట్రం బతుకమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా రాజేంద్రనగర్ ఎ.ఎం.ఆర్-అపార్డులో మహిళలు ఎంతో ఉత్సాహంగా ఈ బతుకమ్మ ఉత్సవాలను జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎ.ఎం.ఆర్-అపార్డు జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య, హాజరయ్యారు.

బతుకమ్మ పండగ అంటేనే చెడు మీద మంచి విజయం పొందడం, ప్రజల బ్రతుకు కోరే పండుగ. తెలంగాణా సాధన పోరాటంలో చైతన్య దీప్తిగా వెలుగు దివ్వెగా వెలిగింది. బతుకమ్మ అలాంటి పండుగను నేడు తెలంగాణా ప్రభుత్వం అధికారికంగా జరుపుకున్నారు.

భగవంతుని పూలతో కొలుస్తారు. కాని తెలంగాణ ప్రజలు పూలనే భగవంతునిగా కొలుస్తారు. ఇదే బతుకమ్మ పండుగల విశిష్టత. ఇది ఒక రకంగా ప్రకృతిని ఆరాధించడంగా చెప్పవచ్చును. ఎ.ఎం. ఆర్-అపార్డులో బతుకమ్మ ఊరేగింపు ముఖ్యవేదికైన సెక్రటేరియట్‌లో కలిసి ఘనంగా జరుపుకోవడం విశేషం.

వ్యాప్తంగా కూడా బతుకమ్మ కాక మరో పండుగలేదని చెప్పవచ్చు.

ఆది నుంచి తెలంగాణా ప్రజలు ప్రకృతి ప్రేమికులు. ప్రతి పండుగలోనూ ప్రకృతితో అనుసంధానమయ్యే విధానం ఉంటుంది. తెలంగాణా ప్రజలు ప్రకృతిని, పనిని, సామాజిక జీవనాన్ని ప్రేమించడం వల్లనే నాటి నుంచి నేటిదాకా వారి జీవన విధానం కానీ, ఆలోచనా విధానం కానీ, వ్యాపార ధోరణికి అతీతంగా, కల్మషం లేకుండా కలివిడితనంతో ఆత్మీయంగా ఉంటారు.

బతుకమ్మ పండుగ తీరు తెన్నులు, దాని నేపథ్యాన్ని విశ్లేషిస్తే ఈ పండుగ వర్షాకాలపు చివరిలో శీతాకాలపు తొలి రోజుల్లో వస్తుంది కాబట్టి అప్పటికే వర్షాల కారణంగా రకరకాల పూలు రంగు రంగులలో ఆరు బయట పూసి వుంటాయి. వీటిలో గునుకపూలు, తంగేడి పూలు, బంతి, చేమంతి, నంది వర్ధనం పట్టుకుచ్చులు, గోరింట, రుద్రాక్ష, గన్నేరు మందార, మంకెన, పోకబంతి కట్లపూలు మొదలగు పూలని జాగ్రత్తగా ఒక పెద్ద పళ్ళెంలో వలయాకారంగా, రంగుల పూలను పేరుస్తారు.

ముందుగా తంగేడు ఆకులు పూలు పళ్ళెంలో కట్టి పేర్చుతారు. ఆపై తంగెడు పూలనుకట్టలుగా రంగులతో అద్దిన వాటిని పేరుస్తారు. మధ్య మధ్యలో ఇతర రకాల పూలను ఉపయోగిస్తారు. ఈ అమరిక ఎంత పెద్దదిగా ఉంటే అంత అందంగా ఉంటుంది. తెల్లని గాను పూలను రంగులతో అద్ది, మధ్యలో తంగేడి పూలను పెడతారు. పేర్చడం అయ్యాక పైన పసుపుతో చేసిన గౌరమ్మను పెట్టి చుట్టూ దీపాలతో అలంకరిస్తారు. దీనిని గృహంలో దైవ స్థానంలో అమర్చి పూజిస్తారు.

ఇలా తయారు చేసిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలతో గౌరి దేవిని కీర్తిస్తూ మహిళలు పాటలు పాడతారు. వారికి ఉన్న ఆభరణాలు ధరించి, కొత్త బట్టలు కట్టుకుంటారు. ఇలా చాలాసేపు బతుకమ్మను ఆడిన తరువాత నిమజ్జనం చేస్తారు. ఆపై పళ్లెంలో తెచ్చిన నీటితో మహిళలు 'వాయినమ్మా వాయినం' అంటూ వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు.



ఇంటి నుండి తీసుకొచ్చిన ఫలహారాలు సత్తుపిండిలను ఇచ్చిపుచ్చుకుని తింటారు.

కాలం మనుషుల జీవితాల్లోకి వేగాన్ని తీసుకొచ్చినా, ప్రపంచీకరణ వల్ల ప్రజల జీవన విధానాన్ని అతలాకుతలం చేసినా, తెలంగాణా ప్రజలు తమ సాంస్కృతిక మూలాన్ని ఇంకా పదిలపర్చుకుంటున్నారు. జానపదకళా రూపాలన్నింటిని రక్షించుకుంటున్నారు.

బోనాలు, వనభోజనాలు, సమ్మక్క-సారమ్మల జాతర, పీర్ల పండుగలు. ఆదివాసీల సంస్కృతిలో భాగమైన తేజ్ ఉత్సవాలు, నాగబో జాతర అన్నింటికంటే అపురూపమైన 'బతుకమ్మ' ఉత్సవాలను ఇప్పటికీ ఘనంగా నిర్వహించుకుంటూ సామూహిక జీవన సౌందర్యాన్ని నిలబెడుతున్నారు.

*- సి.ఎం.పి., అపార్డ్*



# అపార్డ్‌లో 'స్వచ్ఛ భారత్'

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాన్ని అపార్డులో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అపార్డ్, సి.డి.యస్. ఇ.టి.సి. రాజేంద్రనగర్ సిబ్బంది అంతా అపార్డులో సంస్మరణ సభను జరిపి భారత జాతి వికాసానికి జాతిపిత మహాత్మాగాంధీ చేసిన కృషిని జ్ఞప్తికి తెచ్చుకున్నారు.

ఈ సందర్భంగా అపార్డు జాయింట్ డైరెక్టర్ శ్రీ కె. యాదయ్య మాట్లాడుతూ, మహాత్మాగాంధీ జీవితంలో ముఖ్యఘట్టాలను వివరించారు. జీవితంలో ఆయన పాటించిన నియమ విషయాలను తెలిపారు. "మహాత్మాగాంధీ మానవతా విలువలున్న ఒక పవిత్ర ధర్మ దేవాలయం, ఆయన జీవితమే ఒక విశిష్ట విశ్వ విద్యాలయం, అతడు ఒక పెద్ద హిమాలయం అంతటి ఉన్నతుడని గుర్తుచేశారు. అదే విధంగా నియమ నిష్టతలేని రాజకీయాలు. నీతిలేని వాణిజ్యం, త్యాగంలేని మతం, పనిలేని సంపద, శీలంలేని విద్య, అంత:కరణ శుద్ధిలేని అందం, మానవత్వం లేని శాస్త్ర సాంకేతికాలు సప్త మహా పాతకాలుగా మహాత్మాగాంధీ అభివర్ణించారని తెలిపారు.

ఈ సప్త మహా పాతకాలకు దూరంగా మనమందరం జీవితాన్ని కొనసాగించాలని మహాత్మాగాంధీ సూచించారని అన్నారు. అపార్డ్ శిక్షణా సంస్థల్లో పనిచేసే సిబ్బంది మహాత్మాగాంధీ సిద్ధాంతాలను శిక్షణలో భాగంగా అందించాలని సూచించారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రవేశపెట్టిన పంచాయితీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేసి వారు కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించాలన్నారు.

అనంతరం గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత అపార్డు ఉద్యోగులు అందరిచేత 'స్వచ్ఛభారత్' ప్రతిజ్ఞను చేయించి ఈ కార్యక్రమం గురించి వివరించారు.

గాంధీజీ కలలుకన్నది కేవలం స్వాతంత్ర్య భారతదేశం గురించి మాత్రమే కాదు. స్వచ్ఛత, పరిశుభ్రమైన అభివృద్ధి చెందిన భారతదేశం గురించి కూడా. అందుకే గాంధీజీ స్వాతంత్ర్యోద్యమ కాలంలో ముఖ్యంగా స్వచ్ఛత, పరిశుభ్రత, పారిశుద్ధ్య పై పలు సందర్భాల్లో వాటి యొక్క విలువ గురించి తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి మనిషి వారంలో 2 గంటలు అంటే సంవత్సరానికి 100 గంటలు పరిశుభ్రతకై పనిచేయాలని వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అనంతరం 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో భాగంగా అపార్డు సిబ్బంది అపార్డు పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తనంతటినీ శుభ్రం చేశారు.

ఈ కార్యక్రమంలో అపార్డు డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కూర్మారావు, సెంటర్ హెడ్స్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

◆

## ప్రతిజ్ఞ

- మహాత్మాగాంధీ కలలు గన్నది కేవలం స్వతంత్ర్య భారతదేశం గురించి మాత్రమే కాదు. పరిశుభ్రమైన, అభివృద్ధి చెందన భారతదేశం గురించి కూడా.
- భారతమాతకు స్వాతంత్ర్యాన్ని సముపార్జించారు 'మహాత్మాగాంధీ'.
- మన దేశాన్ని స్వచ్ఛంగా, పరిశ్రుభంగా ఉంచడం ద్వారా భారతమాతకు సేవ చేయడం మన విధి.
- నేను అంకితభావంతో కొంత సమయాన్ని భారతదేశపు పరిశుభ్రతకు కేటాయిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. నేను సంవత్సరానికి 100 గంటలు అంటే వారానికి 2 గంటలు పరిశుభ్రతకు స్వచ్ఛందంగా కేటాయిస్తాను.
- నేను ఎక్కడంటే అక్కడ చెత్తను వడవేయను. ఇతరులనూ పడవేయనీయను.
- నేను నా వ్యక్తిగత, కుటుంబ, నివాసిత ప్రాంత, గ్రామ మరియు పనిచేసే ప్రదేశ స్థాయిలలో పరిశుభ్రతకు పాటు పడతాను.
- పరిశుభ్రమైన దేశాలు అలా ఉన్నాయంటే వారి పౌరులు ఎక్కడంటే అక్కడ చెత్త వేయరు. వేయనీయరు అని నేను నమ్ముతాను.
- ఈ ప్రగాఢ విశ్వాసంతో 'స్వచ్ఛభారత్ మిషన్' సందేశాన్ని గ్రామాలలో, పట్టణాలలో ప్రచారం చేస్తాను.
- నేను ఈ రోజు వందమంది ఇతర వ్యక్తులను కూడా ఈ స్వచ్ఛతా ప్రమాణం తీసుకొనేలా ప్రోత్సహిస్తాను. వారు కూడా సంవత్సరానికి 100 గంటలు పారిశుద్ధ్యానికి కేటాయించేట్లు నేను ప్రయత్నం చేస్తాను.
- పారిశుద్ధ్య సాధనా దిశలో నేను వేసే ప్రతి అడుగు నా దేశాన్ని పరిశుభ్రంగా ఉంచుతుందని నేను నమ్ముతున్నాను.

◆

అక్టోబర్ 2 జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన రోజు.. .నిజమే. ప్రతి సంవత్సరం బాపూజీ జయంతిని మనందరం జాతీయ పండగగా జరుపుకుంటున్నాం. రాష్ట్రపతి మొదలు మీరు నేను మనందరం జాతి పితకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నాం. మన దేశంలోనే కాదు, అనేక ప్రపంచ దేశాలలో,, ఒక్క భారతీయులు మాత్రమేకాదు, కానివారు కూడా గాంధీ మహాత్ముని తలుచుకుంటున్నారు. నివాళులు అర్పిస్తున్నారు. మళ్లీ అలాంటి మహానీయుడు పుట్టాలని భగవంతుని వేడుకుంటున్నారు.

ఇదంతా నిజం. ఆయన ఆచరించిన సత్యం, అహింస మార్గంలో ప్రపంచం ముందుకు సాగాలని ప్రపంచమే కోరుకుంటోంది. ఆ విధంగా మన జాతిపిత మహాత్మాగాంధీ జయంతి మనకు మాత్రమే కాదు. ప్రపంచానికే ఒక పండుగ.

అయితే ఈ సంవత్సరం మనం జరుపుకుంటున్న గాంధీ జయంతికి ఇంతకు మించిన ప్రాధాన్యత, ప్రత్యేకత ఉంది. ఇంతవరకు జయంతి, వర్ధంతి సందర్భంగా లేదా స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవం రోజున ఆయన్ని తలచుకుని హారతులివ్వడం వరకే జరుగుతోంది. గాంధీజీ కన్న కలల సాకారానికి జరిగిన కృషి అసలు లేదని కాదుగానీ అంతగా లేదు.

అందులోనూ గాంధీజీ అత్యంత ప్రాధన్యత ఇచ్చిన గ్రామ స్వరాజ్యం, పారిశుద్ధ్యం విషయంలో అటు ప్రభుత్వాలు ఇటు ప్రజలు కూడా అంత శ్రద్ధ చూపలేదు. అందుకు అనేక కారణాలు ఉండవచ్చును. ఇప్పుడు మనం ఆ విషయ లోతుల్లోకి వెళ్ళ వలసిన అవసరం లేదు.

ఎందుకంటే, భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వచ్చిన తొలి స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లోనే ప్రధాని నరేంద్రమోడీ ఎర్రకోట నుంచి చేసిన తొలి ప్రసంగం లోనే 'పరిశుభ్రత' భారత్ ప్రస్తావన చేశారు.

అంతేకాదు, జాతిపిత మహాత్మాగాంధీకి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి భారతీయుడు నడుబిగించేలా మహాత్ముని 150వ జయంతి 2019 నాటికీ దేశాన్ని పరిశుభ్ర భారత్‌గా మలచుకుందామని ఎర్రకోట నుంచి పిలుపు నిచ్చారు మన ప్రధాని నరేంద్రమోడీ.

ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ తమ సంకల్పానికి పదును పెడుతూ, ప్రతి ఒక్కరి గుండెలకు హద్దుకునేలా, ''మనదేశంలో నిరుపేద మహిళలు మరుగుదొడ్డి సౌకర్యం లేక మల విసర్జన కోసం బహిరంగ ప్రదేశాలకు వెళ్తారు. మన తల్లులు, అక్క చెలెళ్ళ గౌరవాన్ని కాపాడుకోవడం మనందరి సమిష్టి బాధ్యత కాదా?'' అని ప్రశ్నించారు.

**అక్టోబర్ 2... జాతిపిత జన్మ దినం**

> **''నన్ను అందరూ హిందుత్వవాదిగా చూస్తారు. నాకున్న ఈ గుర్తింపుకు నేను ఇలా మాట్లాడి ఉండకూడదు. కానీ, నిర్భయంగా చెబుతున్నాను... 'పహలే సౌచాలై, ఫిర్ దేవాలై' (ముందు మరుగు దొడ్డి ఆ తర్వాతే దేవాలయం).**
>
> *- ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ*

ఇది మనందరి సమిష్టి బాధ్యత. మరీ ముఖ్యంగా కార్పొరేట్ ఇతర ధనిక వర్గాలు ప్రధాని పిలుపును అందుకొని సామాజిక బాధ్యతగా తమ వంతు సహకారం అందించవలసిన అవసరం ఉంది. అదే సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ, అ లక్ష్య సాధనకోసంగా ఈ అక్టోబర్ 2, గాంధీ జయంతి నుంచి 'స్వచ్ఛ భారత్' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. అలాగే, ఈ కార్యక్రమంలో ప్రధానంగా స్కూల్‌లో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చారు. ఇందుకోసం పార్లమెంట్ సభ్యులు తమ నియోజక వర్గ అభివృద్ధి నిధులను ఖర్చు చేయాలని, అలాగే కార్పొరేట్ సంస్థలు ముందుకొచ్చి సామాజిక బాధ్యత ప్రభుత్వానికి సహకరించాలని ప్రధాని నరేంద్రమోడీ పిలుపునిచ్చారు.

# స్వచ్ఛ భారత్‌కు శ్రీకారం

## మహాత్ముడి బాటలో ప్రధాని నరేంద్ర మోడీ









నిజానికి, 2014 ఎన్నికల అనంతరం తొలి సారిగా సమావేశమైన పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలోనే ప్రణబ్ ముఖర్జీ స్వచ్ఛ భారత్ ప్రస్తావన చేశారు. అలాగే ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తమ బడ్జెట్ ప్రసంగంలో ఈ ప్రస్తావన చేయడమే కాకుండా అందుకు నిధులను కేటాయించారు.

అయితే, ఈ లక్ష్యం సాధించాలన్నా, అది జాతి పిత మహాత్మాగాంధీకి నివాళిగా నిలవాలన్నా, స్వచ్ఛంద భాగస్వామ్యం ఉండాలన్నదే అందరి భావనగా కనిపిస్తోంది. రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మరుగు దొడ్డిలేని ఇల్లు దేశంలో ఎక్కడా ఉండరాదని అలాగే రోడ్ల మీద చెత్తా-చెదారం పేరుకు పోరాదని అందుకోసంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ అయితే ఎన్నికల ప్రచారంలో కూడా దేవాలయాల నిర్మాణం కంటే మరుగు దొడ్ల నిర్మాణానికే ప్రాధాన్యత ఇవ్వాలని అనేక సందర్భాలలో పేర్కొన్నారు.

నిజానికి ఈ సంకల్పం కొత్తది కాదు. 1986 లోనే అప్పటి ప్రభుత్వం ఇదే లక్ష్యంతో గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేసింది. అయితే, ఆ కార్యక్రమం ఎందుకనో ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయింది.

ఆ తర్వాత గత యూపీఏ ప్రభుత్వం 'నిర్మల్ భారత్ అభియాన్' పేరిట దేశంలోని అన్ని జనావాసాలకు 2022 నాటికీ మంచి నీరు, పారిశుద్ధ్య సదుపాయాలను కల్పించేందుకు బృహత్తర ప్రణాళికను రూపొందించి, ఆరువందల పై చిలుకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం అమలవుతోంది. అయితే, అనుకున్నంత వేగంగా అడుగులు పడడంలేదు. నిధుల కొరతతో పాటుగా, సామాజిక స్పృహ, ప్రజల భాగస్వామ్యం లేకపోవడం వంటి ఇతర కారణాల చేత పథకం అమలులో వెనకడుగు వేసింది.

ఈ లోగా ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా నిర్వహించిన సర్వే భారతదేశంలో 626 మిలియన్ల మంది ప్రజలకు మరుగుదొడ్డి సదుపాయం లేదని, వారంతా ఆరుబయట కాలకృత్యాలు తీర్చుకుంటున్నారని తేల్చి చెప్పింది. ఇందుకోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసినా ఆశించిన ఫలితాలు సాధించడంలో భారత ప్రభుత్వం విఫలమైందని కూడా ఐక్యరాజ్యసమితి నివేదిక స్పష్టం చేసింది.

దీంతో, మరుగుదొడ్డి సౌకర్యంలేకపోవడం వల్లనే అనేక మంది మహిళలు మానభంగాలకు, హత్యలకు గురవుతున్నరనే నిజం వెలుగు చూసింది. ఈ అన్నింటి నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ, ఈ సమస్యకు పరిష్కారం కోసం నడుం బిగించారు. అందుకు మహాత్మాగాంధీ 150వ జయంతి (2019) లక్ష్యంగా నిర్ణయించారు. స్వచ్ఛ భారత్ అభియాన్ అని నామకరణం చేశారు.

## చక్కని స్పందన

భారత్ స్వచ్ఛ అభియాన్ కార్యక్రమం అక్టోబర్ రెండున లాంఛంగా ప్రారంభం అయింది. అయితే ఇప్పటికే ఈ బృహత్తర కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. జాతీయ, అంతర్జాతీయ దిగ్గజాలు మేము సైతం అంటూ ముందుకొచ్చారు. భాగస్వాములయ్యారు.

ఎల్ అండ్ టీ సంస్థ దేశ వ్యాప్తంగా 500 పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మించేందుకు ముందుకొచ్చింది. అలాగే మరి కొన్ని కార్పొరేట్ సంస్థలు, వ్యక్తులు సినిమా ప్రముఖులు కూడా తమ వంతు పాత్రను పోషించేందుకు సంసిద్ధతను వ్యక్త పరిచారు.

మరోవంక ప్రపంచ ఐటీ దిగ్గజం బిల్‌గేట్స్ స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో పాలు పంచుకునేందుకు ముందుకొచ్చారు. పారిశుద్ధ్యం లోపంతో తలెత్తే ఆరోగ్య సమస్యల నివారణకు కలిసి పని చేయాలని కేంద్ర ప్రభుత్వం బిల్ అండ్ మిలిండా ఫౌండేషన్ నిర్ణయించాయి.

ఇటీవల గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ భారత పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వెంకయ్యనాయుడు తో సమావేశమైన సందర్భంగా ఈ మేరకు నిర్ణయం జరిగింది. ఈ రంగంలో ఇప్పటికే ఎంతో కృషి చేసిన బిల్ గేట్స్ ఫౌండేషన్ అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత ప్రభుత్వంతో పంచుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు బిల్ గేట్స్ తెలిపారు. సులభంగా ఉపయోగించుకునేందుకు వీలుగా నాణ్యమైన మరుగు దొడ్లు అందుబాటులో ఉన్నప్పుడే ప్రజలు వాటిని సక్రమంగా వినియోగించుకుంటారని బిల్ గేట్స్ ఈ సందర్భంగా తెలిపారు. అది నిజం.

నిజానికి జాతిపిత మహాత్మాగాంధీ పారిశుద్ధ్యం విషయంలో ఎన్నో వ్యాసాలు రాసారు. ఎన్నో ఉపన్యాసాలు చేశారు. అంతేకాదు స్వయంగా ఆయన పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఒక్క మాటలో చెప్పాలంటే స్వాతంత్ర్య ఉద్యమానికి సమాంతరంగా పారిశుద్ధ్య ఉద్యమాన్ని నడిపారు. అది ఎంత ముఖ్యమో ఇదీ అంతే ముఖ్యమన్న భావనను ప్రచారం చేశారు.

ఇప్పుడు మళ్లీ గాంధీ ఆశయాలు, లక్ష్యాలు నెరవేర్చే దిశగా ప్రధాని నరేంద్రమోడీ అడుగులు వేస్తున్నారు. ఇదొక శుభ పరిణామం సంతోషించదగిన పరిణామం. అంతే కాదు, స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో మీరు, మేము, మనం, మనందరం భాగస్వాముల వుదాం, బాపూజీ కలలను నిజం చేద్దాం. స్వాతంత్ర ప్రధాత మహాత్మా గాంధీకి 150వ జన్మదిన కానుకగా 'స్వచ్ఛ భారత్' ను కానుకగా సమర్పించుకుందాం.

***– రాజనాల బాల కృష్ణ,***

*సీనియర్ జర్నలిస్ట్*

అక్టోబర్ 2, 2014న 'స్వచ్ఛ భారత్ మిషన్' పేరిట పారిశుద్ధ్య ఉద్యమం ఆవిర్భవిస్తున్న సందర్భంగా స్వాతంత్ర్యానికి ఎన్నో దశాబ్దాల పూర్వమే జాతిపిత మహాత్మా గాంధీ గ్రామీణ పారిశుద్ధ్యం మెరుగుపరచటానికి పొందుపరిచిన మార్గదర్శక సూత్రాలను ప్రతి ఒక్కరం తెలుసుకోవాల్సిన సమయం ఇది.

స్వాతంత్ర్యం కంటే పారిశుద్ధ్యమే ముఖ్యమని పేర్కొన్న మహాత్ముడు వివిధ సందర్భాలలో 1919 నుండి 1947 వరకు ఆయన తన వ్యాసాలలో గ్రామీణ పారిశుద్ధ్యంపైనా, వ్యక్తిగత పరిశుభ్రతపైనా, గ్రామ సేవకుల పాత్రపై వెలిబుచ్చిన నిశ్చితాభిప్రాయాలు కొన్ని ఇలా ఉన్నాయి.

एक कदम स्वच्छता की ओर

# గ్రామాలలో పారిశుద్ధ్య మెరుగుదలకు గాంధీజీ మార్గదర్శకాలు



*గ్రామాలలో పారిశుద్ధ్య లోపానికి ముఖ్య కారణాలని గాంధీజీ వీటిని భావించారు:*

మన ప్రజలలో పారిశుద్ధ్యం పట్ల ఒక జాతీయ దృక్పథం గానీ, ఒక సాంఘిక దృక్పథం గానీ లేదు. మనమంతా శరీరాన్ని శుభ్రంగా ఉంచుకుందాం అనుకుంటాం కానీ, బావి, చెరువు, నదులను కలుషితం చేయడానికి ఏ మాత్రం వెనుకాడం, పైపెచ్చు వాటి ప్రక్కనే కాలకృత్యాలను తీర్చుకుంటాం. మన గ్రామాలలో అవమానకర పరిస్థితికి ఈ లోపమే ముఖ్య కారణం.

ఈనాడు గ్రామస్తులకు పలు విషయాల పట్ల అవగాహన లేదు. అజ్ఞానం, మూఢనమ్మకాలు వారిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గ్రామాలలోని ప్రజల ఆరోగ్య పరిస్థితి అత్యంత దురదృష్టకరం. దీనికో ముఖ్య కారణం 'పరిశుభ్రత పై అవగాహన లేమి'.

నా అభిప్రాయంలో బీదరికం అనేది పారిశుద్ధ్యలేమిలో చాలా చిన్న పాత్ర మాత్రమే పోషిస్తుంది. గ్రామస్తులలో పారిశుద్ధ్య అలవాట్లపై సరైన అవగాహన కల్పించడం గ్రామ స్థాయి సేవకుల ముఖ్యమైన విధి. ఎందుకంటే, అనారోగ్యపు అలవాట్లు గ్రామస్తులలో నరనరాన జీర్ణించుకుపోవడం వల్ల, గ్రామ సేవకుల మాటలను పెడ చెవిన పెడతారు. విన్నా కూడా ఆచరించరు.

'పారిశుద్ధ్యానికి అత్యంత ప్రముఖ స్థానాన్నివ్వాలి. ఆరోగ్యవంతులైన పిల్లలకే ఆరోగ్యకరమైన విద్యనివ్వటం సాధ్యం' అని ఒక లాటిన్ సామెత ఉంది.

అందుకే, గ్రామీణ పారిశుద్ధ్యం, కుటుంబ పారిశుద్ధ్యం, వ్యక్తిగత పారిశుద్ధ్యం, ఆరోగ్య పరిరక్షణలకు నేడు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి.

### గాంధీజీ మాటలలో గ్రామాలలో పారిశుద్ధ్య మెరుగుదలకు ఏం చేయాలి?

రోడ్లు, ఇతర ఖాళీ స్థలాలలో మల విసర్జన అసలు చేయకూడదు. పిల్లలతో కూడా అలా చేయించకూడదు. ఇది అనాగరికం. లోలోపల ఇది అనాగరికం అని మనకు తెలుసు. ఎందుకంటే ఆ ప్రక్కకు వెళితే మన చూపులు వేరే వైపుకు మళ్ళిస్తాం. కనుక ప్రతి గ్రామంలో తక్కువ ఖర్చుతో సామూహిక పాయిఖానాలను నిర్మించుకోవాలి.

ప్రస్తుతం గ్రామస్తులు చెత్తా చెదారం పారవేసే స్థలాన్నే దీనికై ఎంపిక చేసుకోవచ్చు. తద్వారా ఉత్పత్తి అయిన ఎరువును రైతులు వాడుకోవచ్చు.

గ్రామీణులు తమ గృహాలలో అవసరమైనవేకాక, అనవసరమైన వస్తువులను కూడా సేకరించి, పెట్టుకుంటారు. దాని వలన దుమ్ము, బాక్టీరియా, క్రిములు చేరుకుంటాయి.

నిర్లక్ష్యంగా ఉమ్మివేయడం, చెత్తను ఎక్కడంటే అక్కడ పారవేయడం మరియు ఇతరత్రా ఈ నేలను పాడు చేయడం అనేవి మానవాళికి, ప్రకృతికి విరుద్ధమైన అపచారాలు. ఇలా చేస్తే వ్యాధికారక క్రిములు ఇతరులకు వ్యాధులను చేరవేసే అవకాశం ఉంది.

మానవ శరీరం ఒక గుడి లాంటిది. ఆ గుడిలోనికి ప్రవేశించే గాలిని కలుషితం చేయడం అనేది ఆ గుడిని కలుషితం చేసినట్లే, అటువంటి వారు కేవలం ప్రార్థన చేయడం వ్యర్థం.

చెత్తా చెదారం ఎలా అంటే అలా వీధులలో పడేయకూడదు గాజు, ఇనుము మొదలైన వ్యర్థ పదార్థాల నిర్వహణకు కూడా శాస్త్రీయ పద్ధతి ఉంది. పళ్ళుతోము కోవడానికి వాడిన పుల్లలు కూడా పరిశుభ్రం చేసి ఎండబెట్టి, మరలా వేరే అవసరాలకు వాడుకోవచ్చు (వంటకు మొదలగునవి).

చినిగి పోయిన వస్త్రాలను తిరిగి విక్రయించాలి. వాటితో వేర్వేరు వస్తువులు తయారు చేయవచ్చు. ఇళ్ళలో మిగిలి పోయిన ఆహారం, పండ్ల తొక్కులు, వగైరా భుమిలో పాతిపెడితే ఎరువుగా మారుతుంది. గ్రామాలలో చెత్తను తొలగించి, తరలించేందుకు మరో వ్యక్తిని నియమించే అవసరం రాకూడదు.

గ్రామాలలో ఉత్పత్తి అయ్యే మానవ మలం, పశువుల పేడ, కూరగాయల తొక్కు, ఇవన్ని మంచి ఎరువుగా మార్చే అవకాశం పుష్కలంగా ఉంది. అందుకు పెద్దగా ఖర్చుతో పని లేదు, కావలసినదల్లా 'శ్రమదానమే'.

గ్రామ పరిసరాలలో నీటి నిల్వకు ఆస్కారమిచ్చే గుంతలు వంటివి ఉండకూడదు. లేకుంటే దోమలు ప్రబలి మలేరియా వ్యాధి పెరుగుతుంది. ఢిల్లీ నగరంలో అటువంటి గుంతలు పూడ్చిన తర్వాత మలేరియా వ్యాధి బాగా తగ్గింది.

మనకు వచ్చే అనారోగ్యాలకు చాలా భాగం మన పాయిఖానాలలో ఉండే అపరిశుభ్ర పరిస్థితే కారణం. అందువలన మల విసర్జనకు నిర్ణీత ప్రదేశాలను నిర్మించడమే కాదు, దానిని పరిశుభ్రంగా నిర్వహించడం కూడా ముఖ్యమే. కేవలం మలానికి మాత్రమే అని భావించారు. మూత్ర విసర్జనకు కూడా ఈ అంశాలు వర్తిస్తాయి.

### గాంధీజీ పారిశుద్ధ్య మెరుగుదలకు గ్రామ సేవకులు ఎలా ముందుకు సాగాలన్నారు:

గ్రామాలలోనికి వెళ్ళిన తర్వాత గ్రామ సేవకులు చూడవలసిన మొట్టమొదటి అంశం ఆ గ్రామంలోని ప్రస్తుత పారిశుద్ధ్య స్థితి ఎలా ఉంది? దాన్నెలా మెరుగు పరచవచ్చు అనే అంశం, ఈ విషయంగా ప్రజలను ఎలా ఒప్పించాలనే అంశాలపై దృష్టి సారించాలి.

గ్రామ పున:నిర్మాణంలో పారిశుద్ధ్య అంశం లేకపోతే మన అభివృద్ధి ప్రయత్నాలన్నీ వృధానే, గ్రామీణ పునరుజ్జీవనానికి గ్రామీణ పారిశుద్ధ్యం అతిముఖ్య పాత్ర వహిస్తుంది. పారిశుద్ధ్యం, పారిశుద్ధ్య పద్ధతుల గురించి, గ్రామ సేవకులు ముందుగా అవగాహన పొంది ఈ ప్రయత్నాలు ప్రారంభించాలి.

గ్రామ సేవకులు పట్టుదలతో ఈ పారిశుద్ధ్యపు అలవాట్లను తాము పాటించి, గ్రామస్తులకు చూపిస్తేనే వారు వినే అవకాశం ఉంది. ఇది గ్రామ సేవకుల ధర్మం.

మీరు బాహ్యంగానే కాకుండా, అంతరంగంగా కూడా శుభ్రత పాటించి శక్తిమంతులు కావాలి. మీ మీ గ్రామాలలో ఏ రకమైన అపరి శుభ్రత, దుర్వాసన ఉండకూడదు. మీ గ్రామాలలో అందరూ పారిశుద్ధ్య సూత్రాలను తప్పనిసరిగా పాటించాలి.

### పారిశుద్ధ్యం అమలు చేస్తే ఫలితాలు ఎలా ఉంటాయని గాంధీజీ భావించారు

ఈ ధోరణిని అనుసరించిన వెంటనే మీరు పూర్తి ఫలితాలను పొందలేరు. మున్ముందు గ్రామీణ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి, వ్యాధులు తగ్గుముఖం పట్టినప్పుడు గ్రామస్తులు అర్థం చేసుకొని వాటిని కొనసాగిస్తారు. అనారోగ్యంబారిన పడిన గ్రామస్తులకు మందుల పై మందులను సరఫరా చేయడంపై దృష్టి పెట్టే కంటే, ఆ వ్యాధులు రాకుండా చేసే పరిస్థితులు కల్పించడం చాలా ముఖ్యం.

ఎందుకంటే అంతర్జాతీయంగా శాస్త్ర పరిశోధనలను బట్టి తేలినదేమంటే, గ్రామీణ నీటి సరఫరాలో నీటి నాణ్యతను విస్మరించడమే గ్రామస్తుల అనారోగ్యానికి ప్రధాన కారణం.

***గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుపడితే***

- లక్షలాది రూపాయలు ఆదా చేయడం
- ఆరోగ్యం పొందిన రైతులు ఉత్పాదకతను పెంచుతారు
- ప్రజలు నాణ్యమైన జీవితాన్ని అనుభవించవచ్చు.

## ముగింపు

అందుకే 'మనమందరం పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి' అని మహత్ముడు 80, 90 సంవత్సరాల ముందే అభిప్రాయాలను వెల్లడించారు. కానీ గ్రామీణ పారిశుద్ధ్య పరిస్థితులు నాటికి, నేటికి పెద్దగా మారలేదు. ఆ రోజులలో చెప్పిన సమస్యలన్ని ఈ రోజుకి మనం చూస్తూనే ఉన్నాం. అందుకే ఇప్పటికైన మనకు మనం ఆత్మ విమర్శ చేసుకుందాం.

స్వచ్ఛ భారత్ ఉద్యమం యొక్క లక్ష్యాలను సాధించేదుకు ప్రతి ఒక్కరం నడుం బిగించి 2019, అక్టోబర్ 2 నాటికి 'స్వచ్ఛ భారత్'ను సాధించి జాతిపితకు అంకితమిద్దాం.

***- ఎ. నాగేశ్వర రావు,*** *సెంటర్ హెడ్, సి.డబ్ల్యు.యస్., అపార్డ్*

***- వి. మాధురి,*** *ఫ్యాకల్టీ, సి.డబ్ల్యు. యస్., అపార్డ్*

# ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో సి.ఇ.ఓ. పాత్ర

జిల్లా ప్రజా పరిషత్ నిధులకు సంబంధించి ముఖ్య కార్యనిర్వహణాధికారి డ్రాయింగ్ ఆఫీసరుగా' వ్యవహరిస్తారు. జిల్లా ప్రజా పరిషత్తు నిధులతో కార్య కలాపాలు సాగించేటప్పుడు పంచాయతీ రాజ్ చట్టం దానికనుగుణంగా ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వులను పాటించాలి. ఈ ప్రభుత్వ ఉత్తర్వులలో ప్రస్తావనలేని సందర్భాలలో ఫైనాన్సియల్ కోడ్, ట్రెజరీ కోడ్, అకౌంట్సు కోడ్, ప్రజాపనుల కోడ్ మొదలగు సర్వజనీన ప్రభుత్వ మాన్యూల్స్‌ను పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసి ఉంటుంది.

జిల్లా ప్రజా పరిషత్తు స్థాయిలో జరిగే అన్ని ఆర్థిక వ్యవహారాల ను నిర్దేశించబడిన ఖాతాలలో నమోదు చేయించేటట్లు చూడాలి. కార్యాలయంలోని తన సబార్డినేట్ సిబ్బంది ఎటువంటి అవకతవకలకు, అక్రమాలకు, నిధుల దుర్వినియోగానికి పాల్పడకుండా చేసేందుకు ప్రతిరోజు వివిధ ఖాతాలను పరిశీలించాలి. జిల్లా ప్రజా పరిషత్తు నిధులకు సంబంధించి యీ క్రింది సాధారణ సూత్రాలను పాటించాలి.

**(జి.ఒ.ఎమ్. నెం. 229 పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి (అకౌంట్లు-1) శాఖ తేది: 17.06.1997)**

☆ జిల్లా ప్రజా పరిషత్ నిధి ఖర్చు చేయునపుడు సంబంధిత శాసనాలు, వాటి క్రింద జారీ చేసిన నియమాలు తప్పనిసరిగా పాటించాలి.

☆ ప్రభుత్వం జారీచేసే నియమాలు లేదా ప్రత్యేక ఉత్తర్వులకు లోబడి, అట్టి ఖర్చు చట్టం క్రింద ఆధీకృతమైనప్పుడు లేదా ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసినప్పుడు అట్టి ఉద్దేశాలకు జిల్లా ప్రజా పరిషత్తు వెలుపల కూడా ఖర్చు చేయాలి.

☆ ప్రతి సంవత్సరం జిల్లా ప్రజా పరిషత్తు తన సాధారణ నిధులలో 15 శాతాన్ని షెడ్యూల్డు కులాల వారికి లాభం చేకూర్చే పథకాల పై ఖర్చు చేసేందుకు కేటాయించాలి. ఇందులో 3వ వంతు మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక కార్పోరేషన్ లిమిటెడ్, హైదరాబాదుకు అందజేయాలి. నిధిలోని మిగిలిన రెండువంతులు ప్రభుత్వం నిర్ధిష్టపరచిన మార్గదర్శక సూత్రాల ననుసరించి షెడ్యూల్డు కులాల వారి ప్రయోజనం కొరకు వినియోగించాలి.

☆ షెడ్యూల్డు తెగల వారికి ప్రయోజనం చేకూర్చే పథకాలపై ఖర్చు చేయటానికి ప్రతి సంవత్సరం జిల్లా ప్రజా పరిషత్తు 6 శాతాన్ని కేటాయించాలి. 3వ వంతు మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు తెగల సహకార కార్పోరేషన్ లిమిటెడ్, హైదరాబాదు వారికి అందజేయాలి.

☆ ప్రతి సంవత్సరం జిల్లా ప్రజా పరిషత్తు తన సాధారణ నిధిలో 15% స్త్రీలకు మరియు శిశువులకు లాభం చేకూర్చే కార్యక్రమాలపై ఖర్చు చేసేందుకు కేటాయించాలి. అయితే తరువాత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు చివరిలోగా ఖర్చు చేయకుండా మిగిలిపోయిన నిధులను ఆంధ్రప్రదేశ్ మహిళా సంక్షేమ సహకార ఆర్థిక కార్పోరేషన్ లిమిటెడ్ హైదరాబాద్‌కు అందజేయాలి.

జి.ఒ.ఎమ్.ఎస్. నెం.27 మహిళాభివృద్ధి వికలాంగ సంక్షేమ శాఖ తేది: 20.06.2003 ప్రకారం జిల్లా పరిషత్తు చేయదగ్గ పనులను నిర్దేశించి ఉన్నారు. ఆ ప్రకారం పనులను చేపట్టాలి.

☆ ఇన్సూరెన్సు, పన్నులు ఖర్చుతో సహా జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయం మరియు ఇతర కార్యాలయాల ఏర్పాటు, నిర్వహణ.

☆ సిబ్బంది మరియు సభ్యుల జీతాలు, భత్యాలు, దుస్తులు పెన్షన్, సాధారణ భవిష్యనిధి విరాళాలు, జిల్లా ప్రజా పరిషత్తుకు చెందిన వాహనాల ఇంధన మరియు నిర్వహణ ఖర్చులు.

☆ తన ఆధీనం క్రిందగల అన్ని కార్యాలయాల స్టేషనరీ, ముద్రణ.

☆ జిల్లా ప్రజా పరిషత్తు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ మరియు సభ్యులు లేదా ఎవరైనా దాని ఇతర ఉద్యోగిపై ఆడిటర్ జారీ చేసిన సర్చార్జికి వ్యతిరేకంగా చేసే అప్పీళ్ళకు మినహా లా ఖర్చులు.

☆ జిల్లా ప్రజా పరిషత్తు వర్కుషాపుల ఏర్పాటు, నిర్వహణ, జిల్లా ప్రజా పరిషత్తు సర్వేలు, స్థిరాస్థుల హక్కుల రికార్డుల తయారీ మరియు నిర్వహణ మరియు ఏవైనా ప్రయోజనాల కోసం భూసేకరణ.

☆ **ఎ)** జిల్లాలోని ఏదైనా మండల ప్రజా పరిషత్‌కు విరాళం చెల్లించుటకుగాని జిల్లా ప్రజా పరిషత్తు నిధిని ఖర్చు చేయవచ్చును. మరియు ప్రభుత్వ మంజూరుతో ప్రజా ప్రదర్శనల, ఉత్సవాలు, వినోదానికై ఖర్చులు.

**బి)** ఏదైనా ధర్మనిధికి లేక పేదల సహాయానికి, రోగుల, దుర్బలుల వైద్యానికి లేదా రోగ కారణాల పరిశోధనకు సంబంధించిన సంస్థల నిధులకు మరియు ఏవైనా అసాధారణ ఖర్చులు చేయడానికి.

☆ అత్యంత అవసరమైన మరియు తక్షణమే అవసరమైన దానికన్న ఎక్కువ సొమ్మును జిల్లా ప్రజా పరిషత్తు నిధి నుండి 'డ్రా' చేయరాదు.

☆ పర్మనెంట్ అడ్వాన్సు నుండి చేయు చిల్లర ఖర్చుకు సంబంధించి తప్ప మిగిలిన చెల్లింపులన్నింటిని ప్రభుత్వ ట్రెజరీపై డ్రా చేసిన చెక్కుల ద్వారా మాత్రమే చేయాలి.

☆ ముఖ్య కార్య నిర్వహణధికారి తన పదవీ బాధ్యతలను అప్పగించునప్పుడు తనను పదవీ బాధ్యతల నుండి విడుదల చేయు అధికారి నమూనా సంతకాన్ని (స్పెసిమెన్ సిగ్నేచర్) సంబంధిత ట్రెజరీ అధికారికి, బ్యాంకుకు పంపాలి.

☆ జి.ఒ.ఎమ్. ఎస్.నెం. 87 ఫైనాన్స్ (టి.ఎఫ్.ఆర్) శాఖ తేది. 31.01.2002 ప్రకారం వివిధ బిల్లు ఫారమ్స్ ఉపయోగించి సిబ్బంది అడ్వాన్సులు, జీత భత్యాలు రవాణా భత్యాలు, కంటింజెంట్ బిల్లులు, డిపాజిట్లు, ఫించన్లు బిల్లులు చేయాలి.

వాటి వివరణ యీ క్రింద ఈయడమైనది.

**1. చలానా ఫామ్ - ఎ.పి.టి.సి. ఫామ్. 10**

**2. ఉద్యోగుల అడ్వాన్స్‌బిల్ ఫామ్ - ఎ.పి.టి. సి. ఫామ్ 40**

ఎ) అన్ని రుణాలు మరియు అడ్వాన్స్‌లు (ఉదాహరణకు పండుగ అడ్వాన్స్, జి.పి. ఎఫ్.లోన్, ఎ.పి.ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఫండ్, జి.ఐ.యస్, మ్యారేజి అడ్వాన్స్, సైకిల్ అడ్వాన్స్ - ఎ.పి. టి.సి. ఫామ్ 40 ఎ ను ఎ.పి.టి.సి. ఫామ్ 40కి అనుబంధంగా ఉపయోగించాలి.

బి) జీతాల మరియు రవాణా భత్యాల అడ్వాన్సు

సి) వైద్య ఖర్చుల కోసం ఇచ్చే అడ్వాన్సు

**3. జీత భత్యాల బిల్లు నమూనా : ఎ.పి.టి.సి. ఫామ్ 47 - గెజిటెడ్ మరియు నాన్‌గెజిటెడ్ అధికారుల జీతభత్యాలను డ్రా చేయడం, లీవ్ ఎన్ క్యాష్‌మెంట్, సెలవు జీతం, విద్యా కన్సెషన్స్ మొదలైనవి.**

**4. రవాణాభత్యపు బిల్లు - ఎ.పి.టి.సి. ఫామ్ - 52**

ఎ) రవాణాభత్యం (టి.ఎ)
బి) బదిలీ రవాణా భత్యం (టి.టి.ఎ)
సి) ఫిక్స్‌డ్ రవాణా భత్యం (ఎఫ్.టి.ఎ)
డి) వాహన భత్యం (వెహికల్ అలవెన్స్)
ఇ) లీవ్ ట్రావెల్ కన్సెషన్ (ఎల్.టి.సి)
ఎఫ్) బస్ వారంట్స్

**5. అబ్‌స్ట్రాక్టు కంటింజెంట్ బిల్ (ఎ.సి.బిల్) - ఎ.పి.టి.సి. ఫామ్ -57**

ఎ) ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ అనుమతిపొంది డ్రా చేసి అన్ని రకాల అడ్వాన్స్‌లు (వీటికి సంబంధించిన డిటైయిల్డ్ బిల్స్ అకౌంటెంట్ జనరల్‌కు సమర్పించబడాలి.
బి) ట్రెజరీ రూల్ - 27 క్రింద చేసే అన్ని రకాల డ్రాయల్స్

**6. పుల్లీ వోచర్డ్ కంటింజెంట్ బిల్ - ఎ.పి.టి.సి ఫామ్ - 58**

ఎ) వైద్య ఖర్చుల రీ ఇంబర్స్‌మెంట్
బి) ఎక్స్‌గ్రేషియా/ తాత్కాలిక చెల్లింపులు
సి) గౌరవ వేతనాల చెల్లింపు
డి) కార్యాలయపు ఖర్చులు
ఇ) ప్రచురణలు
ఎఫ్) ఆధిత్యపు ఖర్చులు
జి) ప్రకటనలు, అమ్మకాలు, ప్రచారం
హెచ్) అద్దెలు, పన్నులు
ఐ) న్యాయసంబంధమైన ఖర్చులు మరియు ఇతరము
జె) అన్నిరకాలైన కొనుగోళ్ళు
కె) వడ్డీ రికవరీ చేయడం

**7. రెవెన్యూ రీఫండ్ బిల్ ఎ.పి.టి.సి. ఫామ్ - 62**

ఎ) రెవెన్యూ రీఫండ్
8) డిపాజిట్ల తిరుగు చెల్లింపు బిల్ ఎ.పి.టి.సి. ఫామ్ 64
ఎ) డిపాజిట్లు తిరిగి చెల్లింపు
బి) ఇ.ఎమ్. డి. ల తిరిగి చెల్లింపు
సి) సెక్యూరిటీ డిపాజిట్లు లేదా ఇతర రకాలైన డిపాజిట్లు తిరిగి చెల్లింపు
డి) కాలపరిమితి తీరిన ధరావత్తుల జిల్లా ప్రజాపరిషత్ జనరల్ బాడి తీర్మానమునునసరించి చెల్లించాలి.

**9) ఫించన్ బిల్లు (నాన్ - ప్రొవిన్షియలైజ్‌డ్) - ఎ.పి.టి.సి. ఫామ్ - 75/76**

ఎ) పింఛన్ యొక్క మొదట చెల్లింపుస
బి) జీవితకాలపు బకాయిలు (లైఫ్ టైమ్ ఆరియర్స్)
సి) మరణించినప్పుడు అందించే సహాయం

**10) గ్రాంట్స్-ఇన్-ఎయిడ్స్ బిల్ ఫామ్ - ఎ.పి.టి.సి. ఫామ్-102**

ఎ) అన్ని రకాల గ్రాంట్స్-ఇన్-ఎయిడ్
బి) సామాజిక రక్షణ - ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు
సి) స్థానిక సంస్థలకు వివిధ రకాలైన పన్నులు/ సెస్‌ల సర్దుబాటు (వినోదపు పన్ను, వృత్తి పన్ను, నీటి తీరువా, మోటార్ వాహనాల పన్ను, మినరల్ సెస్, సర్ ఛార్జ్ ఆన్ స్టాంప్ డ్యూటీ.
డి) కంట్రాక్టు సేవలకు గాను చెల్లించే కన్సాలిడేటెడ్ జీతం

**11) రుణపు బిల్లు ఫామ (లోన్‌బిల్) - ఎ.పి.టి.సి. - 108**

సంస్థలు మరియు ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఋణాలను డ్రా చేయడం.

*బిల్లులు తయారుచేసే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు:*

1. బిల్లు పై డ్రాయింగు అధికారి సంతకం తప్పనిసరిగా ఉండాలి.
2. బిల్లులో కేటాయించబడిన బాక్స్‌లలో నాలుగు అంచెల హెడ్ ఆఫ్ అకౌంట్ వర్గీకరణను తప్పులు లేకుండా చేయాలి.
3. నిర్దేశించిన ఫామ్‌లో మాత్రమే బిల్లును తయారుచేయాలి.
4. బిల్లు లేదా ఓచర్ యొక్క నకలును (జిరాక్స్ కాపీని) సమర్పించరాదు.
5. బిల్లులో తప్పనిసరిగా ఆ శాఖ యొక్క అధికారిక ముద్ర ఉండాలి.
6. బిల్లులో తప్పనిసరిగా డిశ్చార్జి ఎండార్స్‌మెంట్ ఉండాలి అదేవిధంగా బిల్లులోని మొత్తాన్ని దగ్గరలో ఉన్న రూపాయికి సర్దుబాటు చేయాలి.
7. బిల్లులో తప్పనిసరిగా ఎర్రసిరాతో రక్షత ధృవీకరణ చేయాలి.
8. బిల్లులో చేసే అన్నిరకాలైన మార్పులు చేర్పులు, కూర్పులను ధృవీకరిస్తూ సంబంధిత డ్రాయింగ్ అధికారి పూర్తి సంతకం చేయాలి.
9. బిల్లులో ఉండే నమూనా సంతకం రికార్డులో ఉండే నమూనా (స్పెసిమెన్ సిగ్నేచర్) సంతకం ఒకే విధంగా వాండాలి.
10. బిల్లు క్లెయిమ్‌కు సంబంధించి సంబంధిత సమర్ధ అధికారి (కాంపిటెంట్ అధారిటీ) యొక్క మంజూరీ ఉండాలి.
11. బిల్లుకు నాన్-డ్రాయల్ సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా జతచేయాలి.
12. బిల్లులకు సిరాతో సంతకం (ఇంక్ సిగ్నేచర్) చేయబడిన ఆధీకృత అధికారి యొక్క ఆమోదపు వుత్తర్వును జారీ చేయాలి.
13. బిల్లు మంజూరు చేయునపుడు ఫారమ్ బిల్లుపై పెయిడ్ అండ్ కాన్సిల్డ్ స్టాంప్ వేయవలయును.

*వోచర్లు : ఖర్చుకు సంబంధించిన ఓచర్లు ఈ క్రింది విధంగా ఉండాలి.*

☆ ప్రతి ఓచరు సాధ్యమైనంత వరకు ముద్రించబడి ఉండాలి.
☆ ప్రతి ఓచరుపై వరుస క్రమం పాటిస్తూ నెంబరు వేయాలి.
☆ ఓచరులో పూర్తి వివరాలు వ్రాయడంతో పాటు బిల్లు మొత్తాన్ని అక్షరాల రూపంలో కూడా వ్రాయాలి.
☆ 'చెక్కు' ద్వారా చెల్లింపు' జరిగితే పుస్తక సర్దుబాటు ద్వారా జరిగినదీ వాటి వివరాలు అంటే చెల్లింపు విధానం ఓచరులో వ్రాయాలి.
☆ అవసరమైన చోట స్టాంపు అంటించి ఓచరు పై సంతకం తీసుకోవాలి.
☆ బిల్లు 'అనుమతించబడినప్పుడు' ఓచర్ అవుతుంది. బిల్లు అనుమతించిన 'సమర్థ అధికారి' సంతకం ఉండాలి.
☆ ఓచరు చెల్లింపు జరిగిన వెంటన్ 'పెయిడ్ అండ్ క్యాన్సల్‌డ్' అని వ్రాయాలి.

*చెక్కు జారీ చేసేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు:*

జిల్లా ప్రజా పరిషత్‌లో 1) జరిగిన పనులకు, 2) కొనుగోళ్ళకు, 3) ఆగంతక ఖర్చులకు (కంటెంజెన్సీలకు) 4) (పార్ట్‌టైమ్) ఉద్యోగస్తుల

జీతాలు మొదటగు చెల్లింపులు చెక్కుల ద్వారానే జరగాలి.

జిల్లా ప్రజాపరిషత్ అధికారి చెక్కులు పైన సంతకం చేసేటప్పుడు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి.

*1) బిల్లులను సరిచూడడం:*

1) పనులకు చెల్లింపులు: జిల్లా ప్రజా పరిషత్తులలో జరిగిన పనులకు చెల్లింపులు చేయవలసి వచ్చినప్పుడు ఈ క్రింది విషయాలు పరిశీలించాలి.

☆ కార్యాలయ అసిస్టెంట్‌లు నోట్‌ఫైల్‌లో వ్రాసిన పని వివరం, జిల్లా ప్రజాపరిషత్ తీర్మానం, పరిపాలనా మంజూరు, సాంకేతిక మంజూరు, పని అప్పగించిన వివరాలు, నిధుల వివరాలు పరిశీలించాలి.

☆ కొలతలు మెజర్‌మెంట్ పుస్తకంలో (యం.బుక్) రికార్డు చేయబడిన విషయం

☆ బిల్లునందలి కొలతల వివరాలు యం.బుక్‌లోని ఆబ్‌స్ట్రాక్టు నందలి కొలతల వివరాలు సరిచూడాలి.

☆ బిల్లులో వ్రాసిన మొత్తం చెక్కులో వ్రాసిన మొత్తం ఒకటిగా ఉన్నదా లేదా అనే విషయాన్ని ధృవీకరించుకోవాలి.

☆ చేయవలసిన రికవరీలు చేయబడినడా లేదా ధృవీకరించుకోవాలి.

పై వివరాలన్నీ పరిశీలించి తృప్తి పడిన తరువాతనే చెక్కుపై సంతకం చేయాలి.

2) **కొనుగోళ్ళకు చెల్లింపులు**: జిల్లా ప్రజా పరిషత్ అవసరానికి కొనుగోళ్ళు చేసిన సరుకుల, సామాగ్రి, వస్తువులు మొదలైన వాటికి చెల్లింపులు చేసేటప్పుడు ఈ క్రింది విషయాలు గమనించాలి.

☆ కార్యాలయ అసిస్టెంటులు ఉంచిన నోట్ ఫైల్‌లో కొనుగోళ్ళు చేసిన వస్తువుల వివరాలు, జిల్లా ప్రజా పరిషత్ తీర్మానం, జిల్లా ప్రజా పరిషత్తుకు అందిన సరుకుల వివరాలు చూడాలి.

☆ వచ్చిన సరుకులు బిల్లుల ప్రకారం స్టాకు రిజిష్టరులో నమోదుచేసిన వివరాలు సరిగా ఉన్నవా లేదా చూడాలి.

☆ సరఫరా చేసిన సరుకు నాణ్యత పరిశీలించి తృప్తిపడాలి.

☆ చెల్లింపు కొరకు తయారుచేసిన బిల్లుల్లో చెల్లించవలసిన మొత్తం చెక్కులో వ్రాసిన మొత్తం సరిపోయినదా లేదా చూడాలి.

పై వివరాలన్నీ పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాతనే చెక్కుపై సంతకం చేయాలి.

3) ఆగంతక ఖర్చులకు (కంటెంజెన్సీస్) చెల్లింపులు: జిల్లా పరిషత్తులో అప్పుడప్పుడు చేయవలసిన ఖర్చులకు లేదా అనుకోకుండా వచ్చే అవసరమైన ఖర్చులకు చెల్లించేటప్పుడు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి.

☆ ఏ అవసరానికి ఎంత ఖర్చు చేశారు? ఈ ఖర్చులు చేయవలసిన అవసరం ఉందా? చేసిన ఖర్చుకు సరైన బిల్లులు ఉన్నాయా?

☆ ఇట్టి ఖర్చుకు జిల్లా ప్రజా పరిషత్తు ఆమోదం ఉందా? లేక ధృవీకరణ ఉన్నదా?

పై విషయాలన్నీ కార్యాలయ అసిస్టెంటు ఉంచిన నోట్‌ఫైల్ ద్వారా పరిశీలించి తృప్తిపడిన తరువాత బిల్లులు మొత్తం, చెక్కుపైన వ్రాసిన మొత్తం ఒకటిగా ఉన్నదా లేదా అనే విషయాన్ని పరిశీలించి సంతకం చేయాలి.

2. చెక్కు వ్రాసేటప్పుడు మరియు సంతకం చేసేటప్పుడు

☆ చెక్కు జారీచేయటానికి ముందుగా బ్యాంకులో /ట్రెజరీలో తగినంత నగదు నిల్వ గాన్నట్లుగా నిర్ధారణ చేసుకొని మాత్రమే చెక్కు జారీచేయాలి.

☆ చెక్కుపై ఉన్న అంశాలు స్పష్టంగా పెన్నుతో రాయాలి.

☆ చెక్కుపై రాసిన అంశాలలో దిద్దుళ్ళు, కొట్టివేతలు, చేసినట్లైతే చెక్కుపై సంతకం చేసేవారు. ఆ దిద్దుళ్ళను ధృవీకరిస్తూ ప్రక్కన సంతకం చేయాలి.

ఖ చెక్కు మొత్తాన్ని అంకెలలో మరియు అక్షరాలలో అలాగే అక్షరాలకు ముందు వ్రాసేటప్పుడు అంకెలకు ముందు ఖాళీ లేకుండా చూడాలి.

☆ చెక్కులో రాసే అంశాలన్నీ చెక్కు కౌంటర్ ఫాయిల్‌పై వ్రాసి దాని వెనుకభాగంపై చెక్కు ముట్టినట్లు చెక్కు తీసుకునేవారి సంతకం తీసుకోవాలి.

☆ ఒకవేళ చెక్కు రద్దుచేయాల్సి వస్తే ఆ చెక్కుపై అడ్డంగా గీతలు కొట్టి రద్దు చేయబడినది అని రాయాలి.

☆ ఖాళీ చెక్కులపై అంటే వివరాలు నింపని చెక్కుపై సంతకాలు చేయకూడదు.

17. ప్రభుత్వ పూర్వ మంజూరు లేకుండా ప్రత్యేకించి యీ క్రింది నిధుల ను తాత్కాలికంగానైనప్పటికి వాటిని వసూలు చేసి కేటాయించిన ప్రయోజనాలకు భిన్నమైన ప్రయోజనాలకు జిల్లా ప్రజా పరిషత్తు ఖర్చు చేయరాదు.

ఎ) పాఠశాలను ప్రారంభించి నిర్వహించుటకు వసూలు చేసిన నిధులు.

బి) నిర్దిష్ట ప్రయోజనాల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ప్రత్యేక గ్రాంట్లు.

సి) మూలధన ఆస్తుల విక్రయం ద్వారా లభించిన రాబడులు.

డి) ధర్మాదాయాల మరియు ధర్మ సంస్థల ఆదాయం.

ఇ) డిపాజిట్లు.

ఎఫ్) ప్రభుత్వం లేదా ప్రభుత్వ శాఖాధిపతులు జిల్లా ప్రజా పరిషత్తుకు బదిలీ చేసిన సంస్థలకు మరియు పథకాలకు సంబంధించిన నిధులు.

జి. ఇతర శాఖలు అప్పగించిన కార్యక్రమాలకు సంబంధించిన నిధులు.

హెచ్. ఖాదీ, సిల్క్, కొబ్బరి, పీచు, చేతివృత్తులు మొదలగు గ్రామీణ కుటీర పరిశ్రమల అభివృద్ధికై నిర్దిష్ట ప్రయోజనాలకు గాను ఆయా సంస్థలు అందించిన గ్రాంట్లు.


ఐ. ప్రజల నుండి అందిన చందాలు, విరాళాలు.

జె. రోడ్డు పనుల నిర్మాణానికి, నిర్వహణకు, మరమ్మత్తులకు, విస్తరణకు మరియు అభివృద్ధికి సంబంధించిన ఖర్చులకు ఏర్పాటు చేసే నిర్దిష్ట ప్రయోజనాల నిమిత్తం రాష్ట్ర పన్నుల నుండి లభించు రాబడులు.

కె. షెడ్యూల్డు కులాలు, తెగలు అభ్యున్నతి కొరకు ఉద్దేశించిన కేటాయించిన నిధులు.

ఎల్. ఋణ నిధులు మరియు రైల్వే సెస్సు నిధి.

*- సి.డి.పి.ఎ.*



# గ్రామ పంచాయితీల పాలనలో సమన్వయం ప్రాముఖ్యత

**గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు. గ్రామాలు సుభిక్షంగా వుండాలంటే, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో చైతన్య వంతంగా గ్రామ ప్రజలంతా పాల్గొనాలి. గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థాయిలో వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామంలోని విభిన్న కుల, మత, వర్గాల మధ్య ఐకమత్యము, సామరస్యము, సమన్వయం ఉన్నప్పుడే సుస్థిర అభివృద్ధి సాధ్యపడుతుంది.**

గ్రామ పంచాయతీ పరిపాలనలో సర్పంచ్, సమర్థవంతమైన నాయకత్వం, ముందుచూపుతో గ్రామీణ వ్యవస్థకు దిశ, నిర్దేశం చేసి, గ్రామ అభివృద్ధికి మార్గ నిర్దేశకునిగా వ్యవహరించాలి.

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజా సంఘాలు, వివిధ ప్రభుత్వ శాఖలు, సంబందిత అధికారులు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీలో లభ్యమయ్యే ఆర్థిక, భౌతిక మానవ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి.

ఆర్థిక పరమైన ఆదాయంలో, సంపదలో, అవకాశాలలో విభిన్న వర్గాలమధ్య అసమానతలను తగ్గించాలి. ప్రజలు జీవించడానికి అవసరమైన, కూడు, గుడ్డ, నీడతో పాటు, అర్థవంతమైన జీవితం గడపడానికి, జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ఆరోగ్యం, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, పోషకాహారం, త్రాగునీరు, మహిళా, శిశు సంక్షేమం వంటి కీలకమైన అంశాలతోపాటు ప్రజల జీవనోపాధులు పెంచడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నాయి.

ఈ విధమైన అభివృద్ధి సంక్షేమ పథకాలు, లక్షిత వర్గాలకు, చెందాలంటే, గ్రామపంచాయతీ స్థాయిలో వివిధ శాఖల మధ్య అనుసంధానం ఉండాలి. వివిధ శాఖలు, శాఖలకు సంబంధించిన అధికారుల మధ్య సమాంతర సంబంధాలు (హారిజాంటల్ లింకేజి) ఏర్పడనంతవరకు సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదు. ఇదే కన్వర్జెన్స్ లేదా సమన్వయం అంటారు.

అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల మధ్య సమన్వయం లేనందు వల్ల, స్థానిక అధికారులు సర్వ స్వతంత్రంగా ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరించడం వల్ల, స్థానిక ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల అయోమయ పరిస్థితి ఏర్పడుతుంది.

వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు ప్రజల మధ్య సమన్వయంతో పనిచేసినప్పుడు

ఇలాంటి అయోమయ పరిస్థితులను అధిగమించవచ్చు.

గ్రామస్థాయిలో వివిధ ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితా వారు పొందిన వివిధ పథకాల వివరాలతో కూడిన పట్టికలు గ్రామ పంచాయతీలో అందరికీ అందుబాటులో ఉండాలి. గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులందరికీ ఈ వివరాలు తెలియాలి. అప్పుడే అందరికీ సమన్యాయం జరుగుతుంది. సంబంధిత లబ్ధిదారులు కూడా, తాము ప్రభుత్వ పథకాలను, వాటి ఫలాలను అనుభవిస్తున్న విషయం తెలిసి సంతృప్తి పడతారు. గ్రామ ప్రజలకు తమ గ్రామంలోని లబ్ధిదారుల వివరాలు తెలుస్తాయి. పరిపాలనలో పారదర్శకత వుంటుంది. విషయాలు గోప్యంగా ఉంచడం ద్వారా అయోమయ పరిస్థితులు ఎదురవుతాయి.

గ్రామస్థాయిలో వ్యవసాయం, వైద్యం, ఆరోగ్యం, విద్యా, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమం ఎస్.సి, ఎస్.టి. సంక్షేమం సర్వశిక్షా అభియాన్, మధ్యాహ్న భోజన పథకం, సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషను, సమగ్ర శిశు అభివృద్ధి పథకం, రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ పథకాల క్రింద కోట్ల రూపాలయల నిధులు ఖర్చు అవుతున్నాయనేది అందరికీ తెలిసిన విషయమే. ఈ పథకాల సమగ్ర సమాచారం ఒకచోట లభ్యం కాకపోవటం వల్ల సంతులిత అభివృద్ధి సాధన కష్టతరమౌతుంది.

ఒక శాఖలో తయారుచేయబడిన ప్రణాళికలతో మరొక శాఖ తయారుచేసిన ప్రణాళికలను అనుసంధానించకపోవటం వల్ల వివిధ పథకాల నుండి ఆశించిన ఫలితాలను పొందలేకపోవటం జరుగుతోంది. ఉదాహరణకు పశుసంవర్ధక శాఖ గ్రామీణ ప్రాంతంలో పాల ఉత్పత్తి గణనీయంగా పెంచాలని ప్రణాళిక తయారు చేసుకొంటే, మేలైన పశుపోషణకు అవసరమైన పశుగ్రాసాన్ని పొందటానికి వ్యవసాయ శాఖ ప్రణాళికలతోను, పశువుల దాణా అవసరాలు తీర్చుకొనటానికి పరిశ్రమల శాఖ తోనూ, పాల ఉత్పత్తుల మార్కెటింగు కోసం మార్కెటింగ్ శాఖ తోనూ, రవాణా సౌకర్యాలకొరకు రహదారుల శాఖతోనూ, రైతులకు పరపతి సౌకర్యాలకు బ్యాంకులతోను, సహకార సంఘాల ప్రణాళికలతోను, తమ ప్రణాళికలను అనుసందానించుకోవాలి. అదే సమన్వయం (కన్వర్జెన్స్) ఈ విధమైన ప్రక్రియను గ్రామస్థాయిలో అన్ని శాఖల అనుసంధానంతో చేపట్టి ప్రణాళికా ప్రక్రియలో వివిధ శాఖలను అనుసంధానం చేసే బాధ్యతను గ్రామ సర్పంచు నాయకత్వంతో చేపట్టవచ్చు. వివిధ శాఖల ప్రణాళికలలో ఈ విధమైన సమాంతర సంబంధాలు (హారిజాంటల్ లింకేజ్) ఏర్పడనంతవరకూ సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదు. సమాంతర సంబంధాలే కాక ఒకే శాఖలో వివిధ స్థాయిలలో పనిచేస్తున్న అధికారులు, సంస్థల మధ్య కూడా క్షితిజ సంబంధాలు (వర్టికల్ లింకేజ్) ఏర్పడేల గ్రామ పంచాయతీ పాలక వర్గం చొరవ చూపాలి.

## వివిధ శాఖల సమన్వయంతో గ్రామీణ ఉపాధి హామీ పథకం

భారత ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం - 2005 ను, సెప్టెంబర్ 2005లో ప్రవేశపెట్టడం జరిగింది. నైపుణ్యం అవసరం లేని శ్రమ చేయుటానికి సిద్ధంగా ఉండి, పనికోరిన గ్రామీణ కుటుంబంలోని వయోజనులకు, ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం వందరోజుల పని కల్పిస్తామని ఈ చట్టం ద్వారా ప్రభుత్వం చట్టబద్ధ హామీ ఇచ్చింది.

పేదరికం, ఒక సంక్లిష్టమైన, వివిధ హోదాలతో కూడుకున్న వ్యవస్థ పేదరికం, పేదల సమస్యకాదు. మొత్తం సమాజం బాధ్యత, సామాజిక భద్రత స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, మనుగడ, ప్రశాంతత, సుస్థిర అభివృద్ధి. ఇవన్ని పేదరిక నిర్మూలనపై ఆధారపడి వుంటాయి. దారిద్ర్యంతో వచ్చే సమస్యలు అన్ని ఇన్నీ కావు, పేదరికం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుంది. అవమానపడేలా చేస్తుంది.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేదరిక నిర్మూలనలో భాగంగా వివిధ శాఖల సమన్వయంతో అనేక కార్యక్రమాలు చేపట్టడం



జరుగుతున్నది.

గ్రామీణ ప్రాంతాలలో కూలి పనులు ఇవ్వడం ద్వారా ప్రజలకు జీవనోపాధి భద్రతను కల్పించడం ఈ చట్టం ఉద్దేశ్యం. తీవ్ర పేదరికానికి కారణమైన కరవు. అడవుల నరికివేత, భూమి కోత వంటి వాటిని ఎదుర్కొనేందుకు అవసరమైన పలు పనులను చేయటానికి ఈ చట్టంలో సూచించారు. ఈ చట్టం ద్వారా కల్పించిన పని సక్రమంగా అమలు పరచినప్పుడు ఆ ప్రాంతంలోని పేదరికాన్ని రూపుమాపగల సామర్థ్యం మరియు వనరులను బలోపేతం చేస్తూ ఆస్తులను ఏర్పాటు చేసే అవకాశం ఈ పథకానికి ఉంటుంది.

పంచాయితీ రాజ్ శాఖ ద్వారా రహదారులు, గ్రామపంచాయితీ భవనాలు, మురికి కాలువల నిర్మాణం పనులు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా గుర్తించిన లబ్ధిదారుల భూములలో పట్టు పరిశ్రమ, మల్బరీ మొక్కల పెంపకంపై అవగాహన మరియు సాంకేతిక సలహాలు సూచనలు ఇవ్వటం. మత్స్య పరిశ్రమ శాఖ ద్వారా చెరువులలో చేప పిల్లల పెంపకం, అటవీ శాఖ ద్వారా వన నర్సరీల పెంపకం, రెవెన్యూ శాఖ ద్వారా పేదవారి భూములను గుర్తించి అభివృద్ధి చేయడం, పోస్టల్ శాఖ ద్వారా వేతనాల చెల్లింపులు, స్మార్ట్ కార్డ్ ఏజన్సీల ద్వారా గ్రామాలలో కూలీలకు సకాలంలో వేతనాల చెల్లింపులు, వ్యవసాయ శాఖ ద్వారా వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ, భూమి అభివృద్ధి పనులు, ఐ.టి.డి.ఏ. ద్వారా గిరిజన ఏజన్సీ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం పనుల అమలు, నీటిపారుదల శాఖ ద్వారా చెరువుల మరమ్మత్తులు, విద్యుత్ శాఖ ద్వారా ఉపాధి హామీ, ఇందిరా జలప్రభ పథకములు వేస్తున్న బోరుబావులకు సంబంధించి విద్యుత్ సౌకర్యం కల్పించుట. గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం, అంగన్ వాడీ స్కూల్ టాయిలెట్‌లు మరియు గ్రామాలలో మురికి కాలువలను శుభ్రపరచడం, వ్యర్థ పదార్థాలను తొలగించటం. అపనా ఎన్.జి.ఓ. ల ద్వారా కూలీలను చైతన్య పరచటం. సామాజిక తనిఖీలు నిర్వహించటం. ఉద్యానవన శాఖ ద్వారా పండ్లతోటల పెంపకం, ఎ.పి.ఎమ్.ఐ.పి. శాఖ ద్వారా పండ్ల తోటలకు డ్రిప్ ఏర్పాటు పశు సంవర్థక శాఖ ద్వారా పాడిపరిశ్రమలను అభివృద్ధి చేయటం.

ఈ విధంగా ఇన్ని శాఖల అనుసంధానంతో వివిధ కార్యక్రమాలను చేపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని, గ్రామ సర్పంచ్ మరియు పంచాయితీ పాలకవర్గం ఈ పథకాన్ని గ్రామ పంచాయితీ స్వకార్యక్రమముగా భావించి పంచాయితీ, గ్రామ సభల ద్వారా ప్రజలను, ఉపాధి మరియు ఇతర సిబ్బందిని సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని అమలు చేయాలి.

- ఉపాధిహామీ పథకం అమలులో ప్రధాన పాత్ర గ్రామ పంచాయితీదే.
- పథకానికి సంబంధించిన వివరాలన్నిటినీ తన పరిధిలోని గ్రామ ప్రజలకు తెలియజేయాలి.



- అర్హులైన దరఖాస్తుదారు లందరికీ జాబ్ కార్డు విధిగా ఇవ్వాలి.
- గ్రామసభలో గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనులను గుర్తించాలి.
- గుర్తించిన పనులను సర్పంచ్, కూలీలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వార్డుసభ్యులు, అధికారులు క్షేత్ర పరిశీలన చేయ్యాలి.
- వార్డు సభ్యలు అన్నీ జరిగిన తర్వాత పంచాయితీ సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ జరిపి అందరి సమన్వయంతో గుర్తించిన పనులను చర్చించి ఆమోదించాలి.
- పనుల ప్రాధాన్యతా క్రమాన్ని గుర్తించి తీర్మానించాలి.
- గ్రామసభ సిఫారసు చేసిన పనులను గ్రామ పంచాయితీ పరిశీలించి ఆమోదించాలి.
- ప్రణాళికలోని పనులకు టెక్నికల్ అసిస్టెంట్స్, ఇతర సిబ్బందితో అంచనాలు తయారు చేసుకోవాలి.
- జాబ్‌కార్డ్ పొందిన వారందరూ పోస్టాఫీసు, సమీప బ్యాంక్‌లో ఖాతాలను ప్రారంభించేలా పంచాయితీ చూడాలి.
- పని స్థలంలో త్రాగునీరు, నీడ, ప్రథమ చికిత్స సామాగ్రి, పిల్లల సంరక్షణ సౌకర్యాలను ఏర్పాటయ్యేటట్లు గ్రామ పంచాయితీ చూడాలి.
- అన్ని రకాల రికార్డులు, డాక్యుమెంట్లు, మస్టర్ రోల్స్, పే ఆర్డర్లను, సమాచారహక్కు చట్టం, ప్రకారం, గ్రామపంచాయితీ కార్యాలయం, పరిశీలన నిమిత్తం ప్రజలకు అందుబాటులో ఉంచాలి.
- సామాజిక తనిఖి జరిగేలా చూడాలి: ఇదే స్ఫూర్తితో అన్ని పథకాలు-
- ఈ విధంగా పంచాయితీలు, 73వ రాజ్యాంగసవరణలోని అధికరణ 11వ షెడ్యూల్లులో పేర్కొన్న 29 అంశాలకు సంబంధించిన ప్రభుత్వ శాఖలు, ఆయా శాఖల అధికారుల, సమన్వయంతో అభివృద్ధి విధానాలో ప్రణాళికలు, చేయవలసిన అవసరం ఎంతో వుంది.
- ఈ ప్రక్రియనంతరం గ్రామ సర్పంచు, వార్డు సభ్యులు, ప్రజలు, శ్రమ శక్తి సంఘాలు, ప్రజా సంఘాలు, సంబంధిత అధికారుల మధ్య సమన్వయంతోనే, సాధ్యమౌతుంది. ఎంతటి సమస్య అయినా సమన్వయంతో, సామరస్యంగా, సాధించుకోవచ్చు.

**అదే కన్వర్జెన్స్ లేదా సమన్వయం**

**- కె. యాదయ్య**
**ఉపసంచాలకులు (శిక్షణ) మరియు**
**సీనియర్ ఫ్యాకల్టీ, సి.డి..పి.&ఎ. ఎ.ఎమ్.ఆర్. అపార్డ్, హైదరాబాద్**


# గ్రామపంచాయతీ ఆర్థిక వ్యవహారాల నిర్వహణ

**గ్రామపంచాయతీ ఆర్థిక విషయాలను తెలుసుకోవాలంటే గ్రామపంచాయతీకి వచ్చే ఆదాయ వనరులు, గ్రామపంచాయతీ చేయవలసిన వ్యయాలు, వాటిని బడ్జెట్‌లో ఎలా పొందుపరచాలి. అనే అంశాలపై అవగాహన ఉండాలి. గ్రామపంచాయతీ ఆదాయ వనరుల సమీకరణలో భాగముగా లేఅవుట్లు, భవన నిర్మాణాలు, వేలం పాటలు, ఇంటిపన్ను మధింపుకు సంబంధించిన నియమ నిబంధనలు, పనులు చేసే ప్రక్రియ, చెల్లింపు విధానం, పంచాయతీ ఆస్థులు, రికార్డుల నిర్వహణ, కంప్యూటరీకరణ వంటి విషయాలను పూర్తిగా అర్థం చేసుకోవాలి.**

## గ్రామపంచాయతీ ఆదాయ మార్గాలు

ఏ ప్రభుత్వం అయినా, వ్యవస్థ అయినా అభివృద్ధి చెందాలంటే పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ అవసరము. ప్రజా ప్రభుత్వ వ్యవస్థలో ముఖ్యముగా స్థానిక ప్రభుత్వాలైన గ్రామపంచాయతీలలో ఆర్థిక వ్యవహారాల విషయములో పారదర్శకత చాలా అవసరము. పారదర్శకత పాటించిన స్థానిక ప్రభుత్వాలపై ప్రజలకు నమ్మకము పెరుగుతుంది. తద్వార ప్రజల భాగస్వామ్యము పెరిగి అభివృద్ధికి మార్గము సుగమమౌతుంది.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము 1994 ద్వార పన్నులు విధించి, వాటిని తప్పని సరిగా వసూలు చేసి ఆర్థిక వనరులను సమాకూర్చుకునే అధికారము గ్రామపంచాయతీలకు మాత్రమే ఇవ్వబడినది. గ్రామపంచాయతీ ఆదాయమును స్థూలముగా 4 రకాలుగా వర్గీకరించవచ్చును.




గ్రామపంచాయతీకి ఆదాయము పై బొమ్మలో చూపిన విధముగా నాలుగు రకాలుగా సమకూరుతుంది.

1. సొంత వనరులు 2. కేటాయించబడు వనరులు (సంక్రమిత ఆదాయము) 3. ప్రభుత్వ గ్రాంటులు 4. విరాళాలు కోరబడని ధరావత్తులు

**I. సొంత వనరులను మళ్ళీ రెండు రకాలు:**

**సొంత వనరులు**

| పన్నులు | | పన్నేతరములు | |
|---|---|---|---|
| **తప్పని సరిగ విధించే పన్నులు** | **ఐచ్ఛికముగా విధించే పన్నులు** | **రుసుములు** | **వేలములు** |
| 1. ఇంటిపన్ను | 1. వ్యవసాయ భూములపై పన్ను | 1. లైసెన్సు ఫీజు | 1. వారపుసంత/అంగడి |
| 2. ప్రకటనలపై పన్ను | 2. ఖాళీ స్థలాలపై పన్ను | 2. ఆక్రమణల పైపన్ను | 2. రోజువారిసంత |
| 3. కొలగారము లేక వాటారుసుము | | 3. లేఅవుట్ ఫీజు | 3. చేపలచెఱువుల వేలము |
| 4. ప్రత్యేక పన్నులు | | 4. భవన నిర్మాణ రుసుము | 4. పాతపేర్లు, వస్తువులవేలాలు |
| | ప్రస్తుతము విధిస్తున్న | 5. అపరాధ రుసుము | 5. ఫలసాయము వేలము |
| | వినియోగ చార్జీలు ఈ | 6. నీటికుళాయిలపై ఫీజు | 6. రేవుల వేలము |
| | పద్దు క్రిందకు వస్తాయి) | 7. సంయుక్తముగా నెలకొల్పిన మార్కెటు రుసుము | 7. పోరంబోకు భూముల వేలము |
| | • డ్రైనేజి పన్ను | 8. దేవాదాయాలద్వార ఆదాయము | 8. కంపోస్టు వేలము |
| | • లైటింగ్‌పన్ను | 9. భూమి అద్దె | |
| | • నీటి పన్ను | 10. పెట్టుబడులపై వడ్డీ | |
| | | 11. వారంటు లేక జప్తు రుసుము | |
| | | 12. ఇతరములు | |

**కేటాయించబడు వనరులు (సంక్రమిత ఆదాయము)**

- వృత్తి పన్ను
- వినోదపు పన్ను
- స్టాంపుడ్యూటిపై సర్‌చార్జి
- ఖనిజ వనరులపై సీనియరేజి రుసుము
- రెవెన్యూ వారు వసూలుచేయు నీటితీరువా పన్నులో వాటా ఎకరాకు రు. 10-00 (G.o.ms. No.115 rev. L.R.3. dated 13-02-2001)
- చిన్న తరహా నీటిపారుదల శాఖకు చెందిన చెఱువులో చేపల వేలము ద్వార వచ్చిన మొత్తములో 30% గ్రామపంచాయతికి మత్స్యశాఖ వారు జమచేయుదురు. (G.o.ms. No.22A.H. Fisheries (Fish.-2) dated 22-03-2003)
- మెజిస్ట్రీరియల్ ఫైన్స్

**గ్రామపంచాయతీలకు వచ్చు గ్రాంటులు రెండు రకాలు**

1. సాధారణ గ్రాంటులు.
2. ప్రత్యేక గ్రాంటులు.

**1. సాధారణ గ్రాంటులు**

- పన్నులు వసూలుపై ప్రోత్సాహక గ్రాంటులు
- ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహక గ్రాంటులు
- తలసరి గ్రాంటు (పంచాయతీ జనాభాను అనుసరించి ఒక్కొక్కరికి 4 రూపాయల చొప్పున)

**2. ప్రత్యేక గ్రాంటులు**

- రాష్ట్ర మరియు కేంద్ర ఆర్థిక సంస్థల గ్రాంటు (ఎస్.ఎఫ్.సి. & టి.ఎఫ్.సి)
- జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషను గ్రాంటు
- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి (బి.ఆర్.జి.ఎఫ్)
- రాజీవ్‌గాంధీ పంచాయతీ స్వశక్తి కరణ్ అభియాన్ (ఆర్.జి.పి.ఎస్.ఎ)
- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము
- సర్పంచుల గౌరవ వేతనము (జిల్లా/డివిజనల్ పంచాయతీ అధికారుల ద్వార పంచాయతీ ఖాతాకు జమచేయబడుచున్నది)

## గ్రామపంచాయతీలకు వచ్చు ఆదాయ మార్గాలు

**1. ప్రత్యేక పన్నులను (వినియోగ చార్జీల) విధింపు విధానము :**

ఇంటి పన్నుతో పాటు ప్రత్యేక పన్నులు (వినియోగ ఛార్జీలు) కూడా కలిపి ఇంటిపన్నును మదింపు చేయాలి. వినియోగ చార్జీలు ఎందుకు విధించాలి, వాటిని ఏ యే పద్దులకు ఖర్చు చేయవచ్చును వాటి నియమాల గురించి ఇప్పుడు తెలుసుకుందాము.

గ్రామపంచాయతీ ప్రజలకు కల్పించుకొన్న కొన్ని సౌకర్యాల ఖర్చులను భరించుటకు గాను ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము 1994 లోని సెక్షను 71 ప్రకారము ప్రభుత్వము ఉత్తర్వు (G.o.ms. No.97 P.R&RD(Pts.III) dep. dated 134-03-2002 ద్వారా జారీచేసిన నియమాల ప్రకారము గ్రామపంచాయతీ కల్పించుకున్న సౌకర్యాలు అనగా వీధిదీపాలు, మంచి నీటి సరఫరా మరియు మురుగు నీటి కాలువలపై గ్రామపంచాయతీచే చేయబడుతున్న ఖర్చును వినియోగదారులకు పంచి వారి నుండి అట్టి ఖర్చును తిరిగి వసూలు చేయుట దీని ముఖ్య ఉద్దేశ్యము. ఇట్టి వినియోగ చార్జీలు వేయుటకు గ్రామసభను సంప్రదించి నిర్ణయించుటకు గ్రామ పంచాయతీకి పూర్తి అధికారము కలదు. వినియోగ చార్జీలు వేయుటకు ఇతర ఆమోదము అవసరము లేదు.

- వినియోగ చార్జీలు విధించుటకు ముందు వాటి మీద అనగా వీధి దీపాలు, నీటి సరఫరా మరియు మురుగునీటి కాలువలపై గత మూడు సంవత్సరములకు గాను గ్రామపంచాయతీచే చేయబడిన ఖర్చు మరియు వాటి వలన వచ్చిన ఆదాయము, ఏ సంవత్సరమునుండి వినియోగ చార్జీలు వేయదలుచుకున్నారో ఆ సంవత్సరమునకు సంబంధించిన బడ్జెటు అంచనాలు మొదలగు వాటిని పరిగణలోకి తీసుకొనవలెను.
- ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ సమావేశములో సగానికి తగ్గకుండా సభ్యుల ఆమోదముతో ఏ యే రేట్లతో, ఎంత వ్యవధి వరకు వినియోగ చార్జీలు విధించాలో నిర్ణయించాలి.
- వినియోగ చార్జీలు వేటి కొరకు వసూలు చేసారో వాటి కొరకే ఖర్చు చేయాలి. ఇతర ఖర్చులకు వాడరాదు.
- వినియోగ చార్జీల ద్వారా సమకూరిన ఆదాయము మరియు చేయబడిన ఖర్చుల కొరకు జనరల్ క్యాష్‌బుక్‌తో పాటు ప్రత్యేక ఖాతా గల రిజిష్టరు నిర్వహించాలి. (కొత్తగా అకౌంటు తెరవరాదు)
- అలా చేయడము వలన గ్రామపంచాయతీ దేనిపై ఎంత ఖర్చు పెడుతున్నది. మరియు ఆపద్దు క్రింద ఎంత ఆదాయము వస్తున్నది అనే విషయం తెలుస్తుంది.
- వినియోగ చార్జీల వసూలు కొరకు ప్రత్యేక రిజిష్టరు నిర్వహించాలి.

ఈ వినియోగ ఛార్జీల క్రింద ప్రస్తుతం నీటిపన్ను, డ్రైనేజి పన్ను, లైటింగ్ పన్నులను విధిస్తున్నారు. ఇంటిపన్ను పై 20% నీటిపన్ను, 15% డ్రైనేజి పన్ను, 10% లైటింగ్ పన్ను విధించి వసూలు చేయాలి. వినియోగ ఛార్జీల విధింపు విషయమై జి.ఓ.యం.ఎస్. నెం.97 పం॥రా & గ్రా॥ అ (పంచాయతీలు-3) ది. 14.3.2002 ద్వారా నియమ నిబంధనలు జారీ చేయబడ్డాయి.

**2. ప్రకటనల పై పన్ను :**

గ్రామపంచాయతీ ఆదాయ వనరులను పెంచుకొనుటకు గాను

ప్రభుత్వము చట్టములోని 63 సెక్షను ప్రకారము గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రకటనలపై పన్ను వేయుటకు గ్రామపంచాయతీలకు అధికారము కల్పించినది.

- చట్టములో సెక్షను 63 నుండి 68 వరకు ప్రకటనలపై పన్ను విధింపు, వసూలు మరియు ప్రకటన నిషేధము మొదలైన విషయాలను చెప్పడం జరిగింది.
- ప్రభుత్వము నిర్ణయించిన రేట్లకు అనుగుణంగా గ్రామపంచాయతీ రేట్లను నిర్ణయించి సంబంధిత జిల్లా ప్రజాపరిషత్ ఆమోదము పొందిన తరువాత ప్రకటనలపై పన్ను విధించి వసూలు చేయాలి.
- అయితే ప్రభుత్వము తరువాత జారీ చేసిన ఉత్తర్వు **(G.o.ms. No.326 P.R&RD(Pts.III)dep. dated.03-09-1997** లో గరిష్ట రేట్లను మాత్రమే నిర్ణయించినది. కావున అట్టి గరిష్ట రేట్ల కంటే ఎక్కువ పన్ను విధించరాదు.

ఈ క్రింద వివరించిన ప్రకటనలు గాని నోటీసు గాని ప్రకటన పన్ను పరిధిలోకి రావు.

- శాసన సభ, మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్, గ్రామపంచాయతీ ఎన్నికల కొరకు నామినేషను వేసిన అభ్యర్థి చేయు ప్రకటనలు.
- ప్రభుత్వ సమావేశాలకు చేసిన ప్రకటన లేక నోటీసు.
- వ్యాపార సంస్థలు, షాపులు, అమ్మకపు అంగళ్ళు, వాటి వ్యాపారము గురించి తెలియజేయ నామ ఫలకములు అయితే అవి అట్టి స్థలమునకు మాత్రమే పరిమితము.
- రైల్వే స్టేషనులో చేయు రైలుకు సంబంధించిన ప్రకటనలు
- రైల్వే భవనములపైన గల రైల్వే శాఖకు సంబంధించిన ప్రకటనలు
- స్వంత స్థలములో గాని, స్వంత భవనములపైన గాని యజమాని పేరు గల నామ ఫలకము
- ప్రకటనల కొరకు వాడిన జెండా స్తంభములు
- స్థలము గాని, భవనము గాని అమ్మకమును పెట్టిన ప్రకటన

**3. కొలగారము లేక వాటా రుసుము:**

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము 1994 సెక్షను 60 ఉప సెక్షను (బి) ప్రకారము పంచాయతీ పరిధిలో పండించే వ్యవసాయ ఉత్పత్తులపై తూకము, కొలతలు లేక సంఖ్య పరంగా గ్రామపంచాయతీ పన్ను విధించి వసూలు చేయవలెను.

1964 చట్టముననుసరించి జారీ చేసిన జి.వో. యం.యస్.నెం. 295 పంచాయతీరాజ్ (సమితి-1) శాఖ. తేది. 04-04-1979 లో జారీ చేసిన పన్ను రేట్ల ప్రకారము ఈ క్రింది వ్యవసాయ ఉత్పత్తుల పై పన్ను విధించి వసూలు చేయవలెను.

| క్ర. సం. | సరుకుల వివరములు | తూకములేక కొలత లేక సంఖ్య | పన్నురేటు |
|---|---|---|---|
| 1. | పసుపు | 1 క్వింటాలుకు | 0-50 |
| 2. | చెరుకు గడలు | 1 క్వింటాలుకు | 0-50 |
| 3. | చెరుకు | 1 క్వింటాలుకు | 0-30 |
| 4. | మిరప | 1 క్వింటాలుకు | 1-00 |
| 5. | ఉల్లిగడ్డలు | 1 క్వింటాలుకు | 0-20 |
| 6. | జీడి మామిడి | 10 కిలోలకు | 0-25 |
| 7. | నెయ్యి | 10 కిలోలకు | 0-25 |
| 8. | అరటి ఆకులు | 100 ఆకులకు | 0-05 |
| 9. | అన్ని రకాలు పండ్లు | 100కు | 0-10 |
| 10. | కోడి గ్రుడ్లు | 100కు | 0-10 |
| 11. | ఇటుకలు, పెంకులు | 1,000 కు | 1-00 |
| 12. | గ్లాస్ బీడ్స్ | 450 | 0-50 |

**ప్రత్యేక కార్యక్రమము కొరకు వ్యవసాయ భూములపై పన్ను :**

**(G.o.ms. No.326 P.R&RDand Relief (Pts.III)dep. dated.05-03-1996)**

గ్రామపంచాయతీ వ్యవసాయ భూములపై పన్ను విధిస్తారు. ప్రత్యేక కార్యక్రమాలు అమలు కొరకు అనగా సాగునీటి కాలువలు, చెఱువుల మరమ్మత్తులు, సాగునీటి వనరుల అభివృద్ధి, గ్యాస్ ఆధారిత వీధి దీపాలు, రోడ్లు, వంతెనల నిర్మాణము, విద్యా, వైద్య, సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమయిన భవన నిర్మాణము, పంటల రక్షణ మొదలైన వాటిపై ప్రత్యేక పన్ను విధించి వసూలు చేయవచ్చును.

ప్రత్యేకమైన పన్ను విధింపు కొరకు ముందుగా పన్ను రేటు, ఏ కార్యక్రమము కొరకు వేయదలచుకున్నది, ఎంత కాలము విధించదలచుకున్నారో తెలుపుతూ, ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ సమావేశములో సగానికి తగ్గకుండా సభ్యులు ఆమోదించిన తీర్మానముతో దిగువ పేర్కొన్న వివరాలతో మండల ప్రజాపరిషత్ ద్వారా జిల్లా కలెక్టరు గారికి ప్రతిపాదనలు సమర్పించాలి.

1. ప్రతిపాదనతో పాటు గత మూడు సంవత్సరములకు సంబంధించిన వివిధ పద్దుల క్రింద ఆదాయ వ్యయముల పట్టిక
2. పన్ను విధించు సంవత్సరమునకు చెందిన బడ్జెటు అంచనాలు
3. ప్రత్యేక కార్యక్రమమునకు అవసరమగు మొత్తము మరియు పన్ను విధించుట ద్వార సమకూరు ఆదాయము
4. గ్రామసభలో ఆమోదించిన తీర్మానము
   - మండలపరిషత్ గ్రామపంచాయతీ పంపించిన ప్రతిపాదనలను పరిశీలించి, ప్రతిపాదనలను జిల్లా కలెక్టరు గారికి

పంపించవలెను.

- జిల్లా కలెక్టరు గారు అట్టి ప్రతిపాదనలు పరిశీలించి గ్రామపంచాయతీ చేపట్టబోవు ప్రత్యేక కార్యక్రమమునకు కావలసిన నిధులు సమకూరు విధంగా పన్నురేటు మొదటిరోజు నుంచి ఈ పన్ను అమలులోనికి వస్తుంది.
- గ్రామ రెవిన్యూ అధికారి వారి నుండి వ్యవసాయ భూముల వివరాలను సేకరించి పన్ను విధించి వసూలు చేయాలి.
- ప్రత్యేక పన్నుల ద్వారా సమకూరు ఆదాయమును ప్రత్యేక కార్యక్రమమునకు తప్ప ఇతరములకు ఖర్చు చేయరాదు.
- గ్రామపంచాయతీ ఇతర పన్నుల వసూలు నియమాలు ప్రత్యేక పన్నులకు కూడా వర్తించును.

**ఖాళీ స్థలాలపై పన్ను (3) :**

గ్రామపంచాయతీ పరిధిలో ఖాళీ స్థలాలపై భూమి యొక్క వార్షిక యొక్క అద్దె విలువపై ఒక రూపాయికి (0-02) రెండు పైసల చొప్పున భూమి సెస్సు గ్రామపంచాయతీ విధించి వసూలు చేయవచ్చును. (ఖాళీ స్థలము అనగా భవనమునకు చుట్టు ప్రక్కల గల స్థలము మినహాయించి) ఈ పన్ను విధించబోయే ముందు భూముల వార్షిక అద్దె విలువను నిర్ణయించాలి.

**సీనియరేజ రుసుముపై డ్యూటి :(4)**

గ్రామపంచాయతీ పరిధిలో గల క్వారీల నుండి తీసుకుపోతున్న ఖనిజాలు, మైనర్ ఖనిజాలు కాని ఇతర ఖనిజాలపై ప్రభుత్వము విధించు సీనరేజి రుసుము పై ప్రభుత్వ ముందస్తు అనుమతితో, పంచాయతీ సర్‌చార్జీ రుసుము విధించి వసూలు చేయవచ్చును. అయితే ఈ విభాగం క్రింద నియమాలు జారీకాలేదు.

**లెసెన్సు రుసుము నియమాలు :**

గ్రామపంచాయతీ పన్నులే కాకుండా లైసెన్సు రుసుములు, సుంకాలు విధించి వసూలు చేసే అధికారము ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము 1994 లోని సెక్షన్ 104,105, మరియు 120 ద్వారా కల్పించబడినది.

సెక్షన్ 104 ప్రకారము పబ్లిక్ మార్కెట్ లైసెన్సు జారీ చేసినపుడు, లైసెన్సు సంవత్సర రుసుము అట్టి వ్యాపారము ద్వారా వచ్చిన సంవత్సర ఆదాయములో 15% కంటే మించకుండా విధించవచ్చును. (సెక్షను 106)

సెక్షన్ 119 ప్రకారము గ్రామపంచాయతీ పరిధిలోని ఏ ప్రదేశమునైనను లైసెన్సు లేకుండా ఈ క్రింది వివరించిన వాటి కొరకు, వినియోగించరాదని గ్రామపంచాయతీ ప్రకటించవచ్చును. అట్టి ప్రకటన, ప్రకటించిన తేది నుండి 60 రోజుల తరువాత అమలులోనికి వచ్చును.

- వరి ధాన్యమును గాని, కర్పూరమును వేడి చేయుట
- గంధకమును మరగించుట
- చర్మములను, రక్తమును, ఎముకలను, చేపలను నిలువ చేయుట
- చర్మము శుద్ధి చేయుట
- చేప నూనె తయారు చేయుట
- సబ్బులు తయారీ చేయుట
- కృత్రిమ ఎరువుల, పంచాదార, బెల్లము, సగ్గు బియ్యము తయారు చేయుట
- పేలుడు పదార్థాలు తయారీచేయుట
- హోటళ్లును, లాడ్జిలను, టీ, కాఫీ, భోజనాలయము
- ఐస్‌క్రీము తయారుచేయుట
- బీరు, సారా, ఇతర ఆల్కహాల్‌తో కూడిన పదార్థాల తయారీ
- పిండిని, పిండి పదార్థాలు తయారుచేయుట
- కట్టె, తడకలు, గడ్డి, బొగ్గు, ఇంధనము, నార, నూనెలు నిలువ ఉంచుట లేక అమ్ముట
- ధాన్యాలు నిలువ చేయుట లేక అమ్ముట
- ఇటుకలు, పెంకులు (గూన) తయారుచేయుట
- ప్రత్తిని లేక దూదిని నిలువ చేయుట లేక అమ్ముట
- దుర్వాసన వచ్చు పదార్థాలు తయారీచేయుట
- కర్మాగారాలలో యంత్ర పరికరాలను వాడుట
- మానవ మనుగడకు హానికరమైనవి తయారీచేయుట
- సెల్‌ఫోన్ టవర్స్ నిర్మాణము
- ఇంకా ఏదేని హానికరమని గ్రామపంచాయతీ భావించినవి.

## టెలి కమ్యూనికేషన్ టవర్లు

(జి. ఓ.యం. ఎస్.నెం.334, పి.ఆర్.&ఆర్.డి(పి.టి.ఎస్-4, తేదీ.9.10.2012)

టెలికమ్యునికేషన్ టవర్లు మరియు వాటి అనుబంధ నిర్మాణాల ఏర్పాటుకు ముందుగా దరాఖాస్తుదారుడు గ్రామ పంచాయతీ నుండి ఆమోదం తీసుకోవాలి.

సంబంధిత సాంకేతిక సంస్థల నుండి టవర్ స్థిరత్వము గురించి సర్టిఫికెట్‌ను పొంది దరఖాస్తుకు ఈ సర్టిఫికెట్ జతపరచి గ్రామ పంచాయితీకి సమర్పించాలి వీటితో పాటు క్రింది నిబంధనలను సంతృప్తిపరచాలి.

**సెల్ టవర్ ఏర్పాటుకు గ్రామపంచాయతీ నుండి లైసెన్స్ పొందుటకు పాటించవలసిన ప్రాథమిక విధి విధానాలు:**

- గ్రామ పంచాయతీ ఆమోదం కొరకు దరఖాస్తు చేసుకోవాలి ఈ దరఖాస్తుతో పాటు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఆమోదపు ఉత్తర్వులను జతపరచాలి.
- దరాఖాస్తుదారు అగ్ని ప్రమాదాల భద్రతకు మరియు వెలుతురుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

- దరాఖాస్తుదారు సెల్‌టవర్ ఏర్పాటు చేస్తున్న భవనం మరియు అక్కడి ప్రజా భద్రతకు న్యాయపరమైన బాధ్యతలకు అంగీకరిస్తున్నట్లు వ్రాత పూర్వక అంగీకారం సమర్పించాలి.
- ఏ భవనంపై సెల్ టవర్ ఏర్పాటుకు ప్లాన్ చేస్తున్నారో ఆ భవనం యజమాని మరియు ప్రక్క భవనం యజమానుల నుండి నిరంభ్యంతర సర్టిఫికెట్‌లను (యన్.ఓ.సి.) తీసుకొని సమర్పించాలి.

**లైసెన్స్ జారీ నిబంధనలు :**

- ఇ. ఎమ్. ఎఫ్ రేడియేషన్ మీద నియమించిన మంత్రివర్గ ఉపసంఘం తన నివేదికలో మొబైల్ టవర్స్‌ను జనవాసం ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, పాఠశాలలు, ఆట మైదానాలు, ఆసుపత్రులు మొదలైన చోట్ల ఏర్పాటు చేయరాదని సిఫారుసు చేసింది.
- మొబైల్ టవర్స్ ఏర్పాటు చేయడానికి టెలికామ్ కంపెనీలు సమర్పించిన దరఖాస్తులను గ్రామ పంచాయతీ రెండు దశలలో పరిశీలిస్తుంది.
- మొదటి దశలో ఏ టెలికామ్ కంపెనీ అయితే స్థానిక నిబంధనలను పాటిస్తుందో ఆ కంపెనీకి ప్రాథమిక లైసెన్సు అంటే 'తాత్కాలిక అనుమతి' ను జారీ చేస్తుంది.
- ఏ టెలికామ్‌కు కంపెనీ కూడా, ప్రభుత్వ స్థలాలను కాని, గ్రామపంచాయతీ ఆస్తులు కాని లీజుకు తీసుకోకుండా ఉపయోగించరాదు. (ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 215 తేది: 25-06-2001)

సి) ఏ కంపెనీ అయితే చట్టములోని ప్రతి విషయములో స్థానిక నిబంధనలు పాటించినదో అలాంటి కంపెనీకి గ్రామ పంచాయితీ తాత్కాలిక అనుమతిని సెల్‌టవర్స్ ఏర్పాటుకు మరియు దానికి సంబంధించిన నిర్మాణాలకు ఇస్తుంది.

డి) గ్రామపంచాయతీ సెల్‌టవర్స్ ఏర్పాటుకై ప్రతి కంపెనీ నుండి దరాఖాస్తు రుసుము రూ.1000/- వసూలు చేసి తాత్కాలిక అనుమతిని ఇస్తుంది.

ఇ) టవర్ ఏర్పాటుకు తరువాత అర్హతగల స్ట్రక్చరులో ఇంజనీరుచే నిర్ధారించబడిన సర్టిఫికేటు గ్రామపంచాయతీకి సమర్పించాలి.

గ్రామ పంచాయితీ విధించే ట్రాన్స్‌లేషన్ చార్జీలు + లైసెన్స్ రెన్యువల్ ఫీజులు ఈ క్రింది విధంగా ఉంటాయి.

గ్రామ పంచాయితీ విధించే ఇన్‌స్టాలేషన్ మరియు లైసెన్స్ రెన్యువల్ ఫీజుతో ఆపటుల భూమి లేక భవన యజమాని లీజు అద్దె చెల్లంచవలసి ఉంటుంది.

- లైసెన్స్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసే ప్రతి కంపెనీ తప్పనిసరిగా అర్హత గల స్ట్రక్చర్‌లో ఇంజనీర్ జారీచేసిన సర్టిఫికేట్ గ్రామ పంచాయతీకి సమర్పించాలి.
- గ్రామపంచాయతీ రెన్యువల్ దరఖాస్తుకు 30 రోజులలోపు అనుమతి ఇవ్వకున్నా లేక తోసిపుచ్చినా సదరు టెలికామ్ కంపెనీ గ్రామపంచాయతీ కమిటీకి మొదటగా అప్పీలు చేసుకోవాలి.
- గ్రామపంచాయతీ కమిటీ యొక్క నిర్ణయమును రెండవసారిగా కమీషనర్‌కు అప్పీలు చేసుకోవాలి.
- మూడవసారిగా కమీషన్ యొక్క నిర్ణయమును టెలివిజన్ పిటీషన్ పేరుతో ప్రభుత్వానికి అప్పీలు చేసుకోవాలి.
- ప్రజలకు మరియు జంతువులకు ఎలాంటి హాని జరగకుండా నష్టపరిహారము లేక ఇన్సూరెన్స్ ప్రీమియంతో టెలికామ్ కంపెనీ గ్రామపంచాయతీకి అండర్‌టేకింగ్ సమర్పించాలి.

**5. ఏ విషయమైనా క్రమబద్ధీకరణ**

ఈ నిబంధనలు నుంచి తలెత్తే ఏ విషయమునకు సంబంధించినది అయినా ప్రభుత్వానిదే అంతిమ అధికారం.

చట్టములోని 120 పరిచ్ఛేదము ప్రకారము ఏర్పాటు చేసిన పరిశ్రమలకు, స్థాపిత అశ్వ శక్తి పై ఆధారపడి లైసెన్సు రుసుము ఈ క్రింద వివరించిన ప్రకారము ప్రతి మూడు సంవత్సరములకు ఒక పర్యాయము వసూలు చేయవలెను. **(G.O.Ms. No.326 P.R&RDand Relief (Pts.III)dep. dated.10-01-1996)**

| సంఖ్య | స్థాపిత మోటారు యొక్క అశ్వ శక్తి | మూడు సం.లకు గరిష్ట లైసెన్సు రుసుము |
|---|---|---|
| 1. | గృహావసరాలకు అశ్వ శక్తితో నిమిత్తము లేకుండ | రూ. 25-00 |
| 2. | సినిమా హాళ్లకు, పరిశ్రమలకు నియంత్రికలు ఏర్పాటుకు | రూ. 100-00 |
| 3. | ఇతర స్థాపితాలకు ఒక అశ్వశక్తికి మించకుండ | రూ. 100-00 |
| 4. | ఒక అశ్వశక్తి నుండి 5 అశ్వశక్తి వరకు | రూ. 200-00 |
| 5. | 5 అశ్వశక్తి నుండి10 అశ్వశక్తి వరకు | రూ. 500-00 |
| 6. | 10 అశ్వశక్తి నుండి 25 అశ్వశక్తి వరకు | రూ. 2,000-00 |
| 7. | 25 అశ్వశక్తి నుండి 50 అశ్వశక్తి వరకు | రూ. 3,000-00 |
| 8. | 50 అశ్వశక్తి నుండి 100 అశ్వశక్తి వరకు | రూ. 5,000-00 |
| 9. | 100 అశ్వ శక్తికి మించిన యెడల | రూ. 7,000-00 |

**సంక్రమిత ఆదాయాలు :**

గ్రామపంచాయతీ స్వతహాగా పన్ను విధించి వసూలు చేయకున్నను ప్రభుత్వములోని ఇతర శాఖల యంత్రాంగము వసూలు చేసి గ్రామపంచాయతీ ఖాతాలో జమచేయబడు ఇతర పన్నులు, రుసుములు సుంకాలు కూడా ఉన్నాయి. అవి సక్రమముగా పంచాయతీ నిధులకు జమ అవుతున్నదీ లేనిదీ తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులైన సర్పంచు మరియు వార్డు సభ్యులపైన ఉన్నది. కావున వాటి వివరాలు వాటిలో ఎంత శాతము పంచాయతీ నిధులకు జమకావలసియున్నది అనే వివరాలు పొందుపరచడమైనది.

**స్టాంపు డ్యూటీపై సర్ ఛార్జీ:**

గ్రామపంచాయతీ పరిధిలో ఆస్తుల బదిలీల పై రిజిస్ట్రేషను శాఖ వారు, ఆస్తుల మార్కెటు విలువపూ 4% కంటే ఎక్కువ గాకుండ వసూలు చేయు స్టాంపు డ్యూటీ విధించిన పై 1.5% సర్‌చార్జ్ ను పంచాయతీలకు ప్రతి మూడు మాసములకు ఒకసారి జమచేస్తారు. (జి.ఓ.యం.ఎస్. నెం.226, పి.ఆర్&ఆర్.డి. (పి.టి.ఎస్-1). తేదీ:06.04.2013)

ఈ మొత్తం గ్రామ పంచాయతీ, మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్తులను 3:1:1 నిష్పత్తిలో సంబంధిత సబ్ రిజిస్ట్రార్ వారు ప్రతి మూడు నెలలకొకసారి బదిలీ చేస్తారు.

**సీనరేజ్ రుసుం:**

ఆంధ్రప్రదేశ్ మైనర్ మినరల్ కన్‌సెషన్ రూల్స్, 1966 ననుసరించి లఘు ఖనిజములపై సీనరేజ్ రుసుం మరియు సెస్సు వసూలు చేస్తారు. జి.ఓ. నెం. 255 ప.రా. తేదీ. 2.8.2001 ప్రకారం, ఈ వసూలు చేసిన మొత్తాన్ని గ్రామపంచాయితీ, మండల ప్రజాపరిషత్తు మరియు జిల్లా ప్రజాపరిషత్తు మధ్య 25:50:25 నిష్పత్తిలో కేటాయిస్తారు.

ఇసుక వేలం ద్వారా వచ్చు సీనరేజిని కూడా పై నిష్పత్తిలో జిల్లా ప్రజాపరిషత్ కేటాయిస్తుంది. ఇసుక వేలం వేయతగ్గ ప్రదేశములను ప్రభుత్వ నూతన విధానం పై భూ ఖనిజ శాఖ వేలాలు నిర్వహిస్తుంది. ఏ గ్రామపంచాయతీ పరిధి నుంచి ఇసుక వేలం ద్వారా సీనరేజి రుసుం వసూలు చేయబడుతుందో ఆ గ్రామపంచాయతీ/మండల పరిషత్‌కు మాత్రమే వాటా కేటాయించబడుతుంది.

**వినోదపు పన్ను :**

ఆంధ్రప్రదేశ్ వినోద పన్ను చట్టం 1939 ప్రకారం మొత్తం వసూలులో 10 శాతము శాఖాపరమైన ఖర్చులకు మినహాయించుకొని మిగతా 90 శాతం వాణిజ్య పన్నుల శాఖ వారు గ్రామపంచాయతీ మరియు మండల ప్రజాపరిషత్‌లకు 60:40 నిష్పత్తిలో ప్రతి మూడు నెలలకొకసారి కేటాయిస్తారు.

**నీటి తీరువా పన్ను :**

రెవెన్యూ శాఖ వారు వసూలు చేయుచున్న నీటి తీరువా పన్ను ఎకరా ఒక్కంటికి రూ.200 లలో రూ.10 రూపాయలు గ్రామపంచాయతీ నిధికి జమచేయవలసినదిగా ప్రభుత్వము జి.వో.యం.యస్.నెం.115 (రెవెన్యూ. భూరికార్డుల.3) శాఖ తేది. 13-02-2001 ద్వారా ఆదేశాలు జారీ చేసింది.

**షెడ్యూల్డు ప్రాంతాలలో నీటి తీరువా పన్ను :**

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ షెడ్యూల్డు ప్రాంతాల విస్తరణ చట్టము నియమాల ప్రకారము షెడ్యూల్డు ప్రాంతాలలోని చిన్న నీటి వనరులను పూర్తిగా పంచాయతీరాజ్ సంస్థలైన గ్రామపంచాయతీలు, మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్‌లకు చెందుతాయి. కాబట్టి ఆ ప్రాంతములలో నీటి తీరువా పన్ను ఎంత వసూలు చేయాలనేది నిర్ణయించు, వసూలు చేయు మరియు ఆ పన్ను ద్వారా వచ్చిన ఆదాయమును వినియోగించు అధికారము గ్రామసభకు కలదు మరియు నీటి వినియోగదారుల సంఘాలను నీటి తీరువా పన్ను ఎంత ఇవ్వాలనేది నీటి వినియోగ సంఘాలు మరియు గ్రామసభ మధ్య పరస్పర అవగాహన కుదుర్చుకోవచ్చును.

**మెజిస్ట్రీరియల్ ఫైన్స్ (న్యాయమూర్తులు విధించిన అపరాధ రుసుములో వాటా) :**

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము 1994లోని సెక్షను 74 లోని ఉప నియమము 2(19) ప్రకారము గ్రామపంచాయతీ పరిధిలో జరుగు అపరాధములకు న్యాయమూర్తి గారు విధించు అపరాధ రుసుములో 10% సమానమైన మొత్తము గ్రామపంచాయతీ నిధులకు జమచేయబడతాయి.

**తలసరి గ్రాంటు :**

గ్రామపంచాయతీ జనాభాను అనుసరించి మనిషి ఒక్కంటికి రూ. 4/- చొప్పున ప్రభుత్వము తలసరి గ్రాంటును పంచాయతీ ఖాతాకు జమచేస్తుంది.

**రాష్ట్ర ఆర్థిక సంఘము నిధులు :**

రాష్ట్ర ఆర్థిక సంఘము సిఫారసులకు అనుగుణంగా ఈ నిధుల నేరుగా గ్రామపంచాయతీ ఖాతాకు జమచేయబడతాయి.

**కేంద్ర ఆర్థిక సంఘము నిధులు :**

గ్రామపంచాయతీలకు జనాభా ప్రాతిపదికన కేంద్ర ఆర్థిక సంఘము సిఫారసులకు అనుగుణంగా ఈ నిధులు నేరుగా గ్రామపంచాయతీ ఖాతాకు జమచేయబడతాయి.

**జాతీయ ఆరోగ్య మిషను గ్రాంటు :**

జాతీయ ఆరోగ్య మిషను క్రింద పంచాయతీలో ఆరోగ్య పరిరక్షణ చేయటకుగాను ప్రస్తుతము ప్రతి సంవత్సరము రూ.10,000-00 విడుదల చేస్తున్నది.

**వృత్తిపన్ను గ్రాంటు :**

గ్రామపంచాయతీ పరిధిలో పనిచేయుచున్న ఉద్యోగుల నుండి మరియు వ్యాపార సంస్థల నుండి వాణిజ్య పన్నులశాఖ వారు వసూలు చేసిన వృత్తి పన్నును ప్రభుత్వము పంచాయతీలకు నేరుగా జమా చేస్తుంది.

**IV.** గ్రామ పంచాయతీ తీసుకొను విరాళాలు, కోరబడని ధరావత్తులు మరియు ఎన్నికల సమయంలో ధరావత్తుగా చెల్లించిన మొత్తము, ఓడిన అభ్యర్థికి నిర్ణీత ఓట్లు రాకుంటె జప్తుచేయబడి గ్రామపంచాయతీకి జమచేస్తారు. అట్టి ఎన్నికల ధరావత్తు రొక్కము కూడ గ్రామపంచాయతీ సాధారణ నిధి క్రిందకు వస్తుంది.



# పంచాయతీలు, మునిసిపాలిటీల సామర్థ్యాలు

ప్రణాళికల తయారీ అమలులో పంచాయతీలు, మునిసిపాలిటీల సామర్థ్యాల పెంపుదల అన్నది వెనుకబడిన ప్రాంతల అభివృద్ధి నిధి పథకంలో ముఖ్యమైన అంశం. ఈ సంస్థల సామర్థ్యాల పెంపుదల ను సాధ్యమయినంత తక్కువ సమయంలో చేయటానికి ఈ దశలో గుర్తించదగిన ప్రగతి సాధించటానికి జాతీయ శిక్షణా నిర్మాణ ఫ్రేమ్ పరిధిను అనుసరించి ఒక టెంప్లేట్‌ను తయారు చేసుకొనవలెను. ఈ విధమైన ఫ్రేమ్ వర్క్‌ను తయారు చేసుకొనటానికి గ్రామీణ ప్రాంతాలలోని సంస్థ సామర్థ్యాలను పెంపొందించటానికి అవకాశం కలదు.

### శిక్షణా కార్యక్రమానికి అవసరమైన నిధుల సమీకరణ

బి.ఆర్.జి.ఎఫ్. పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయటానికి పథకం నుంచి లబ్ధిపొందే అందరూ భాగస్వాముల సామర్థ్యాలను సుస్థిరమైన ప్రాతిపదికన పెంపుదల చేయవలసి ఉన్నది. ఇందుకు గాను ప్రత్యేకంగా బి.ఆర్.జి.ఎఫ్. పథకంలో రూ. 250 కోట్లు కేటాయించటమైనది. ఇందులో ప్రతి బి.ఆర్.జి.ఎఫ్. జిల్లాకు రూ. 1 కోటి విడుదల చేయబడుతుంది. ఇంతేగాక అవసరమైతే ఈ పథకంలో అభివృద్ధి నిధి క్రింద కేటాయించిన నిధుల నుండి కూడా సామర్థ్యాల పెంపుదల కోసం వినియోగించుకోవచ్చును.

సామర్థ్యాల పెంపుదలలోనికి తీసుకొనవలసిన వివిధ అంశాలు మరియు బి.ఆర్.జి.ఎఫ్ నిధుల అందబాటు వివరాలు పట్టిక-1 లో వివరించటమైనది.

### గ్రామ పంచాయతీ స్థాయిలో సుశిక్షితులైన సామాజిక కార్యకర్తలను అందుబాటులో ఉంచుట

గ్రామ పంచాయతీలో సుశిక్షితులైన సామాజిక కార్యకర్తలను అందుబాటులో ఉంచటం ద్వారా సమాజం సామర్థ్యాలను పెంపుదల చేయటమన్నది బి.ఆర్.జి.ఎఫ్ యొక్క విశేషమైన లక్ష్యాలలో ఒకటి.

ఈ క్రింద సూచించిన విధంగా పంచాయతీలు తగు సామాజిక కార్యకర్తలను తయారు చేసుకొనవచ్చును.

#### ఎ. వ్యవసాయ విస్తరణ కోసం సుశిక్షితులైన సామాజిక కార్యకర్తలు

వ్యవసాయం, నీటి యాజమాన్యం పశు సంవర్ధన, పోస్ట్ హార్వెస్టు మేనేజ్‌మెంటు, అగ్రి బిజినెస్ తదితర అంశాలపై విషయ నైపుణ్యం గల్గిన వారిని సామాజిక కార్యకర్తలుగా తీసుకొని సంబంధిత సామాజిక వర్గాలకు సేవలు అందచేయాలి. ఇట్టి వ్యక్తుల ఎంపికను పంచాయతీ రాజ్ సంస్థలు చేపట్టాలి.

#### బి. మహిళా సాధికారిత కోసం సామాజిక కార్యకర్తలు

గ్రామస్థాయిలో మహిళల యొక్క అక్షరాస్యతను పెంపుదల చేయటానికి మరియు సూక్ష్మ ఋణాలకు సంబంధించిన కార్యకలాపాలు నిర్వర్తించటానికి ఈ సామాజిక కార్యకర్త ముఖ్య బాధ్యతలు. ఇటువంటి కార్యకర్తలను ఎన్నిక కాబడిన మహిళా ప్రజా ప్రతినిధుల నుంచి కూడా తీసుకొనవచ్చు.

గ్రామంలో అసంఘటితంగా ఉన్న మహిళలను సమీకరించి వారిని స్వయం సహాయక సంఘాలుగా ఏర్పరచి మరియు గ్రామంలోని నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి వీరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దటానికి స్వచ్ఛంద కార్యకర్తలను ఏర్పాటు చేయటం వంటి పనులను ఈ మహిళా సాధికారిక కోసం ఉద్దేశించిన సామాజిక కార్యకర్తలు చేయాలి.

అక్షరాస్యతపై ప్రభుత్వం తయారు చేసిన 4 ప్రైమర్లకు తోడు మహిళా సాధికారత మరియు హక్కులపై 4వ ప్రైమర్లను తయారు చేయాలి. అక్షరాస్యతా కార్యక్రమంలో పాల్గొనే మహిళలందరూ స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి పొదుపు చేసుకుంటూ, బ్యాంకుల నుండి సూక్ష్మ ఋణాలు పొందటానికి సిద్ధం కావాలి. సంవత్సరాంతమున మహిళలలో అక్షరాస్యతా పురోగతికి ఒక పరీక్ష నిర్వహించి మూల్యాంకన చేసుకోవాలి. అక్షరాస్యతా కార్యక్రమంలో సహకరించిన స్వచ్ఛంద కార్యకర్తలకు రూ. 100కు తగ్గకుండా అక్షరాస్యత కోసం అందుబాటులో ఉన్న నిధుల నుండి చెల్లించాలి.

ఈ విధమైన ఉద్యమం వలన సమాజంలో మహిళా అక్షరాస్యత, మహిళా సాధికారత వృద్ధి చెందటంతో పాటు దేశంలో సుమారు 5 లక్షల స్వయం సహాయక సంఘాలు క్రొత్తగా ఏర్పడటానికి ఆస్కారం ఉంది.

## పట్టిక - 1

| వ. సం. | సామర్థ్యాల పెంపుదల చేయవల్సిన అంశం | ఉప అంశాలు | నిధుల వనరులు |
|---|---|---|---|
| ఎ. | ప్రణాళిలు తయారు చేయటానికి మరియు అమలు చేయటానికి సరిపడే సిబ్బందిని పంచాయతీలలో నియమించాలి | గ్రామ పంచాయతీలలో సిబ్బందిని పెంపుదల చేయవచ్చు. ఈ క్రింది నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీలలో మరియు మునిసిపాలిటీలలో సిబ్బంది పెంపుదల చేపట్టాలి. | అభివృద్ధినిధిలో 5% నిధుల ఇయర్ మార్కు చేయాలి. |
| | | ఎ) ప్రస్తుతం గ్రామ పంచాయతీ/మునిసిపాలిటీలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు చెల్లించటానికి ఈ సొమ్మును వినియోగించరాదు.<br>బి) ఎక్కడయితే కొరత ఉన్నదో అక్కడ తగు సిబ్బందిని నియమించుకొనటానికి ఉపయోగించుకోవాలి.<br>సి) రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా గ్రామ పంచాయతీలు/ మునిసిపాలిటీలు సిబ్బంది నియామకం చేపట్టాలి.<br>డి) కేంద్ర/ రాష్ట్ర ఆర్థిక సంస్థల నుండి గానీ లేదా సొంత ఆదాయ వనరుల నుంచి వచ్చే ఆదాయం ద్వారా సదరు సిబ్బంది జీతాలు క్రమంగా పంచాయతీలు భరించాలి. | |
| బి. | పంచాయతీరాజ్ సంస్థలు గ్రామ సభను నిర్వహించటానికి వికేంద్రీకృత ప్రణాళికలు తయారు చేయటంలో సాంకేతిక సహకారం పొందటానికి లేదా ఔట్ సోర్సింగ్ చేయటానికి అవకాశం. | ఎ) మండల స్థాయి లేదా పంచాయతీ స్థాయిలో అవసరమయితే విస్తరణ కేంద్రాలు లేదా రిసోర్స్ కేంద్రాలు నెలకొల్పి తగు సిబ్బందని లేదా వృత్తి నిపుణులను సమీకరించి పంచాయతీలకు / మునిసిపాలిటీలకు సహకరించటం | రూ. 250 కోట్ల సామర్థ్యాల పెంపుదల నిధుల నుండి |
| సి. | కార్యాలయ నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు కల్పన, అవసరమైన చోట కార్యాలయ భవన నిర్మాణం, కార్యాలయానికి రహదారి ఏర్పాట్లు, టెలిఫోను, కరెంటు, ఈ-కనెక్టివిటీ సదుపాయాలు కల్పించటం | 30 శాతం ఇతర నిధుల జోడింపులో పంచాయతీ కార్యకలాపాలు నిర్వహించటానికి అందచేయటం<br>గ్రామ పంచాయతీలలో కంప్యూటర్లు ఏర్పాటు<br>బ్రాడ్ బ్యాండు కనెక్టివిటీ కోసం అవసరమైన పరికరాలు అందచేయటం<br>అన్ని పంచాయతీలకు టెలిఫోను సౌకర్యం కల్పించటం. | అభివృద్ధి నిధుల వినియోగం<br>రూ. 250 కోట్లు సామర్థ్యాల పెంపుదల నిధుల నుండి<br>టెలికమ్యూనిషన్సు శాఖ ద్వారా అవసరమైన పంచాయతీలకు టెలిఫోను సౌకర్యం కల్పించటానికి ప్రయత్నం చేయటం. |
| డి. | అవసరమైన మేరకు శిక్షణ ఏర్పాటు చేయటం | నేషనల్ కేపబిలిటీ బిల్డింగ్ ఫ్రేమ్‌వర్క్‌లో సూచించిన విధంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటం<br>హెల్ప్‌లైన్ ఏర్పాటు, నిర్వహణ, హెల్ప్‌లైన్ నిర్వహణకు రాష్ట్రంలో / జిల్లాలో ప్రస్తుత నిర్వహణలో ఉన్న ఏదేని సర్వీసు ప్రొవైడరును టెండరు ప్రక్రియ ద్వారా పారదర్శకముగా ఎంపిక చేసికొనుట | రూ. 250 కోట్ల సామర్థ్యాల పెంపుదల నిధుల నుండి |
| ఇ. | వెనుకబాటుతనానికి గల కారణాల అన్వేషణకు సర్వేలు నిర్వహించటం మరియు బేస్‌లైను డాటా బ్యాంకు అభివృద్ధి పరచటం. | నేషనల్ పంచాయతీ పోర్టల్‌లో పంచాయతీల సమాచారాన్ని ఉంచుటం మరియు ప్రతీ పంచాయతీలో సమాచారం అందుబాటులో ఉంచుట | |
| | | ఎన్.ఐ.సి./ భారత అంతరిక్ష శాఖల సమాచారాన్ని వినియోగించుకొని స్థానిక ప్రణాళికల తయారీ కోసం భౌగోళిక సమాచార వ్యవస్థ (జి.ఐ.ఎస్) తయారు చేయటం. | |
| ఎఫ్. | అకౌంటింగు మరియు ఆడిటింగు వ్యవస్థను నిర్వహించటానికి చర్యలు | | |
| జి. | పంచాయతీలకు మరియు జిల్లా ప్రణాళికా కమిటీలకు సహాయకారిగా ఉండటానికి, జిల్లా ప్రణాళికలను క్రోడీకరించటం. | | |

### సి. సుశిక్షితులైన బేర్‌ఫుట్ ఇంజనీర్లు

గ్రామ పంచాయతీ పరిధిలో చేతి పంపు మరమ్మతులు, వ్యవసాయ విద్యుత్ మోటారు మరమ్మత్తులు వంటి చిన్న చిన్న ఇంజనీరింగ్ పనులు / మరమ్మత్తులు చేయటంలో కనీసం ఒక్కరికైనా శిక్షణ ఇచ్చి అందుబాటులో ఉంచుకొనవచ్చును.

### డి. ప్రణాళికలు తయారు చేయటానికి నిష్ణాతుల సహాయం

బి.ఆర్.జి.ఎఫ్. పథకంలో ఉద్దేశించిన విధంగా స్థానిక సంస్థలు అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసిన అమలు చేయటానికి అవసరమైన వృత్తిపరమైన సహాయం అందచేసి మొదటి రెండు సంవత్సరాలలో చేనేత (హ్యాండ్‌లూమ్), హస్తకళలు (హ్యాండిక్రాఫ్ట్స్) మొదలైన గ్రామీణ పారిశ్రామిక రంగాలలో రూరల్ బిజినెస్ హబ్స్ ఏర్పాటు చేసిన ఆయా రంగాలలోని నిష్ణాతుల సేవలను పంచాయతీ రాజ్ సంస్థలకు అందుబాటులో ఉంచుకొనవచ్చు. ఈ ప్రక్రియ ద్వారా ప్రస్తుతం అందుబాటులో ఉన్న వృత్తిపరమైన డిజైనింగు నిపుణతను ఉపయోగించుకొనటానికి వీలు కలుగును.

### ఎంపిక చేసిన సామాజిక కార్యకర్తలకు శిక్షణ

ఎంపిక చేయబడిన సామాజిక కార్యకర్తలకు శిక్షణ అందచేయటానికి బి.ఆర్.జి.ఎఫ్ నిధులను వినియోగించుకొనవచ్చు. శిక్షణకు సంబంధించిన మాడ్యూల్సును రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి చేసుకొని ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇంజనీర్లు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పశు సంవర్ధక శాఖ అధికారులు, కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్సులోని నిపుణుల నుండి శిక్షకులను తయారు చేసిన ఈ సామాజిక కార్యకర్తలకు శిక్షణను ఇవ్వాలి.

### శిక్షణ అందచేయటం

పట్టిక- 1లోని అంశం (డి) సూచించిన విధంగా సామర్థాల పెంపుదల కోసం ఉద్దేశించిన శిక్షణలో ముఖ్య అంశాలు.

ఎ. పంచాయతీ రాజ్ సంస్థల నుండి / మునిసిపాలిటీల నుండి ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధుల విజ్ఞానాన్ని పెంచి వారి విధులు నిర్వర్తించటంలో నైపుణ్యాలను పెంపుదల చేయటం.

బి. పంచాయతీ రాజ్ సంస్థలు / మునిసిపాలిటీలు మరింత సమర్థవంతంగా పనిచేయటానికి గాను సదరు సంస్థలలో పనిచేసే సిబ్బంది మరియు ఈ సంస్థలతో కలసి పనిచేసే ఇతర శాఖ సిబ్బందికి ఓరియంటేషన్ శిక్షన అందించటం.

సి. స్వయం సహాయక సంఘాలు మరియు ఇతర కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్లను పూర్తిస్థాయిలో భాగస్వాములను చేయుచూ, గ్రామసభ నిర్వహణను పటిష్టం చేయటం.







భారత ప్రభుత్వ పంచాయతీ రాజ్ శాఖ వారిచే తయారు చేయబడిన నేషనల్ కేపబిలిటీ బిల్డింగు ఫ్రేమ్ వర్క్‌లోని పరిమితులకు లోబడి ప్రతీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మరియు జిల్లా అవసరాల మేర శిక్షణా కార్యక్రమాలను రూపొందించుకోవాలి. ఈ శిక్షణా కార్యక్రమాలను నిధులను కేంద్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్‌శాఖ వారు తగు ఆర్థిక సహాయం చేస్తారు.

ప్రతీ రాష్ట్రం ఆ రాష్ట్రంలో రాబోయే 5 సంవత్సరాలలో చేపట్టబోయే సామర్థ్యాల శిక్షణా కార్యక్రమాల భవిష్యత్ ప్రణాళికలు తయారు చేసుకోవాలి. ఈ మేరకు శిక్షణా కార్యక్రమాలు ప్రణాళికా బద్ధంగా నిర్వహించటంలో రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించటానికి రాష్ట్ర స్థాయిలో 'ఎస్.ఐ.ఆర్.డి' లను నోడల్ ఏజన్సీలుగా గుర్తించాలి. రాష్ట్రస్థాయి భవిష్యత్ ప్రణాళికలు తయారు చేయటానికి అవసరమైన సాంకేతిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ శాఖ అందచేస్తుంది.

ఈ విధంగా తయారు చేసుకున్న ప్రణాళికలను రాష్ట్ర స్థాయిలో ప్రణాళికలు పర్యవేక్షణ మరియు అమలు చేయటానికి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఆమోదంతో అమలు చేయాలి. శిక్షణా వ్యయంలో కేపిటల్ మరియు రెవెన్యూ పద్దులు ఉండవచ్చు.

కేంద్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ శాఖ వారు శిక్షణా నిధులను ఈ క్రింది నిబంధలను అనుసరించి విడుదల చేస్తారు.

అ) రాష్ట్ర స్థాయిలో ప్రణాళికలు పర్యవేక్షణ మరియు అమలు చేయటానికి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ప్రణాళికలను తయారు చేసి పంపాలి.

ఆ) జిల్లా స్థాయిలో శిక్షణ కోసం కేటాయించిన నిధుల వివరాలు మరియు రాష్ట్ర స్థాయిలో శిక్షణ కోసం కేటాయించుకొను నిధుల వివరాలు సమర్పించాలి.

ఇ) 5 సంవత్సరాల భవిష్యత్ ప్రణాళికల నుండి తయారు చేసుకున్న ప్రస్తుత సంవత్సర అంశాల వారీ వార్షిక ప్రణాళిక జతపర్చాలి.

### శిక్షణ యొక్క ఫలితాల మూల్యాంకన, డాక్యుమెంటేషన్

కేంద్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ గుర్తించబడిన స్వతంత్ర సంస్థచే శిక్షణ యొక్క ఫలితాలను మూల్యాంకన చేయించాలి.

శిక్షణ నిరంతరంగా జరుగుచున్నప్పటికీ, 11వ పంచవర్ష ప్రణాళికలోని చివరి మూడు సంవత్సరాలు (2009-1012) ఫలితాల మూల్యాంకనకు శిక్షణ పర్యవేక్షణకు కేటాయించాలి.

## గ్రామాలు - ప్రజాస్వామ్యం!

గ్రామాలే దేశానికి
పట్టుకొమ్మలు
మన ప్రజాస్వామ్యానికి
మొదటి మెట్లు
స్థానిక సంస్థలే

స్వపరిపాలనా మార్గాలు
అధికార వికేంద్రీకరణకు ఆధారాలు
గ్రామ పంచాయితీలకు
గ్రామ సర్పంచులుంటారు
మండల సమితిలకు
అధ్యక్షులు ఎన్నికవుతారు

జిల్లా పరిషత్‌కు చైర్మన్లు
వీరందరినీ ఓట్లు ఉన్న మనమే
ఎన్నుకుంటాం
స్వపరిపాలనకు మార్గం వేస్తాం

రైతులు - వ్యవసాయ కూలీలు
కార్మికులు పేదలు బీదలు
ఎవరైనా పోటీ చెయ్యవచ్చు
ప్రజా నాయకులు కావచ్చు
అధికారాన్ని పంచుకోవచ్చు



**చొల్లేటి ప్రభాకర్,** ఐ.ఎ.ఎస్.
స్పెషల్ సెక్రటరీ & కమీషనర్
పంచాయతీరాజ్ శాఖ
తెలంగాణ ప్రభుత్వం

## బంగారు తెలంగాణ

కోటి ఆశల తెలంగాణ!
బంగారు తెలంగాణ !!
పిలుస్తుంది! కదలిరా!!
పిలుస్తుంది ! కదలిరా!!

పేదరిక నిర్మూలనకు
మనమంతా కలసి నడవాలి
పేదరికాన్ని నిర్మూలించాలి
తెలంగాణ పునర్ నిర్మించాలి
బంగారు తెలంగాణ సాధించాలి

గ్రామ గ్రామం తిరగాలి
ప్రజల ఆశల కొరకు మనం
కోటి ఆశలు సాధించు!
కదలాలి! మనమంతా
కదలాలి! మనమంతా!!

# ప్రియమైన స్నేహితులారా...



**మీరు ఎప్పుడూ వింటూ ఉంటారు పరిశుభ్రతకు దైవత్వం పక్కనే చోటు ఉంటుంది. కానీ మనం కార్యాచరణకు వచ్చేసరికి పరిస్థితులు అనుకున్న దానికి భిన్నంగా ఉంటాయి.**

అక్టోబరు 2వ తేదీన స్వచ్ఛభారత్ మిషన్‌ను ప్రారంభిస్తున్నాం. పరిశుభ్ర భారత్ నిర్మాణ కోసం మహోద్యమాన్ని మొదలు పెడుతున్నాం. పరిశుభ్రతకు మహాత్మాగాంధీ హృదయాంతరాలలో చోటుంది. ఈ నేపథ్యంలో 2019లో మహాత్ముడి 150వ జయంతికి మనం ఇచ్చే ఘన నివాళి పరిశుభ్ర భారతం కావాలి. దేశ స్వరాజ్యం కోసం మహాత్ముడు తన జీవితాన్ని అంకితం చేశాడు. ప్రస్తుతం మనం మాతృభూమి పరిశుభ్రత కోసం అంకితం కావాల్సిన తరుణం ఆసన్నమైంది.

మీరంతా సంవత్సరంలో 100 గంటలు (వారానికి రెండు గంటలు) పరిశుభ్రత కోసం కేటాయించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నా. మనం ఎట్టి పరిస్థితులలోనూ అపరిశుభ్ర భారతాన్ని ఆమోదించొద్దు. అక్టోబరు 2వ తేదీన నేను కూడా స్వయంగా చీపురు పట్టి ఈ మహత్కార్యంలో భాగస్వామినవుతాను.

మన ఇళ్ళు, కార్యాలయాలు, గ్రామాలు, నగరాలు, పరిసరాలను పరిశుభ్రం చేసే మహత్కార్యంలో మనస్ఫూర్తిగా భాగస్వాములు కావాల్సిందిగా దేశంలోని అన్ని రాజకీయ, మత పెద్దలు, మేయర్లు, సర్పంచులు, పారిశ్రామిక వేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నాను. 'స్వచ్ఛ్ భారత నిర్మాణం' అనే సమిష్టి తపనలో క్రియాశీలకంగా పాలుపంచుకోవాల్సిందిగా మరోమారు విజ్ఞప్తి చేస్తున్నాను.

మీ... నరేంద్రమోడీ

# బి.ఎన్.వి.లు నిస్వార్థంగా పని చేయాలి



**భారత నిర్మాణ్ వాలంటీర్లుగా నమోదు కాబడిన వారందరు నిస్వార్థతతో పని చేస్తూ గ్రామవసరాల దృష్ట్యా పనిచేసిన నాడు చాల వరకు గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమవుతాయని సిఎన్ఆర్ఎమ్ సెంటర్ హెడ్, హెచ్. కూర్మారావు అన్నారు. ఆయన 19/9/2014 న జరిగిన బిఎన్‌విల సమావేశంను ప్రారంభించి ప్రసంగించారు.**

మొట్టమొదటిసారిగా తెలంగాణ జిల్లాల నుండి వచ్చిన బిన్‌విలను గూర్చి ప్రసావిస్తూ బిన్ఎన్‌విలు తాము అనుకొంటే ఎదైనా చేయగలరని అన్నారు. కలిసికట్టుగా పనిచేస్తూ, గ్రామంలో నున్న సమస్యలకై త్రాగునీరు, పారిశుద్ధ్యం విద్యా, అంగన్‌వాడీలు మొదలగు వాటిని పర్యావేక్షిస్తూ గ్రామాభ్యుదయానికి పాటుపడాలన్నారు. ఒంటరిగా పనిచేస్తే కొన్నింటినే సాధించగలం కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలను అధికమించవచ్చుని చెప్పారు.

అపార్డు సలహాదారులు జయపాల్‌రెడ్డి, మాట్లాడుతూ బిఎన్‌విలు నిష్టతో పనిచేసి ప్రభుత్వాని తోడ్పాటునందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో అపార్డ్ జాయింట్ డైరెక్టర్ శ్రీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆహార దినోత్సవం యొక్క అధికారిక లక్ష్యం ప్రపంచ ప్రజల ఆకలి, ఆరోగ్య సమస్యలను గుర్తించి వారికి అవగాహన కలిగించి పోషకాహారలోపం మరియు పేదరికానికి వ్యతిరేకంగా పోరాటం చేయడానికై సంఘీభావాన్ని బలోపేతం చేయడంతో పాటు ఆకలి బాధలను అంతమొందింపజేయటం 'మిలినీయం డెవలప్‌మెంట్ గోల్స్' మొదటి ప్రాధాన్యత. 2015 వ సంవత్సరానికి ప్రపంచంలో ఆకలితో ఉన్నవారి సంఖ్యను సగానికి సగం తగ్గించడానికి అంచనాలు వేశారు.



# అందరం కలిసి ప్రపంచంలో ఉన్న ఆకలిని అంతమొందిద్దాం

## 16 అక్టోబరు - ప్రపంచ ఆహార దినోత్సవం

దీని గూర్చి 'ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్' (ఎఫ్.ఎ.ఓ) 1979 లో ఐక్యరాజ్యసమితి సభ్యుల తీర్మానాల ఫలితంగా 1981 నుండి ప్రపంచ ఆహార దినోత్సవం జరుపుకుంటున్నాం.

1997 నుండి ఆహారభద్రత సమస్యలను పరిష్కరించడానికి తగిన వనరులను సమకూర్చడంలో జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థలను ఒక కొలిక్కి తెచ్చే ప్రయత్నమే 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం.'

ప్రపంచంలో 850 మిలియన్ల కంటే ఎక్కువ మంది ప్రజలు ఆకలితో బాధపడుతున్నారు. అందులో 200 మిలియన్ల మంది భారతీయులు ఉన్నారు. ప్రతి సంవత్సరం 40 మిలియన్ల మంది ప్రజలు పోషకాహార లోపానికి సంబంధించిన వ్యాధులతో మరియు ఆకలితో చనిపోతున్నారని అంచనా. అందులో అనేక మంది పిల్లలు ఉన్నారు. ప్రశాంతమైన



ఆరోగ్యకరమైన జీవితం కొనసాగాలంటే ఆకలిని అంతమొందించడమే ప్రధానమైన లక్ష్యం కావాలి.

1981 నుండి ప్రపంచ ఆహార దినమున ప్రతి సంవత్సరం ఒక నేపథ్యాన్ని ఎన్నుకొని దానిపై దృష్టి కేంద్రికరిస్తుంది. ఈ నేపథ్యం ఎక్కువగా వ్యవసాయ, విద్య, ఆరోగ్య రంగాలపై ఉంటుంది.

ప్రపంచ ఆహార దినోత్సవము 2014 యొక్క ఉద్దేశ్యము :కుటుంబ వ్యవసాయం

ప్రపంచానికి ఆరోగ్యన్ని సమకూర్చడం, భూమిని సంరక్షించడం, ఈ నేపథ్యం వ్యవసాయ కుటుంబాల సన్నకారు రైతుల స్థితిగతులను పెంచడానికై ఎంపిక చేయబడింది.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతలలో ఆకలి మరియు పేదరిక నిర్మూలన, పోషకాహారం మరియు ఆహార భద్రతను కల్పించడం, జీవనోపాధిని మెరుగుపర్చడం, సహజవనరుల నిర్వహణ, పరిసరాల సంరక్షణ సుస్థిరమైన అభివృద్ధి సాధించడానికై కుటుంబ వ్యవసాయ ప్రాముఖ్యతపై ప్రపంచం దృష్టి కేంద్రీకరిస్తుంది.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2014 అంతర్జాతీయ కుటుంబ వ్యవసాయ సంవత్సరంగా గుర్తించింది. దీని వలన ప్రపంచ ఆహార భద్రతకు రైతు కుటుంబాల భాగస్వామ్యం ఎంతో అవసరమైనదని అంతర్జాతీయ సమాజం గుర్తిస్తుంది.

- *సి.పద్మజ, సి.ఎస్.ఆర్.ఎం.*
*8897986074*





ఆరుబయట మలవిసర్జన వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు విలేజ్ మ్యాప్ ద్వారా అవగాహన కల్గిస్తున్న సూర్యాపేట మండలం తాళ్ళఖమ్మం పహాడ్ బి.ఎన్.వి.లు.



అపార్డులో ప్రారంభమైన బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న అపార్డ్ మహిళా ఉద్యోగులు

# భారత్ నిర్మాణ్ వాలంటీర్ల



దారూర్ మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణకు హాజరైన భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.




రంగారెడ్డి జిల్లా, జిల్లా పరిషత్‌లో వినియోగదారుల విద్య అనే అంశం పై జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బి.ఎన్.వి.లు.



18.09.2014 న అపార్డులో జరిగిన భారత్ నిర్మాణ్ వాలంటీర్ల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న బి.ఎన్.వి.లు.





చెత్తా చెదారాలను తొలగించి మట్టి రోడ్డును చదును చేస్తున్న
నల్గొండ జిల్లా భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.

విలేజ్ మ్యాప్ ద్వారా ప్రజలకు
అవగాహన కల్గిస్తున్న యెన్నెపల్లి
భారత్ నిర్మాణ్ వాలంటీర్లు



# అపూర్వ విజయాలు



మొమిన్ పేట మండల కార్యాలయంలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న
బి.ఎన్.వి.లు.



ఇండియన్ దంత వైద్యశాల సహకారంతో మెడికల్ క్యాంప్ నిర్వహించిన
నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామ బి.ఎన్.వి.లు



పంచాయతీరాజ్ చట్టంపై శిక్షణ నిమిత్తం
హాజరైన విజయనగరం జిల్లా
వార్డు సభ్యులు



# అపార్డులో సమగ్ర భాగస్వామ్య ప్రణాళిక ప్రక్రియపై శిక్షణ

**ది. 4.9.2014 నుండి ది. 8.9.14. వరకు అపార్డు నందు సమగ్ర భాగస్వామ్య ప్రణాళికా పక్రియ (ఉపాధి హామీ పథకం) శిక్షణ గూర్చి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు 'కమీషనర్' నిర్వహించియున్నారు. ఈ శిక్షణయందు జిల్లా రిసోర్సు టీంకు (IPPE) శిక్షణా నిర్వహించుటకు వివిధ శాఖలనుండి రిసోర్సు పర్సన్స్‌ను ఆహ్వానించుట జరిగినది.**

మొదటిరోజు, రాష్ట్ర రిసోర్సు పర్సన్, శ్రీమతి రమణి, మరియు శ్రీ శివప్రసాద్, CNRM సెంటర్ అధిపతి శ్రీ M. కూర్మారావు కార్యక్రమం ప్రారంభించుట జరిగినది. అనంతరం శిక్షణా కార్యక్రమం అభ్యర్థుల పరిచయం అయిన తరువాత ఈ క్రింది విధముగా శిక్షణ నిర్వహించుట జరిగినది.

ముందుగా SPM. శ్రీ శివప్రసాద్ గారు MGNRES గూర్చి పూర్తివివరణ ACT, పనులు జరిగే విధానంపై వివరణ, చట్టంలోని ప్రస్తుతం జరిగిన మార్పులు, ప్రణాళికా పద్ధతులు, ACT యొక్క సవాళ్ళు గురించి వివరించుట జరిగినది. తరువాత ఈ పథకములో జరిగిన విజయ గాథలు గురించి తెలియజేయుట జరిగినది.

అనంతరం శ్రీ యన్. కృష్ణారెడ్డి గారు Dy. Excutive Engineer IPPE యొక్క ఉద్దేశాలు, లక్ష్యాలు మరియు భాగస్వామ్య సూక్ష్మ ప్రణాళిక, విధులు, బాధ్యతలు వివరించుట జరిగినది.

శ్రీ N. అశోక్ కుమార్, EE, CRD, వారు PRA టూల్సు పై చర్చ నిర్వహించుట జరిగినది.

శ్రీమతి P.V. రమణి, PM(CB), CRD కార్యాలయం వారు, భాగస్వామ్య పద్ధతుల గురించి వివరించుట జరిగినది.

మరియు, ఈ కార్యక్రమంలో వాసన్ CRD వారు, భాగస్వామ్య పద్ధతులలోని రకాలు, మరియు అభివృద్ధి ప్రణాళికలో భాగస్వామ్య పద్ధతులను వివరించారు.

సహజవనరుల యాజమాన్యంలో భాగస్వామ్య పద్ధతులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి, సోషల్ Mapping, ట్రాన్సాక్ట్ వాక్, Focus గ్రూపు చర్చలు, కాలపరిమితి, కాలానుగుణ మార్పు మరియు పని ప్రణాళిక గూర్చి వివరించింది.

PRA, విధి విధానాలు తయారిపై శిక్షణ, IPPE పై ప్రణాళికా పట్టికలు తయారుచేయుట గురించి వివరించారు.

గ్రామ సందర్శన, గ్రామాలు గ్రామసభ నిర్వహించుట, నీటి పరివాహక ప్రాంతంపై అవగాహన కార్యక్రమ Software సమస్యల గురించి అవగాహన కల్పించారు.

### గ్రామసభల ప్రాముఖ్యత గూర్చి వివరణ

అనంతరం ఈ 5 రోజుల శిక్షణలో నేర్చుకున్న విషయాలపై 3 గ్రూపులుగా ఏర్పాటు చేసి, వారు శిక్షణలో నేర్చుకున్న విషయాలు క్షేత్ర పర్యటనలో నేర్చుకున్న విషయాలు విశ్లేషణ చేసిన అనంతరం జనగణమనతో ఈ కార్యక్రమం ముగించుట జరిగినది.

**టి.యం.కె. గాంధీ, ఫ్యాకల్టీ, సిఎన్ఆర్ఎమ్**



# సామాజికవాది ఎస్.ఆర్. శంకరన్!

**ఎందరో పుడతారు గిడతారు. కొందరే లక్షల మంది నోళ్ళలో నానుతుంటారు. అలాంటి వారిలో ఎస్. ఆర్ శంకరన్ ఒకరు. శ్రీమతి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు చేసిన చట్టాలకు అర్థాలు పలికించి బడుగు బలహీనులను ఆదుకొన్న మహానుభావుడు. ఆయన మొదలు పెట్టిన సంస్కరణలు ఫలదాయకంగా మారాయి. ఆయన సోషల్ వేల్ఫేర్ హాస్టళ్ళ భావనకు ఆద్యుడు. ఎస్.ఆర్. శంకరన్ అన్ని ప్రవేటు హాస్టళ్ళను జాతీయం చేసి క్రమబద్ధీకరించి సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సంక్షేమ శాఖకు అధీనంలోకి తెచ్చారు. నాకు 1974లో స్కాలర్ షిప్ వచ్చింది. దానితోనే డిగ్రీ చదువుకొన్నాను. ఎం.ఎ ఆంధ్రాలో సీటు వచ్చింది. 5 రూ. 50 పైసలు స్పెషల్ ఫీజుతో చేరాను. హాస్టలు యిచ్చారు. ఎం. ఏ ఫస్ట్ క్లాసులో పాస్ అయ్యాను. అదే సంవత్సరం 1978లో యుజిసి స్కాలర్ షిప్ వచ్చింది. యం.ఫిల్ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చేరాను. అట్లా ఏమిలేని నాకు అన్ని వసతులు కల్పించిన మహామనిషి ఎస్.ఆర్ శంకరన్. నేను ఆయన్ని మీటింగ్‌లో చూడడం తప్ప ఎప్పుడు మాట్లాడలేదు. ఒక సామాన్య విద్యార్థికి ఎస్.ఆర్. శంకరన్, ఐఎఎస్ ను చూడ్డానికి ఎవరు సహాయం చేస్తారు.**

1986లో సివిల్ సర్వీసు కు సెలెక్ట్ అయిన తరువాత నాకు 1991 లో నేను వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి శాఖలో సమాచార అధికారిగా నియమించారు. అదే సమయంలో జనతా ప్రభుత్వం కూలిపోగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. మన రాష్ట్రం నుండి శ్రీ జి. వెంకటస్వామిని సహాయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగాను, కార్యదర్శిగా 1991-92లో ఎస్.ఆర్. శంకరన్‌ను నియమించారు. నేను తెలుగు వారు కదా అని సంతోషంగా వెళ్ళి పలకరించాను. అయ్యా నేను మీ వీరాభిమానిని. నా చదువుకు మీ విధానంమేంతో తోడ్పడింది. అని నా గురించి నేను చెప్పుకొన్నాను. కార్యదర్శిగా జాయిన్ అయిన తర్వాత ప్రెస్‌కు పరిచయం చేయడం, ఫోటోలు విడుదల చేయడం మా పిఐబి శాఖ బాధ్యత. శంకరన్ గారితో అధికారికంగా మాట్లాడం జరిగింది. అప్పుడు వారు టై కట్టుకొని వైట్ షర్టు కోటు వేసుకొన్నారు. ఆ కోటు లోపలి షర్టు కుట్లు ఊడిపోయి వున్నట్లు నేను గమనించాను అప్పుడు అనుకున్నాను ఎంత నిరాడంబర జీవి. అందుకే పేద దళితులకు సహాయ కార్యక్రమాలు చేశారు అని నాకు నేను సమాధానం చెప్పుకొన్నాను. ఫోటోలు తీస్తానంటే నాకెందుకయ్యా మంత్రిగారిని తీసుకొనండి అన్నారు. కాని ఒక పాస్‌పోర్టు సైజు కావలె సార్ అన్నాను. తీసుకొని పత్రికలకు విడుదల చేశాను. ఆ తరువాత ఎంతో మంది మంత్రి సమావేశాలకు ప్రెస్ బ్రీఫింగ్‌లకు వచ్చేవారు ఆయన ప్రెస్ నుండి తప్పించుకొనేందుకు చూచేవారు వెంకటస్వామి గారు మాత్రం ఆయన ఫోటో పేపర్లో రావాలి అనేవారు.

ఎస్. ఆర్. శంకరన్ గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమాలు తయారుచేసి అమలు చేయడంలో దిట్ట. ఐఎవై, మహిళాభివృద్ధి కార్యక్రమాలు, ఐఆర్‌డిపి అండ్ యూత్ కార్యక్రమాలకు ఆద్యం పోశారు. శంకరన్ గారు ఆంధ్రలో డిప్యూటేషన్‌పై ఉండగా ఈ హాస్టలే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. విశాఖ జిల్లా సోషల్ వెల్ ఫేర్ అధికారి జి. రామకోటయ్య ఎస్.సి / ఎస్.టి విద్యార్థులకు అడ్మిషన్ దొరకంగానే హాస్టలు సీటు వెంటనే యిచ్చేవారు రెండు సంవత్సరాలు ఆంధ్ర యూనివర్సిటీ హాస్టలు సౌకర్యాలు అనుభవించాక శంకరన్ గార్కి హెట్స్‌ఆఫ్ అనిపించింది. క్రింది స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు 1971-1985 మధ్య కాలంలో ఎస్‌సి/ఎస్‌టి విద్యార్థులు చదువులో పుంజుకొని నిరుద్యోగులుగా కూడ మిగులు అయ్యారు. అందుకు శంకరన్ కృషి ఎనలేనిది.

ఎస్ఆర్ శంకరన్ చేసిన మరో కార్యక్రమం ఎస్.సిలకు మిగులు భూ పంపిణీ. భూ సంస్కరణ క్రింద ప్రతివారికి ఎకరం పొలం భూమిలేని పేదలకు పంపిణీ చేయడం ద్వారా దళితుల బ్రతుకు భరోసాను కల్పించిన మహానుభావుడు. జిల్లా ఎస్.సి. కార్పోరేషన్‌ను పెట్టి తద్వార దళిత విద్యావంతులకు ఋణాలు పంచడం తదితర విషయాలలో ఎంతో మేలుచేయడం, ఏ హామిలేకుండ ఋణాలు ఇప్పించడం తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి విజయవంతం చేశారు.

ఆయనను అనుసరిస్తు ఆయన వలె పనిచేసిన వ్యక్తులు, ఆయన శిష్యులు, అనుచరులు ఎందరో మనకు తారసపడుతుంటారు. ఈ విషయాలను ఎప్పటి కప్పుడు రికార్డు చేసి ఆయనకు నివాళినర్పించాలి. ఎస్/ఎస్‌టి గురుకుల పాఠశాల విద్యార్థులు ఎస్.ఆర్. శంకరన్ గారి బొమ్మను జాతీయ జెండాతో గాంధీని హిమాలయ శిఖరంపై ప్రతిష్టంచడమే ఆయన సేవలకు ఘనమైన నివాళి అలాంటి నివాళి ఎంతమందికి లభ్యమౌతుంది అది ఎస్ ఆర్ శంకరన్‌కే దక్కుంది.

జైహింద్

**సి.ఎం.పి.**



# ఆదివాసి మహిళలు - సాధికారత

**స**మాజంలోని ప్రధాన స్రవంతికి అల్లంత దూరాన ఉన్న ఆదివాసి మహిళలు అడవుల్లో దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. వీరి వన విధానం గురించిన అంశాలను పరిశీలించడం జరిగింది. వరంగల్ జిల్లా సరిహద్దు ఏజెన్సీ గ్రామమైన 'మడగూడ'లో నివసిస్తున్న ఆదివాసి మహిళల, బాలికల స్థితిగతులను తెలుసుకోవడానికి క్షేత్ర పర్యటన చేయడం జరిగింది. వారి ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, అటవీ ఉత్పత్తుల సేకరణ, స్వయం సహాయక సంఘాల పని విధానం ప్రధానాంశాలుగా అధ్యయనం సాగింది.

వీరు చెప్పిన సమాధానాల్లో నిత్యం ఆదివాసీలు ఎదుర్కొంటున్న శ్రమ దోపిడి, వారనుభవిస్తున్న దుర్భర జీవితాలకు సంబంధించిన వేదనలే వ్యక్తమయ్యాయి. స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు గడిచినా వీరి జీవన విధానంలో మార్పు రాకపోవడం శోచనీయం. ఇప్పటికీ తునికాకు, తునికిపండ్లు, చింతపండు, జిగురు, విస్తళ్ల సేకరణే ఉపాధిగా వీరు కాలం వెళ్ళదీస్తున్నారు.

### మడగూడ గ్రామం సామాజిక పరిస్థితి

వరంగల్ నగరానికి సుమారు 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న మడగూడ గ్రామానికి వెళ్లాలంటే వరంగల్ నుంచి నర్సంపేటకు చేరుకోవాలి. అక్కడి నుంచి 10 కిలోమీటర్ల ప్రయాణం అనంతరం కనిపించే పాకాల చెరువు దాటాక ఎత్తైన కొండల వరుసలు, పచ్చని పాములా అడవిలో మెలికలు తిరుగుతున్న నల్లటి తారు రోడ్డుపైనే ప్రయాణం. ఇది నర్సంపేట - ఇల్లందు రహదారి. దీనిపై 25 కిలోమీటర్ల దూరం వెళ్లాక వచ్చే ఒక మట్టి రోడ్డుపై మరో 4 కిలోమీటర్ల కాలినడక. ఇక్కడే నాగరిక ప్రపంచం నుంచి విసిరివేసినట్లుండే మడగూడ గ్రామం కనిపిస్తుంది. ఎటువైపు చూసినా గంభీరంగా ఉండే ఎత్తైన కొండలు, ఆహ్లాదాన్నిచ్చే పచ్చని అడవి ఆ పక్క నుంచే వెళ్లే రాళ్లవాగుతో ఊరు ప్రకృతి రమణీయంగా ఉంటుంది.

మూడు గుంపులుగా ఉన్న ఈ గ్రామంలో సుమారు 480 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో 9 వెనుకబడిన వర్గాలకు, 43 దళితులకు, 3 ఉన్నత వర్గాలకు చెందిన కుటుంబాలు ఉండగా మిగతావన్నీ ఆదివాసీలవే. అక్కడ ఉన్న 1101 జనాభాలో 573 మంది మహిళలు, 528 మంది పురుషులు ఉన్నారు. యాప, దనుసరి, సువర్ణపాక, చుంచ, ఆగోయిన, బూర్కసోలం, గుంట, దుగ్గరపు, కత్తి, ఈసం ఈక, చింత, వజ్జ,కుంజ, బచ్చల, మోకాల్ల, మాకి, కొడ్డెం, ఇర్ప, పట్టం, బిజ్జ, గొగ్గెల తదితర ఇంటిపేర్లతో ఆదివాసీ కుటుంబాలు ఉన్నాయి. జనగరం, గోగు, రాజం, దుర్గం, పాయం, గాండేర్ల ఇంటిపేర్లతో దళితుల కుటుంబాలు ఉన్నాయి. ఇదీ మడగూడ గ్రామం సామాజిక స్థితి.

### సున్నం (సుద్దముక్కల) తయారీ

ఈ గ్రామం సమీపం నుంచి ప్రవహించే వాగులో సున్నపు రాయిని తీసుకొచ్చి ఇళ్లల్లో ముగ్గులు వేయడానికి ఉపయోగించే సుద్దముక్కలు

తయారు చేస్తారు. ఈ పని శీతాకాలం, వేసవికాలాల్లో జరుగుతుంది. రోజుకు వెయ్యి వరకూ తయారు చేసి ఎండబెడతారు. గత 30 సంవత్సరాలుగా ఆదివాసి మహిళలకు ఇదో కుటీర పరిశ్రమగా మారింది. వీరు తయారు చేసిన సుద్దముద్దలే వరంగల్, ఖమ్మం జిల్లాలే గాక, సూర్యాపేట వరకు ఉన్న అనేక గ్రామాల్లోని ఇళ్లలో వాకిళ్లలో ముత్యాల ముగ్గులవుతున్నాయి. ఇంతటి ఘనకీర్త ఉన్నా వీరి శ్రమకు మాత్రం ఫలితం దక్కడం లేదు.

## దళారుల దోపిడీ

వీటిని తీసుకొని ఊళ్లో ఉన్న షావుకారి (అక్కడే చాలా కాలంగా స్థిరంగా ఉంటున్న కోమటి) దుకాణానికి వెళ్తే వెయ్యి ముద్దలకు గాను 20 రూపాయలు విలువచేసే కిరాణా సామాను ఇస్తాడు. ఇది ప్రాచీన వస్తుమార్పిడి విధానానికి కొనసాగింపులా కనిపిస్తుంది. ఇలా 300-350 కుటుంబాల దగ్గర చౌకగా కాజేసిన వందలాది బస్తాల సుద్దముద్దలను లారీల ద్వారా ఖమ్మం, ఇల్లందు, మహబూబాబాద్, నర్సంపేట డివిజన్‌లకు సరఫరా చేస్తాడు. ఇద్దరు, ముగ్గురు దళారుల చేతులు మారిన అనంతరం చివరికి కిరాణ దుకాణాల్లో వినియోగదారులకు మాత్రం ఒక్కటి అర్ధ రూపాయి చొప్పున అమ్ముడవుతుంది. అంటే వెయ్యింటికి 500 రూపాయల మేర ధర పలుకుతుంది.

ఆదివాసి మహిళలకు, వినియోగదారుడికి మధ్య సుమారు 25 రెట్ల లాభాల ఓపిడి చేతులు మారుతోంది. మడగూడ నుంచి సుమారు 5 నుంచి ఒక వేయి బస్తాల నాంముద్దలు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. వీటి అమ్మకం ధర, కొనుగోలు ధరను లెక్కగట్టి చూస్తే దోపిడి ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. గిరిజన ఉత్పత్తుల కొనుగోలుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గిరిజన సహకార సంస్థ (జీసిసి) కూడా వీటిని మార్కెట్ చేయాల్సిన అవసరాన్ని గుర్తించకపోవడం విచారకరం.

సున్నపు సేకరణ చాలా ప్రమాదకరమైన పని. నేలను తవ్విన సొరంగంలా చూసుకొని సున్నపురాయిని బయటికి తీస్తుండగా మట్టిదిబ్బలు కూలిన ఘటనలు కోకొల్లలు. ఈ ఘటనల్లో గతంలో ఓ యువకుడు మృత్యువాత పడగా అనేకమంది మహిళలు నడుము, కాళ్లు విరగ్గొట్టుకున్న విషాదాలు చోటుచేసుకున్నాయి. ప్రమాదం అని తెలిసినా 20 రూపాయల కిరాణా సామాను కోసం సుద్దముద్దలు



తయారు చేయడం తప్పదు కదా అని అంటున్నారు ఇక్కడి మహిళలు.

సున్నపు రాయిని వినియోగంలోకి తీసుకురావాలని గత 30 సంవత్సరాల నుంచే ఆ గ్రామ యువకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వస్తున్నారు. సున్నపు ఆధారిత పరిశ్రమను ఏర్పాటు చేస్తామని మడగూడను అనేకసార్లు సందర్శించిన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు చెందిన ప్రతినిధులు ఎన్నోసార్లు హామీ ఇచ్చారు. 2006లో డి.ఆర్.డి.ఏ. సంస్థ చాక్‌పీసుల తయారీలో ఇక్కడి మహిళలకు శిక్షణ ఇచ్చింది. తీరా అక్కడి సున్నం చాక్‌పీసుల తయారీకి అనుగుణంగా లేకపోవడంతో శిక్షణ మధ్యలోనే నిలిపివేసింది.



## అటవీ ఉత్పత్తుల సేకరణ

ఆదివాసీలు అనగానే అడవి, దాంతోపాటు వారు సేకరించే అటవీ ఉత్పత్తులు గుర్తుకు వస్తాయి. తునికాకు, తునికి, పండ్లు, చింతపండు, విస్తళ్లు, జిగురు ఇప్పపూవు, తేనె మొదలైన వాటిని సేకరిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరి వివరాల్లోకి వెళితే . . . తొలకరి వర్షం పడగానే విస్తళ్లకు ఉపయోగించే ఆకులు వృద్ధి చెందుతాయి.

మహిళలు అడవికి వెళ్లి నీటిని తీసుకొచ్చి 50 ఆకులను ఒక కట్టగా కడతారు. ఒక్కో కట్ట 14 రూపాయల ధర పలుకుతుంది. అంతేగాక వందల క్వింటాళ్ళ చింతపండును అడవిలో ఉన్న చింత చెట్ల నుంచి సేకరిస్తారు. వీనిని గిరిజన కో-ఆపరేటివ్ సొసైటీ కొనుగోలు చేస్తుంది. గింజ తీయకుండా కిలో రూ. 5 కు, గింజ తీస్తే రూ. 12.15 ధర చెల్లిస్తుంది. ఈ ధర మైదాన ప్రాంతంలో ఉండే ధరతో పోల్చితే సగం మాత్రమే.

- **అవసరాన్ని మించి ఒక్క మాటా పెదవి దాటదు ...**
- **ఆశించకుండా వచ్చిన పదవి ...**
- **అనుకున్నది చేసేసే నైజం ...**
- **అది పి.వి. ధ్యేయం ...**
- **ఆర్థిక వ్యవస్థ కిటికీలను తెరచి సరళీకృత పవనాలను ఆహ్వానించిన మహామేధావి ...**



# తేట తెలుగు లీవీ – మన పి.వి.

**వరంగల్ కళాశాలలో ఇంటర్ చదివే రోజుల్లో విద్యార్థుల ఉద్యమంలో 'వందేమాతరం' గేయాన్ని గొంతెత్తి పాడి తమ దేశభక్తిని, నాయకత్వ శక్తిని ప్రదర్శించిన మహానుభావుడు పి.వి. నరసింహారావు. ఫలితంగా బహిష్కరణకు గురయ్యారు. అప్పుడు నాగ్‌పూర్ వెళ్ళి అతికష్టం మీద అక్కడి విశ్వవిద్యాలయంలో చదువు సాగించారు.**

మాతృ భూమిపట్ల పి.వి.కి ఎంత అభిమానమో, ఎంత భక్తో - "నేను వందకంటే ఎక్కువ దేశాలను చూసాను. కేవలం ఆ దేశాల విమానాశ్రయాలనే చూసి రాలేదు. ఆ దేశాలన్నింటినీ సూక్ష్మ దృష్టితో పరిశీలించాను. మన దేశం స్థానం విశిష్టమైందని గ్రహించాను. ఈ స్థానాన్ని మనం కొనసాగించాల్సి వుంటుంది. మన వారసత్వాలు, సంప్రదాయాల్లో నాకు విశ్వాసం వుంది. విచ్ఛిన్నకరశక్తులు విజయం సాధించకుండా అడ్డుకోగల శక్తి మన సంస్కృతిలో వుంది. ఆ శక్తి ప్రవహించాలని నేను కోరుతున్నాను" అన్నారు ఓ సందర్భంలో.

ఇందిరాగాంధీ అంతటి నాయకురాలు పార్టీ విషయాలలో, పాలనా అంశాలలో పి.వి.గారి సలహాలు కోరుకున్నారంటే ఆయన పరిశీలనా శక్తి, వాక్చాతుర్యమే కారణం. ఆ తరువాత కాలంలో రాజీవ్‌గాంధీ కూడా తల్లి పంథానే అనుసరించారు.

ఈ దేశానికి - దక్షిణాదికి చెందిన తొలి ప్రధానిగా, దార్శనికుడిగా పి.వి. అందజేసిన సేవలు, తీసుకున్న నిర్ణయాలు, ప్రవేశపెట్టిన పథకాలు - తెరిచిన పుస్తకమే.

నరసింహారావు సిద్ధాంతవాది. ఆదర్శవాది. తాత్కాలిక ప్రయోజనాలకై చాలా మంది నాయకులు ఏ ఎండకు ఆ గొడుగు పట్టే తత్వంగలవారై వుంటారు. శ్రీమతి ఇందిరాగాంధీ పదవిలో వున్నంతవరకూ ఆమెను ప్రశంసలతో ముంచెత్తి, పదవిలో లేనప్పుడు ఆమెను వదిలి వెళ్ళినవారు, పార్టీలు ఫిరాయించిన వాళ్ళు చాలామంది కనిపిస్తారు. కానీ పి.వి. పదవిని పట్టించుకోకుండా ఆమెతోనే వున్నారు. ఆమెకు సంపూర్ణ సహకారాన్ని అందించారు.

ఒక్కొక్క ప్రధాని ఒక్కొక్క నినాదంతో ప్రజలకు దగ్గరవుతూంటారు. మనసుల్లో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకుంటారు. 'గరీబీ హటావో' నినాదంతో శ్రీమతి ఇందిరాగాంధీ... 'జై జవాన్ జై కిసాన్' తో లాల్‌బహుదూర్ శాస్త్రి.... 'దేశ్ బడావో... దేశ్ బనావో' నినాదంతో పి.వి. దేశాన్ని సంక్షోభం నుంచి వెలికి తీసి, దేశ శాంతిని రక్షించుకుని, అభ్యున్నతిని సాధించాల్సిన స్పృహను ప్రజల్లో కలిగించారు.

పి.వి. విజయానికి అనేక కారణాలు కనిపిస్తాయి. రాజకీయాలలో అయిదు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం, దేశ విదేశాలలో ముఖ్యులతో పరిచయాలు, ప్రతిపక్షవాదనలను 'తటస్థం' చేయగల సమర్థత, తొందరపడి చర్యలు తీసుకోకపోవడం.... ఈ విషయంలో విమర్శలు వున్నాయి. అయితే అందులోని అపారమైన సహనం సత్తాతో కూడుకుని వుంది... వ్యక్తిగతంగా అవినీతి ముద్రపడని వ్యక్తి పి.వి.

మందిరం, మసీదు సమస్య నుంచి దేశాన్ని ఆర్థికాభివృద్ధివైపు నడిపిన ఘనత పి.వి. దే.

పి.వి. ప్రధానికాక పూర్వం మన దేశం ఇతర దేశాలకు ఋణాల బకాయిలను చెల్లించుకోలేక, దిగుమతి చేసుకున్న పెట్రోలియం ఉత్పత్తులకు మూల్యం చెల్లించుకోవడానికి అవసరమైన విదేశీమారక ద్రవ్యం లేక బంగారాన్ని విదేశీబ్యాంకుల్లో కుదవపెట్టి అప్పుతీసుకున్న రోజుల్ని తలచుకుంటే, ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణల అవసరమేమిటో, అవి ఎటువంటి ఫలితాలనిచ్చాయో అర్థమవుతుంది.

గాంధీజీ సిద్ధాంతాలపట్ల పి.వికి అచంచలమైన విశ్వాసం. గాంధీ ప్రవచించిన నిర్మాణ కార్యక్రమాలలో పి.వి. పాల్గొన్నారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంస్థలలో సభ్యులుగా వున్నారు. వినోబాజీ భూదాన యాత్ర చేస్తూ కరీంనగర్ జిల్లా కొచ్చినప్పుడు ఆయనతో బాటు వెంటవుండి

గ్రామాలలో పాదయాత్రలు చేశారు. తన స్వంత భూమిని కొంత భూదానోద్యమంలో వినోబాజీకి ఇచ్చారు.

పి.వి. మానసిక సంస్కారం చాలా ఉన్నతమైనది. భావాలలో స్పష్టత, వాటిని వ్యక్తీకరించడంలోనూ ఉండే స్పష్టత... స్నేహశాలి సౌజన్యశాలి.... ఆలోచనల్లోను, మాటల్లోనూ ఎక్కడా కర్కశత్వం కనబడదు. అనవసర వివాదాలలో తలదూర్చే అలవాటు లేని వ్యక్తి, తాను నమ్మిన దానిని హేతువాదంలో ఒప్పించి మెప్పించగల నేర్పుకలిగిన వ్యక్తి. చదువుకున్న చదువు వంటబడితే అదే నైతికత అన్నదానికి ఆయనే ఉదాహరణ.

1991లో పి.వి. ప్రధాన మంత్రిగా పదవీస్వీకారం చేసే సమయానికి మన దేశం అభివృద్ధి రేటు 'సున్నా'కు దిగజారింది. ఎప్పుడూ లేనంత ఆర్థికలోటు. ఎగుమతుల పరిమాణం రెండు నుంచి 0.5 శాతానికి తగ్గింది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రధాని గా వచ్చారు పి.వి. ఒక సాధారణ వ్యక్తి ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి ప్రధానమంత్రి పీఠాన్ని అధిష్టించడం, విజయం సాధించడం తేలికైన విషయం కాదు. ఉన్నత ఆశయాలు, పట్టుదలలవల్లే ఆయనకిది సాధ్యమైంది.

ప్రతి అంశాల్ని శ్రద్ధగా తన పర్సనల్ కంప్యూటర్‌లోకి ఎక్కించుకుని, అవసరమైనప్పుడు ప్రతిదీ తీసి చూసి మాట్లాడే అలవాటు పి.వి. ది. ప్రధానిగా పదవీ ప్రమాణం చేసిన తరువాత మొట్టమొదటిసారి హైదరాబాదు వచ్చారు తెలుగు విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొనడానికి. ఢిల్లీకి రాజైనా, తల్లికి కొడుకునే తల్లి ఒడిని చేరిన అనుభూతి కలుగుతోంది నాకు' అన్నారు. గద్గదస్వరంలో... ఎంత భావోద్వేగమో... తెలుగు నేల పట్ల ఎంత ప్రేమో....

ప్రతి పక్షాలను సంప్రదించడం రాజకీయపు ఎత్తుగడగాకాక కీలకమైన దేశ సమస్యలపైన న్యాయమైన పరిష్కారం కోసమే అన్న నమ్మకం వ్యాపించింది. ఆ విషయంలో పి.వి. విజయం సాధించారు. 'సంఖ్యాబలం కన్నా నైతిక బలం మిన్న' అన్న సిద్ధాంతానికి ఊపిరి పోసారు. తెలుగు గడ్డ గర్వపడే తెలుగు బిడ్డ పి.వి.

శ్రీమతి ఇందిరాగాంధీ దృష్టి భూసంస్కరణల మీద వుండేది. ముఖ్యమంత్రి కాగానే వాటిని అమలు జరిపే ప్రయత్నాలు చేసారు పి.వి. గారు. భూసంస్కరణల సమస్య తేనెతుట్టెలాంటిది. అంతకు ముందు వరకూ కేవలం - నినాదాలకే పరిమితమైన భూసంస్కరణలు చిత్తశుద్ధితో, నిరుపేదలకు ప్రయోజనం చేకూరే విధంగా చేయడానికి ప్రయత్నించినప్పుడు భూస్వాములు అందుకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించారు. సంస్కరణల వల్ల నష్టపోయిన వర్గాలన్నీ ఆయనకు ఎదురై నిలిచాయి.

అందుకు ఆయన చలించలేదు... చింతించలేదు... పదవిపోయిన పరవాలేదనుకున్న గొప్ప వ్యక్తి.

అలాగే ఇందిరాగాంధీ వెనుకబడిన తరగతులకు, బలహీన వర్గాలకు ప్రాధాన్యతనివ్వాలని ఇచ్చిన పిలుపుకు ఆచరణాత్మకమైన రూపకల్పన చేసిన మేధావి పి.వి.

"........ ఇజ్రాయిల్, ఇతర దేశాల్లో ఎక్కడా కూడా వ్యవసాయం మీద మాత్రమే ఆధారపడే రైతు వుండడు. పశుపోషణ, కోళ్ళపెంపకం ఈ రెండూ వ్యవసాయంలో మేళవించి బాగా సంపాదిస్తున్నారని అక్కడికి వెళ్ళి వచ్చినవాళ్ళు చెబుతున్నారు. మన రైతు కూడా ఈ వ్యవసాయంతో బాటు, ఖచ్చితమైన ఆదాయం వుండే ఇంకో వృత్తి - పశుపోషణ, కోళ్ళపెంపకం, ఇంకా ఆగ్రో ఇండస్ట్రీస్‌కు సంబంధించిన వృత్తిగానీ ఏదైనా వున్నట్లయితే రైతు ఎప్పుడూ అప్పులపాలుకాడు. ఓ ఏడాది పంటపోయినా ఇతర ఆదాయంలో నిలదొక్కుకుంటాడు -" అన్నారు పి.వి. నరసింహారావు 1972లో ముఖ్యమంత్రిగా వున్నప్పుడు. గ్రామలపట్ల, అక్కడి పరిస్థితులపట్లా మంచి అవగాహన వుంది ఆయనకు.

పి.వి. గారు అధికారంలోకి వచ్చిన నాటి నుండి గ్రామీణాభివృద్ధి పథకాలకు కొత్త జీవం పోసారు. 1993 ఏప్రిల్‌లో అమలుకి వచ్చిన రాజ్యాంగ అధికరణ సవరణ ద్వారా దేశంలోని పంచాయితీరాజ్ వ్యవస్థకు ఊపిరి అందినట్లయింది. గ్రామాలలో నివసించేవారికి, సామాజిక భద్రత కలిగించడానికి వారిలో విశ్వాసం కలగడానికి నూతన పథకాలు ప్రకటించారు. వాటిని అభివృద్ధికి వారధిగా అభివర్ణించారు.

గ్రామీణ భారతదేశంలో రాజ్యంగ సవరణకు ముందు పంచాయితీల స్థాయిలో మహిళల ప్రాతినిధ్యం నామమాత్రంగానే వుండేది. మహా అయితే ఒక మహిళను సభ్యురాలిగా నియమించేవారు. మహిళలకు, వెనుకబడిన తరగతులవారికి పంచాయితీరాజ్ సంస్థల్లో అధిక శాతం ప్రాతినిధ్యం కల్పించిన ఘనత పి.వి.కే దక్కుతుంది. జవహర్ రోజ్‌గార్, ప్రధానమంత్రి రోజ్‌గార్.... తదితర గ్రామీణ పథకాలకు కొత్త రూపునిచ్చారు. సమర్థంగా అమలుపరిచేలా చూసారు. ఆయన పల్లెటూరి జీవితాన్ని అనుభవించినవారు కనుక, అక్కడ వుండే సాధక బాధకాలను, లోటుపాట్లను స్వయంగా తెలుసుకోగలిగారు. అభివృద్ధికి తగిన ప్రణాళికలు రూపొందించగలగారు.

పల్లె నుండి పట్టణాలకు వలసలు... కారణం? సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు కరువవ్వడం. వలసలను ఆపాలంటే - గ్రామంలోనే రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, త్రాగునీరు, విద్యుత్ శక్తి.... కలిగించాలి. అక్కడి యువతకు తమ వృత్తుల మీద ఆసక్తి వుండకపోవచ్చు. అందుకు అక్కడే ఉపాధి అవకాశాలు కల్పించడం ముఖ్యం. ఇది జరగాలంటే పంచాయితీలకు నిధులివ్వాలి. ఫలితాలు అప్పుడే సవ్యంగా వస్తాయన్న పి.వి. నిర్ణయం ఫలించింది. దేశంలో పంచాయితీ వ్యవస్థ పటిష్టమైంది... సామాజిక భద్రత పథకం భారీ ఎత్తున అమలైంది. గ్రామీణులలో భద్రత, విశ్వాసం పెరిగింది.

1993 అక్టోబర్‌లో ఉపాధిహామీ పథకం ప్రారంభమైంది. నిరుపేదలకు నివాసయోగ్యమైన వసతికోసం ఇందిరా ఆవాస్ యోజన, వ్యవసాయ బావుల పథకం రక్షిత మంచి నీటి పథకం ... ఇలా గ్రామీణాభివృద్ధికి అనేక చర్యలు చేపట్టి అమలు చేశారు.

### ఇండియన్ రూజ్వెల్ట్

బహుశా భారతదేశంలోనే కాదు, ఏ దేశంలోనైనా ప్రస్తుత కాలంలో పరిపాలనా రంగంలో వైవిధ్యం గల ఎన్నో పదవులను, ఎన్నో బాధ్యతలను నిర్వహించిన వ్యక్తి మరొకరు కనిపించరేమో? అంతేకాదు.. అన్ని రంగాల్లోను రాణించిన వారు అసలు కనపడరు. అప్పటి ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్‌తో కలిసి పి.వి ప్రధానిగా ప్రవేశపెట్టిన సరళీకృత ప్రాపంచిక ఆర్థిక సంస్కరణలతో 'ఇండియన్ రూజ్వెల్ట్' గా కీర్తింపబడ్డారు మన పి.వి.నరసింహారావు.

1991లో భారతదేశం రాజకీయంగా, ఆర్థికంగా అత్యంత క్లిష్టపరిస్థితిని ఎదుర్కొంటున్నది. అగ్గికి ఆజ్యం అన్నట్లు రాజీవ్‌గాంధీ దారుణ హత్యతో శాంతి భద్రతలు కూడా దిగజారి పోయాయి. ఆ తరుణంలో దేశ ప్రధానమంత్రి పదవికి ఏక గ్రీవంగా పి.వి. ఎన్నికైనారు. అది ఆయన ఔన్నత్యానికి, రాజనీతిజ్ఞతకు, విలక్షణ వ్యక్తిత్వానికి ప్రబల నిదర్శనం. స్వభావరీత్యా అయనది సత్వగుణం, మితభాషి, ఏది మాట్లాడినా ఆచితూచి మాట్లాడుతారు.

శ్యామ్యూల్ అండ్ ఎలిజెబెత్ జోడిడి మెమోరియల్ లెక్చర్ ఇవ్వడానికి 1994లో అమెరికా వెళ్లారు. పి.వి. అది ప్రతిష్టాత్మకమైన హార్వర్డ్ యూనివర్సిటీ, కెన్నెత్ గాల్‌బ్రెత్ వంటి ఎందరో మహానుభావులు, గ్రంధకర్తలు ఆ సమావేశంలో పాల్గొన్నారు. పి.వి. ఉపన్యాసం అయ్యాక అందరూ ప్రశంసలతో ముంచెత్తారు. అమెరికా పార్లమెంటులో, అమెరికా కాంగ్రెసు సంయుక్త సమావేశసభలోకి అడుగుపెట్టగానే సభ్యులంతా గౌరవ సూచకంగా లేచి నించుని, పది నిముషాల సేపు కరతాళ ధ్వనులు చేశారు. సందర్శకుల గ్యాలరీ ప్రవాస భారతీయులతో నిండి పోయింది. పి.వి. ప్రసంగించినపుడు 27 సార్లు సభ్యులు ప్రశంసల జల్లు కురిపిస్తూ.. కరతాళ ధ్వనులు చేశారు. ప్రధాన మంత్రిగా ఆయన చేసిన ప్రసంగాలన్నీ ఆయన స్వయంగా రాసుకున్నవే. ఆ తరువాత వైట్‌హౌస్‌లో కిక్కిరిసిన అంతర్జాతీయ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మొదట బిల్‌క్లింటన్ మాట్లాడారు.

"Today Mr. Narasimha Rao struck me as a leader of great wisdom and experience. He shared some of that with me today. And under his leadership, India is taking its rightful place as a major world economic power and partner in world affairs.. Absoultely astonishing period of economic transformation. He's kept a steady hand on the helm of Indian democracy through many challenges" పి.వితో పత్రికా ప్రతినిధిగా అమెరికా వెళ్లిన డా॥ పొత్తూరి వెంకటేశ్వరరావు గారు, "పి.వి. ప్రసంగాలు జాతీయ అంతర్జాతీయ పరిణామాల హేతుబద్ధ గుణశీలకాలు అందుకే అవి అందరి మనసుల్ని ఆకట్టుకున్నాయి" అన్నారు.

1921 జూన్ 28వ తేదీన వరంగల్‌జిల్లా నర్సంపేట తాలుకా లక్నేపల్లి గ్రామంలో మాతామహుల ఇంట్లో జన్మించారు. తండ్రి సీతారామరావు. తల్లి రుక్మాబాయి. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలుకా వంగర స్వగ్రామం. అదే గ్రామానికి చెందిన దగ్గర బంధువు పాములపర్తి రంగరావు పి.వి.ని దత్తత తీసుకున్నారు. ఆనాటి జాతీయ నాయకులైన గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ ఉపన్యాసాలు పి.వి.ని ప్రభావితం చేశాయి. వివిధ దేశాల జాతీయోద్యమాల చరిత్రలు చదివారు. స్ఫూర్తిని పొందారు. కందుకూరి, గురజాడ, చిలకమర్తి, తిరుపతి వేంకట కవులు, కొమర్రాజు లక్ష్మణరావు, రఘుపతి వెంకటరత్నం నాయుడు వంటివారి రచనలు, ప్రబోధాలు పి.వి.ని ఆకర్షించాయి. వరంగల్లులో ఆనాటి గొప్ప పండితుడు, సంఘ సంస్కర్త గార్లపాటి రాఘవరెడ్డి పి.వి.కి మార్గదర్శి. 1939 మార్చిలో త్రిపుర జాతీయ కాంగ్రెసు మహాసభకు పి.వి. హాజరై ఎంతో ఉత్తేజాన్ని, ప్రేరణనీ పొందారు. హైదరాబాదు స్వాతంత్ర్య సమరం రోజుల్లో స్వామి రామానంద తీర్థ అనుయాయిగా అజ్ఞాత ఉద్యమ కార్యక్రమాలలో పాల్గొన్నారు.




పి.వి. నరసింహారావు వివాహం సత్యమ్మతో జరిగింది. వారికి ముగ్గురు కుమారులు, అయిదుగురు కుమార్తెలు. 1948లో మిత్రుడు పాములపర్తి సదాశివరావుతో కలిసి 'కాకతీయ పత్రిక' అనే వారపత్రికను స్థాపించారు. 1953లో వినోభాబావేతో భూదాన పోచంపల్లి మొదలుగా అనేక గ్రామాలు

పర్యటించారు. **పి.వి. స్వయంగా కొంత భూమిని భూదానోద్యమానికి దానం ఇచ్చారు.** సంజీవరెడ్డి మంత్రివర్గంలో జైళ్లు, సమాచార, పౌర సంబంధాల శాఖ చేపట్టారు. మొదటి ఓపెన్ జైలు (బహిరంగ జైలు) పథకాన్ని అనంతపురంలో పి.వి. ప్రవేశపెట్టారు. బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గంలో దేవాదాయశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, తర్వాత విద్యాశాఖలు నిర్వహించారు. తెలుగు అకాడెమీ ఏర్పాటు చేశారు. తెలుగును అధికారభాష చేసే విషయంలో పునాదులు వేసింది ఆయనే. 7,10 క్లాసుల్లో తప్ప మిగతా క్లాసుల్లో పిల్లలను ఫెయిల్ చేయకూడదన్న నిర్ణయం తీసుకున్నది పి.వి.యే! 1971 సెప్టెంబరులో ముఖ్యమంత్రి పదవి చేపట్టినా 1972 సాధారణ ఎన్నికల తర్వాత 1972, మార్చి 20వ తేదీన పి.వి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మరల ప్రమాణ స్వీకారం చేశారు. భూసంస్కరణల కార్యక్రమం ప్రారంభించారు. దరిమిలా 1980లో ఇందిరాగాంధీ మంత్రివర్గంలో కొంతకాలం విదేశాంగశాఖ, రక్షణశాఖ, ఆ తర్వాత రాజీవ్‌గాంధీ మంత్రి వర్గంలో మానవ వనరుల అభివృద్ధిశాఖ నిర్వహించారు. జాతీయ విద్యావిధానాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టే గౌరవం పి.వి.కి దక్కింది.

పదేళ్ళ పాటు ఆయన ప్రధానమంత్రిగా కొనసాగితే భారత దేశపు రూపురేఖలు ఉత్తేజకరంగా మారిపోతాయని మొరార్జీ దేశాయ్ అన్నారు. చరిత్రగతిలో దేశంలో నెహ్రూ, ఇందిరాగాంధీ కోవలో పి.వి. పేరుకూ గుర్తింపు ఉంటుందనేది సత్యదూరం కాదు. "అసలు భారత సమాజమే నిగ్రహస్ఫూర్తికి ప్రసిద్ధి పొందింది. ప్రపంచంలో బహుశా ఎక్కడాలేని జీవనసరళి మనది. భారతీయ సమాజంలో, మనవారసత్వంలో, సంప్రదాయాలలో నాకు విశ్వాసం ఉంది. విచ్ఛిన్నకరశక్తులు విజయం సాధించకుండా అడ్డుకోగల శక్తి మన సంస్కృతిలో ఉంది. ఆ దిశగా ప్రవహించాలని నేను కోరుతున్నాను. ఈ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించి, పటిష్టపరచి, సుసంపన్నం గావించగల యువతీ, యువకులను చూడటానికి ఆరాటపడుతున్నాను' అన్నారు కర్మ సిద్ధాంతపు గుంజాటనలు పి.వి.కి నచ్చవు.

ప్రధానిగా ఎంపికైన తర్వాత నంద్యాల లోక్‌సభ నియోజకవర్గం నుంచి పి.వి. 5,80,290 ఓట్ల మెజారిటీతో నెగ్గారు. పి.వి. గిన్నీస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లోకి ఎక్కారు. పి.వి. రాసిన 'ది ఇన్‌సైడర్' పుస్తకాన్ని ముల్క్‌రాజ్ ఆనంద్ ఈ రచనని ఆత్మకథాత్మక నవల అన్నారు. కాని 'ఇది ఆత్మ కథకాదు, దేశం కథ. ఇది భారతదేశపు ఆత్మకథ. 'ఇండియా డైరీ' అని స్వయంగా పి.వి. వివరించారు. రాజకీయాలకు అతీతంగా పి.వి. గారు వాజ్‌పేయిగారు ఆత్మీయులు. వాజ్‌పేయి తన 'ఎక్వావన్ కవితాయే!' సంకలనాన్ని పి.వితో ఆవిష్కరింపచేశారు. అలాగే పి.వి. రాసిన 'ది ఇన్‌సైడర్'ను వాజ్‌పేయి ఆవిష్కరించారు. అదీ వారి సాహితీ బాంధవ్యం. ప్రతిపక్షాలను తనకు వ్యతిరేకులుగా మార్చుకోలేదు. ఒకసారి లోక్‌సభలో విశ్వాసతీర్మానంపై చర్చ జరిగింది. ఆ చర్చ సందర్భంలో అద్వానీ స్వాతంత్ర్యప్రాప్తికి పూర్వం కాంగ్రెసువాదులలో ఏ విలువలు ఉండేవో స్వాతంత్ర్యం ప్రాప్తి తరువాత కూడా ఆ విలువలను అమలు చేయడానికి ప్రయత్నించిన వ్యక్తి పి.వి. అన్నారు. వారు ఆ వాక్యం నరసింహారావుగారి వ్యక్తిత్వాన్ని పూర్తిగా కాచివడబోసి అన్నది. ప్రధానమంత్రి పదవిని అత్యంత క్లిష్ట సమయంలో అధిరోహించారు పాములపర్తి వెంకట నరసింహారావు. నిరుపమాన రాజనీతిజ్ఞతతో అద్వితీయ శేముషీ దురంధరత్వంతో అయిదు సంవత్సరాల కాలం ఆ పదవిని నిర్వహించారు. రాజకీయంలో ఎంతటి చాణక్యుడో రచనా వ్యాసంగంలో అంతటి రసభావుకుడు. అసాధారణమైన ధారణశక్తి సంపన్నులు. కాసు బ్రహ్మానందరెడ్డి తరచు పి.వి.ని మా బృహస్పతి అని సంబోధిస్తూ ఉండేవారు. ఎంతో గంభీరంగా కనిపించే నరసింహారావు హాస్యప్రియుడు కూడా. పి.వి. బహుభాషావేత్త. తెలుగు, మరాఠీ, హిందీ, కన్నడ, ఉర్దూ, పర్షియన్, అరబిక్, సంస్కృతం, ఇంగ్లీషు, ఫ్రెంచి, స్పానిష్ భాషలలో మాట్లాడగలరు. భారతీయ భాషలలో తెలుగుకు పెద్దపీట వేసి జ్ఞానపీఠ కీర్తిపతాక పొందిన విశ్వనాథ సత్యనారాయణ పదిహేనువందల పేజీల 'వేయి పడగలు' నవలను పి.వి. 'సహస్రఫణ్'గా 500 పేజీలకు కుదించి, హిందీలోకి అనువదించారు పి.వి. దానికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి వచ్చింది. తద్వారా విశ్వనాథను యావద్భారత దేశానికి పరిచయం చేసిన ఘనత పి.వి.కి దక్కింది. పార్లమెంటు సభ్యుడు కాకుండా, మనదేశంలో ప్రధాన పదవికి ఎన్నికైన మొదటి వ్యక్తి పి.వి.యే స్వాతంత్ర్యం వచ్చాక ఢిల్లీలో ప్రధాని పీఠం ఎక్కిన మొట్టమొదటి దక్షిణ భారతీయుడ, మొదటి తెలుగువాడూ ఆయనే!



**సి.ఎం.పి.**



# మ్యూజిక్ వ్యాధులను నయం చేస్తుంది

మనిషికి ఆరోగ్యం మహాభాగ్యం. దేవుడిచ్చినవరం. అందుకే మన శాస్త్రాలు, గ్రంథాలు కూడ సంగీతం వింటే ఆహ్లాదంతో పాటు ఆరోగ్యం కూడ ప్రసాదిస్తుందని చెబుతాయి. మనదేశం ఆశ్రమాలకు కొదువ లేదు. ఏ దేవాలయం చూసినా ఆ దేవాలయంకు ఏదో రూపేణ సంగీతం కలిసి మెలిసి ఉంటుంది. గుడిలో కూర్చొని ధ్యానంతో ఆభక్తినీ సంగీతంను వింటే మన శరీరంలో నరాలకు శక్తినిస్తుంది. అందుకే పాశ్చాత్యులు సంగీత థెరపీ పేరుతో ప్రజల్లో కదలికను తెచ్చికొని జబ్బులు నయం అయ్యేట్లు చేస్తారు. ఆ ప్రక్రియ చెప్పకుండనే జరుగుతుంటుంది. మనదేశంలో 66వేల దేవాలయాలున్నాయి. ఈ దేవాలయాలు ఎంతో మందికి ఉపశమనం కల్గిస్తున్నాయి. ఏ రూపేణ చేస్తున్నాయనేది పరిశోధన వలననే తెలుస్తుంది. మనదేశంలో రెండు రకాల సంగీతం ఉంది. అందులో ఒకటి హిందుస్తాని, మరొకటి కర్నాటి. వీటిలో 66 రాగాలుంటాయి. వాటి ఉచ్చారణ బట్టి అవసరాన్ని బట్టి రసాన్ని కురిపిస్తుంటాయి.

అదే పశ్చిమ దేశాల సంగీతం వాయిద్యాలతో పాటు రాక్ డాన్స్ అని, ప్రాదేశిక్ మ్యూజిక్ అని, ట్రైబల్ మ్యూజిక్ అని వారి వారిభాష, కంఠస్వరం, సంస్కృతి స్వరాగామంలతో పలుకుతుంటాయి. ఈ నేపథ్యంలో మన ఆశ్రమాలలో కూడ రైట్ మ్యూసిక్‌తో చక్కగా నిద్రలోకి జారుకుంటారు. నిద్రే సగం వరకు శరీరాలలో నుండే బుగ్మతలను పోగొడుతుంది. ఈ విషయాన్ని ఎంతో మంది సుప్రసిద్ధ మ్యూజిషియన్స్ దీనిపై ప్రయోగాలు చేసి, రూపించారు. మన వేదాలలో కూడ సంగీతానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చి, ఫలితాలు పొందుపరచారు.

గుప్తుల కాలం శుశ్రుతుడు సంగీతాన్ని కంపోజ్ చేయడమే కాక దానికి ఒక శక్తిని నిరూపించారు.. ఈ విషయాన్ని 'చరకసంహితలో చరకుడు పేర్కొన్నారు చరకుడు మనదేశంలో ప్రప్రథమ వైద్య చికిత్సాకారుడు. ఎవరు సర్జీనీ కనుగొనకముందు సర్జని ఉపయోగించి ఎన్నో ఆపరేషన్‌లు చేసి నయం చేసినట్లు వైద్య శాస్త్రంలో పేర్కొన్నారు. ఆధునిక కాలంలో సంగీతం కూడ రోగాలను నయం చేయుటకు సంగీతంను ఉపయోగించినట్లు పతంజలి, వేదమూ తదితరులు వివరించారు.

మ్యూజిక్ థెరపీ గుండె జబ్బులకు, మంచి నడవడికకు ఎంతోగానో తోడ్పడుతుంది. అందుకే అటు పాశ్చ్యాతులు, ఇటు హిందూస్తానీయులు కూడ తమ తమ అనారోగ్యంను మ్యూజిక్ ద్వారా పారద్రోలు కొంటున్నారు. మన గ్రామాలలో సినిమాలు రాక పూర్వం బుర్రకథ, హరికథ, గొల్ల కథల ద్వారా కొన్ని వాతం వ్యాధులను పోగొట్టేవారు. ఆయుర్వేదం, నాటు మందులవారు కూడ కొని తరంగాలు వినుట ద్వార మనోల్లానం కలుగుతుందంటారు. నీటి ప్రవాహం, సూర్యోదయంల యొక్క ఆ తరంగాల ఘోషకు కొన్ని బుగ్మతలు తొలుగుతాయని నిరూపించారు. ఆ విధంగా సంగీతం ఆరోగ్యం కలిగించుటకు నిజంగా మహాభాగ్యమే!

**సిఎంపి**

# భారతదేశంలో పంచాయితీరాజ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన వివిధ కమిటీలు

1. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మరియు బహుళార్థ సాధన ప్రాజెక్టుల అధ్యయన కమిటి

   Team for the Study of Community Projects and National Extension Service (Chairman : Balwarnth Roy Mehta) 1957.

2. పంచాయితీల అధ్యయన కమిటీ ప్లానింగ్ కమిషన్ రిపోర్టు 1958

   Study team on Panchayats : Fifth evolution Report (Planning Commission) 1958.

3. పంచాయితీల గణాంకాలపై హేతుబద్ధ కమిటీ (వి.ఆర్.రావు 1960)

   Committee on Rationalisation on Panchayati Statistics

4. పంచాయితీరాజ్, కోపరేటివ్ సంస్థల అధ్యయన కమిటీ (అధ్యక్షులు - యస్.డి. మిశ్రా 1961)

   Working group on Panchayats and Co-operatives (Chairman : S.D. Mishra), 1961

5. పంచాయితీ పాలనపై అధ్యయన కమిటీ (అధ్యక్షులు - వి. ఈశ్వరన్ 1961)

   Study Team on Panchayats Raj Administration (Chairman: V. Iswaran), 1961

6. న్యాయ పంచాయితీలపై అధ్యయన కమిటి (అధ్యక్షులు - జి.ఆర్. రాజుగోపాల్ 1962)

   Study Team on Naya Panchayats (Chairman : G.R. Rajgopal), 1962)

7. పంచాయితీరాజ్ ఉద్యమంలో 'గ్రామ సభ' పనితీరుపై అధ్యయన కమిటీ (అధ్యక్షులు - ఆర్.ఆర్. దివాకర్ 1963)

   Study Team on the Position of Gram Sabha in Panchayati Raj Movement (Chairman : R.R. Diwakar), 1963

8. పంచాయితీరాజ్ బడ్జెట్ విధానాలపై అధ్యయన కమిటీ (అధ్యక్షులు - యమ్. రామకృష్ణయ్య 1963)

   Study Group on Budgeting and Accounting Procedure of Panchayati Raj institutions (Chairman : M. Ramkrishnayya), 1963

9. పంచాయితీరాజ్ ఆర్థిక సంస్థలపై అధ్యయన కమిటీ (అధ్యక్షులు - కె. సంతానం 1963)

   Study Team on Panchayati Raj Finances (Chairman : K. Santhanam), 1963

10. పంచాయితీరాజ్ ఎన్నికల అధ్యయన కమిటీ (అధ్యక్షులు - కె. సంతానం 1965)

    Committee on Panchayati Raj Elections (Chairman : K. Santhanam), 1965

11. పంచాయితీరాజ్ సంస్థల తనిఖీ మరియు గణాంకాల కమిటీ (అధ్యక్షులు - ఆర్.కె. కన్నా 1965)

    Study Team on the Audit and Accounts of Panchayat Raj Bodies (Chairman : R.K. Khanna), 1965

12. పంచాయితీరాజ్ శిక్షణా సంస్థల మూల్యాంకన కమిటీ (అధ్యక్షులు - జి. రామచంద్రన్ 1966)

    Evaluation Committee on Panchayati Raj Training Centres (Chairman : G. Ramachandran), 1966

13. ప్రణాళికా అభివృద్ధిలో పంచాయితీరాజ్ సంస్థ విధుల, అధ్యయన కమిటీ, ప్రణాళికా సంఘం 1966

    Study Team on the Role and Functions of Panchayati Raj Institutions in Planning and Development (Planning Commission, Committee on Plan Projects), 1966

14. భూ సంస్కరణల అమలులో పంచాయితీరాజ్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఏజన్సీ, భాగస్వామ్య అధయయన కమిటీ 1969

    Study Team on involvement of Community Development Agency and Panchayati Raj Institutions in the Implementation of Basic Land Reform Measures (Chairman : V. Ramanathan) 1969

15. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ పంచాయితీరాజ్ అభివృద్ధి కమిటీ 1972 (అధ్యక్షులు - ఎన్. రామకృష్ణయ్య)

    Working Group for Formulation of Fifth Five Year Plan on Community Development and Panchayati Raj (Chairman : N. Ramakrishnayya), 1972

16. బహుళార్థ సాధక ప్రాజెక్టుల పంచాయితీరాజ్‌ల కమిటీ (శ్రీమతి దయాచౌబి 1976)

    Committee on Community Development and Panchayati Raj (Chairman : Smt. Daya Choubey), 1976

17. పంచాయితీ రాజ్ సంస్థలపై అధ్యయన కమిటీ ( అధ్యక్షులు - అశోక్ మెహతా 1978)

    Committee on Panchayati Raj Institutions (Chairman : Asoka Mehta), 1978

18. గ్రామీణాభివృద్ధి దారిద్ర్య నిర్మూలనా పథకాల సమీక్షా కమిటీ (అధ్యక్షులు - జి.వి.కె. రావు 1985)

    Committee on Review the Existing Administrative Arrangement for Rural Development and Poverty Alleviation Programmes (Chairman : G.V.K. Rao), 1985

19. ఎల్.ఎన్ సింఘ్వీ కమిటీ

    L.N. Shingvi Committee On Panchayat Raj

20. పి.కె. తుంగన్ కమిటీ
P.K. Thungan Committee

21. 73వ రాజ్యాంగ సవరణ
73rd Constitution Amendment

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయితీరాజ్‌పై ఏర్పాటు చేసిన వివిధ కమిటీలు**

- హైపవర్ కమిటీ ఆన్ ఆర్గనైజేషన్ ఆఫ్ పంచాయితీరాజ్ బ్లాక్స్
- హైపవర్ కమిటీ ఆన్ పంచాయితీరాజ్ 1964
- హైపవర్ కమిటీ ఆన్ పంచాయితీరాజ్ 1972
- పంచాయితీరాజ్ సంస్థల అధ్యయన కమిటీ 1981

**పంచాయితీరాజ్ పై ఏర్పాటు చేయబడిన ఇతర కమిటీలు**

- ఎన్. రామచంద్రారెడ్డి కమిటీ ( 1965 )
- యం.టి.రాజు కమిటీ (1968)
- జలగం వెంగళరావు కమిటీ (1968)
- బి.పి.ఆర్. విఠల్ కమిటీ (1992)

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పంచాయితీరాజ్ చట్టాలు**

- 1964 ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయితీ చట్టం
- 1986 ఆంధ్రప్రదేశ్ మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్, జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి చట్టం.
- 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం.

**అపార్డు**

# ఆనాటి బంజరు భూమి ఈ నాటి బంగారు భూమి

**రామచంద్రపురం మండలం నెత్తకుప్పం గ్రామపంచాయితీ ఎల్.వి.పురం గ్రామానికి చెందిన 11 మంది ఎస్.టి.యానాది కుటుంబాలకు చెందిన బంజరు భూమి 28 ఎకరాలు 85 సెంట్లను ప్రభుత్వాం 1974 సంవత్సరంలో ఇచ్చింది. ఈ ఎస్.టి. కుటుంబాల వారందరూ అడవికి వెళ్ళి తెచ్చే అటవీ పలసాయంతో జీవనం సాగించేవారు వారికి ఇచ్చిన ప్రభుత్వ భూమి అంతా ముళ్ళ పొదలతో రాళ్ళు రప్పలతో, గుట్టలతో కూడుకొని వ్యవసాయానికి వీలుకాని స్థితిలో సుమారు 35 సంవత్సరాలు నిరుపయోగంగా వుండినది.**

ఈ భూమిని ఇందిరప్రభ మరియు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద అభివృద్ధి చేయటానికి నెత్తకుప్పం గ్రామ పంచాయితీ గ్రామసభలో చర్చించగా, సదరు సర్పంచి విముఖత చూపి, గ్రామపంచాయితీ తీర్మానం ఇవ్వలేదు. మండల స్థాయి అధికారులు శ్రీ శోభన్‌బాబు, ముఖ్యంగా శ్రీ గోపిచంద్, ఎ.పి.డి యస్.టి. ల పొలాలను సందర్శించి పనులను గుర్తించి, సర్పంచికి వివరించడమైనది. అయినప్పటికీ సర్పంచి గ్రామపంచాయితీ తీర్మానం ఇవ్వలేదు. మండల పరిషత్తు తీర్మానంతో ప్రతిపాదన పనులకు అంచనాలు తయారుచేసి డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్‌కి పంపడం జరిగింది. ఈ ప్రతిపాదనలను ఆయన పరిశీలించి కలెక్టరు దగ్గర మంజూరు చేయించి వెంటనే పంపడం జరిగింది.

పరిపాలనా మంజూరు అయిన వెంటనే, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ క్రింద ముళ్ళ కంపలు, మొద్దుల తొలగింపు పని మొదలైంది. ఎస్.టి కుటుంబాల వారందరు కూడా వారి భూమి అభివృద్ధి చేసుకొనుటకు ఉత్సాహం చూపించి చేసుకున్నారు. వారు చేసిన పనికి ప్రతివారం పోస్టాఫీసు ద్వారా చెల్లింపులు జరిగాయి. జరుగుతున్న అభివృద్ధిని చూసి, యానాదులు, ఇదివరకు ఎప్పుడు ఇంత వేగవంతమైన అభివృద్ధిని చూడలేనని హర్షం వ్యక్తం చేశారు. మనుషులు చదును చేయలేని భూమిని ఇందిరప్రభలో యంత్రాల ద్వారా చదును చేయించి, రాళ్ళు తీయటం, మట్టి కట్టలు వేయడం జరిగింది. అప్పటికి భూమి అంతా కూడా ఏదో ఒక పంట వేసుకోవటానికి అనుకూలంగా తయ్యారైంది. తరువాత గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా భూమిని అంతా ట్రాక్టర్ ద్వారా దున్నించి, మామిడి మొక్కల పెంపకం కోసం గుంతలు త్రవ్వి, మామిడి మొక్కలు నాటటం జరిగింది. ఇప్పుడు ఎస్.టి.లకు సంబంధించిన బంజరు భూమి అంతా మామిడి మొక్కలతో వనంలాగా తయ్యారైంది. మొక్కల మధ్యలో అంతర పంటలకు చెల్లింపుల ఆసరాతో, ఒకసారి వేరుశెనగ పండించి రైతులు ఆదాయాన్ని పొందారు. మామిడి మొక్కలకు నీళ్ళు పోసుకుంటూ చెట్లను కాపాడుతున్నారు. తరువాత వారి కొరకు బ్లాకులో ఉపాధి పథకం ద్వార 3 బోర్లను వేయించడం, విద్యుదీకరణ పనులు జరిగాయి. వారి పొలాలలో నీటి కుంటల త్రవ్వకం జరుగుతోంది. మామిడి మొక్కల సాగులో బిందు సేద్యం కోసం పనులు చురుకుగా జరుగుతున్నాయి.

దీనికి తోడు వారి పొలాలకు దగ్గరలోనే ఒక ఊట చెరువును మంజూరు చేయించి, వారికి రోజువారీ జీవనోపాధికి, నీటి నిర్వ కొరకు చెరువు పని మొదలు పెట్టారు. రాతికటవలు, గెనాలకు రాతి కట్టడం పనులు జరుగుటకు సిద్ధంగా వున్నవి. ఇప్పటి వరకు ఈ భూముల సమగ్ర అభివృద్ధి కొరకు చేసిన ఖర్చు వివరాలు :

1. **గ్రామీణ ఉపాధి హామీ పథకం :**
   పొదలు తొలగించుట, భూమి చదును, రాతి కట్టడాలు, మామిడి మొక్కల పెంపకం. రూ. 12,46,722.00
2. **ఇందిరప్రభ సమగ్ర భూముల అభివృద్ధి (సిఎల్‌డిపి) :**
   యంత్రాలతో భూముల చదును, 3 బోర్లు వేయటం, విద్యుదీకరణ, మోటార్లు అమర్చటం, వివరాలు తెలిపే బోర్డు నిర్మాణం. రూ. 5,71,866.00
3. **ఎ.పి.యం.ఐ.పి ద్వారా :**
   బిందు సేద్యం రూ. 2,21,200.00

ప్రస్తుతం రెండవసారి వేరుశెనగ పంట పనులు చురుగ్గా సాగుతున్నాయి. రెండు సంవత్సరాల క్రితం నిరుపేద కూలీలుగా వున్న 11 మంది ఎస్.టి. కుటుంబాలు ఇప్పుడు రైతులుగా మారారు. వారు ఈ పొలాలలో ఎప్పటికీ పంటలు పండిస్తూ మామిడి మొక్కలను సంరక్షిస్తామని తెలిపారు. ఈ భూములలోని పండ్ల మొక్కలకు బిందు సేద్యం ద్వారా నీటి సదుపాయాన్ని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖా ప్రారంభించారు. ఈ పథకాల ద్వారా వారి పొలంలో పని చేసినందుకు వారికే డబ్బులు ఇస్తున్నందుకు, జీవనోపాధి లభించినందుకు, భూమి అభివృద్ధి అయినందుకు లబ్ధి పొందిన కుటుంబాల వారు ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



# భారతీయ రాజనీతి తత్త్వంలో గాంధేయవాదం

**భారత రాజనీతి తత్త్వవేత్తలలో మహాత్మాగాంధీకి ఒక విశిష్టమైన స్థానముంది. రాజకీయ రంగంలో ప్రముఖ పాత్ర వహించి కూడా మహాత్ముడుగా పరగణింపబడడం ఆయనలోని విశేషం. గాంధీజీ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు. ఆయన ఒక తత్త్వవేత్త, సంఘ సంస్కర్త, న్యాయవాది. ఆధునిక ప్రపంచంలో ప్రజలెదుర్కొంటున్న రాజకీయ ఆర్థిక, సామాజిక సమస్యలను ప్రాచీన మత సిద్ధాంతాల ద్వారా పరిష్కరించడానికి ఒక నూతన మార్గాన్ని చూపడంవల్ల గాంధీజీ సిద్ధాంతాలు విశ్వజనీమైనవి.**

సామాన్య జీవితం గడిపిన మహాత్మాగాంధీ పరిస్థితుల ప్రభావం వల్ల రాజకీయాలలో ప్రవేశించాడు. సత్య స్వభావం, నిష్కాపట్యం, పట్టుదల, పరిశ్రమ, చాతుర్యాలతో తన కార్యక్రమాన్ని నిర్వహించాడు. మనోబలం, ఆత్మశక్తి ద్వారా పరిణామాత్మక ప్రక్రియవల్ల మానవాతీతుడైనాడు. జ్ఞానిగా, బోధకుడుగా విశ్వమంతటా శ్లాఘింపబడ్డాడు. రాజకీయాలను పరిశుద్ధపరచడం, అహింసా మార్గంద్వారా సుస్థిర శాంతిని నెలకొల్పడం, మానవ స్వేచ్ఛను పునర్వ్యవస్థీకరించడం మానవ శ్రమ, అంతస్తులను పునస్థాపనం చేయడం మహాత్మాగాంధీ కర్తవ్యాలు.

మహామేధావి, మానవతావాది ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఆనాడే అన్నారు. ‘‘గాంధీలాంటి మనిషి ఒకరు వాస్తవంగా ఈ భూమ్మీద జీవించాండంటే, బహుశ భవిష్యత్తరాల్లో ఎవరూ నమ్మకపోవచ్చు. ఐన్‌స్టీన్ వ్యాఖ్యానికి కారణం వేరు. భారతీయులకు బద్ధశత్రువులైన బ్రిటీష్ పాలకులను కూడా ద్వేషించని గాంధీ మనస్తత్వాన్ని చూసి అబ్బురపడి ఐన్‌స్టీన్ ఆ మాటలన్నారు. కేవలం గాంధీగారి అహింస మంత్రమే స్వరాజ్యం తెచ్చిపెట్టిందని ఎవరూ అనరు. నిజానికది జాతీయోద్యమానికి పరిమితమైన నినాదం కాదు. క్రీస్తుకు పూర్వం కొత్తగా తలెత్తిన రాచరికం కత్తుల కింద గణతంత్ర వ్యవస్థలు చిన్నాభిన్నమవుతున్న దశలో గౌతమబుద్ధుని ‘అహింస’ సిద్ధాంతం ప్రచారమైందని గుర్తుచేసుకోవాలి. ఆనాడది ఎంతసంబద్ధమో, వలసవాదాన్ని వదుల్చుకోదలచిన భారతజాతికి గాంధీ ఆ మార్గాన్ని గుర్తు చేయడమూ అంతే సమంజసం. బ్రిటీష్‌వారిని ఎదిరించడానికే కాదు. ఆ తరువాత మనల్ని మనం పాలించుకోవాడానికి అదే ఉత్తమ మార్గం అన్నారాయన. ‘రాజ్యాంగ యంత్రం’తో అవినాభావంగా కలిసి ఉండే హింసను క్రమంగా తగ్గించడం సాధ్యమని ఆయన నమ్మారు.‘సంఘంలోని హింసాత్మక శక్తులను అహింసాయుల మార్గంలో అదుపుచేసే శక్తి మనకు చేకూరినప్పుడే హింసారహితమైన స్వయం పరిపాలన నెలకొంటుందని’ చాలా స్పష్టంగానే చెప్పారు.

మహాత్మాగాంధీ మాటలు, చేతలు చాలా వరకు సాంప్రదాయం అనే మాట ఎంతో నిజం. కానీ సాంప్రదాయంలో ప్రతీదీ గొప్పదేననే మొండి వాదన ఆయన చేయలేదు. ‘న్యాయానికి, హృదయమతానికి వ్యతిరేకమైన ఏ సాంప్రదాయన్నయినా సంతోషంగా వదిలేయాల’ని ఉద్భోధించినది కూడా ఆయనే. ప్రజలను తనదైన మార్గంలో నడిపించదలచిన నాయకులెవరైనా, ఆ ప్రజల సాంప్రదాయాన్నే

త్రోసిరాజన లేరు. అతి సనాతన చరిత్ర కలిగిన భారతదేశంలో అది అసాధ్యమే గాక, అవాంఛనీయం కూడా. ప్రాచీనమైన చారిత్రక నేపథ్యంతో, ప్రజలు నిత్యం ఉపయోగించే పలుకుబడులతో, వారికి ఇష్టమైన మంచి సాంప్రదాయాల ఉదాహరణలతో "మాట్లాడడం", గాంధీజిలో కనిపించే గొప్ప గుణం, భాషలో, వేషంలో చివరికి పోరాట పద్ధతుల్లో కూడా జనంతో మమేకమయ్యాడు. 'రామరాజ్యం' వంటి మాటలు, గ్రామీణ జీవితంపై నొక్కిచెప్పడం, అంతా దానిలో భాగమే. ఇది ఆయన ప్రజలతో మాట్లాడడానికి ఎంచుకున్న "భాష" మాత్రమే కాదు తన విశ్వాసం కూడా. పరమత సహిష్ణత భారతీయ సాంప్రదాయంలోనే ఉందన్న విషయం ఆయన గ్రహించారు. ఉదాహరణకు భగవద్గీత ఏమిటి, బౌద్ధ జైనాలతో సహా ఎన్నెన్ని భావధోరణులు దానిలో కలగలిశాయి? భగవద్గీత పవిత్ర గ్రంథంగా భావించే "హిందూ మతవాదులు" ఆ సంగతి గుర్తించారు. గాంధీజీ "మతానికి " కి భగవద్గీత ఒక పునాది మాత్రమే. టాల్‌స్టాయ్ వంటి బుద్ధి జీవుల ఆలోచనలను ఆయన ఆవాహన చేశారు.

భగవద్గీత ఆనాటికి ప్రాచుర్యం పొందిన పలు "మతా" లను, భావన వీచికలను తనలో ఇముడ్చుకుంది. గాంధీజీ కాలంలో ప్రాచుర్యం పొందిన పలు మతాల, భావాల నుంచి ఉత్తేజం పొందారు. పలు మతాల ప్రజల మధ్య ఐకత్యను, పరస్పర సహనాన్ని బోధించారు. గత చరిత్రలో ప్రతిసారీ అలాంటి ఐక్యత కుదిరినప్పుడే రాజ్యాల పురోగమించాయని గుర్తించారు. భారతదేశంలో తలెత్తుతున్న మత వైషమ్యాలు ఎంత వినాశహేతువు కానున్నాయో అర్థం చేసుకని బాధపడ్డారు. "పరస్పర సహనమే పరమోత్తమధర్మ" మన్నారు గాంధీజీ. "ధర్మో రక్షతి రక్షిత:" అనే మాట నిజమే. కానీ దేశాలను బట్టీ, కాలాలను బట్టీ ధర్మం మారుతుంది. విభిన్న ధర్మాలు, మతాలు ఏర్పడుతాయి. పరధర్మ సహనమే అన్ని ధర్మాలలోను ఉత్తమమని పేర్కొన్నాడు.

## గాంధేయవాదం

ఇజమ్ అంటే ఒక ప్రత్యేక సిద్ధాంతమని అర్థం. అవి ఆధునిక సమస్యలకు ప్రాచీన పరిష్కారాలు సూచిస్తాయి. గాంధీ సూత్రాలలో "ఇజమ్" అనేది లేదు. తన అభిప్రాయాలే అంతిమమని గాంధీ ఎన్నడూ ప్రకటించలేదు. సత్యాన్వేషణే ఒక దృక్పథంగా మాత్రమే ఉంటుంది. సత్యం,అహింస అనే ప్రధాన సూత్రాలపై అతని సర్వ కార్యకలాపాలు ఆధారపడతాయి. వ్యక్తి సామాజిక, నైతిక, భౌతిక జీవితానికి ఈ సూత్రాలను వర్తింపచేయడంలోనే అతని ప్రజ్ఞ ఇమిడి ఉంది. వ్యక్తి, సంఘం ఒకదానిపై మరొకటి చర్య కలిగి ఉంటాయని భావించాడు. అందువల్ల మత, రాజకీయ, ఆర్థిక 'ఇజాల' అన్ని రకాలకు గాంధీజీ అభిప్రాయాలు సమానంగా వర్తించేటట్లు ఉంటాయి.



గాంధీ రాజకీయ భావాలు ఆయన ఒక క్రమపద్ధతిలో ఇచ్చినవి కావు. ఆయన ఉపన్యాసాల నుంచి, రచనల నుంచి మనం ఒక చోట పొందుపరుచుకోవాలి. పాశ్చాత్యుల మాదిరిగా గాంధీ తన ఆర్థిక, రాజకీయ అభిప్రాయాలను ఒక క్రమపద్ధతిలో ఇవ్వలేదు. అట్లా ఇవ్వాలనే ఉద్దేశం కూడా ఆయనకు లేదు. ఆ ప్రయత్నమూ చేయలేదు. అసలు ఆయనకు తీరికా లేదు. తార్కిక పద్ధతులు గాని, శాస్త్ర విజ్ఞాన నియమావళిని గాని అవలంబించి తన రాజకీయ భావాలను సిద్ధాంతరీత్యా చెప్పలేదు. కానీ గాంధీయిజంలో మాత్రం అత్యంత విలువైన ఆర్థిక రాజకీయాలలో భావాలున్నాయని అంగీకరించక తప్పదు. ప్లేటో మోస్తరుగానే గాంధీ కూడా అధికార రాజకీయాలను ఖండించారు. ఆత్మశుద్ధితో స్వాతంత్ర్యం సంపాదించవచ్చునని ఇద్దరూ చెప్పారు. గాంధేయ రచనలను క్షుణ్ణంగా పరిశోధిస్తే ఈ విషయాన్ని గురించి ఒక శాస్త్రీయ గ్రంథమే రాయవచ్చు. కాని గంభీరమైన గాంధీ జీవితం నుంచి అనేక రాజకీయ భావాలు క్రోడీకరించడానికి వీలున్నది. ఏ ఇతర రాజకీయ శాస్త్రజ్ఞుడు కూడా గాంధీ వలె తన రాజకీయాభిప్రాయాలను తన జీవితంలో ప్రయోగించి చూపలేదు. ఆయన రాజకీయ భావాలు ఒక మనదేశానికే కాక ప్రపంచానికి కూడా నూతన సందేశాన్ని ఇచ్చాయని చెప్పవచ్చు. స్వరాజ్యానికి నైతికపరమైన పునాది ఉండాలని ఆయన చెప్పిన మాటలలో ఎంతో గూఢార్థం ఇమిడి ఉంది. నేడు కాకపోయినా అనతి కాలంలో గాంధేయ సిద్ధాంతాలే మనకు మార్గదర్శకాలవుతాయని చెప్పవచ్చు. ఇటువంటి మహాపురుషుడ భారతదేశంలో తిరిగి జన్మించడానికి కొన్ని యుగాలు పడుతుందని చెప్పవచ్చు.

గాంధీవాదం అంటూ ప్రత్యేకంగా ఏదీ లేదు. అయితే ప్రజలకు ఆదర్శవంతమైన జీవన విధానాన్ని, నైతిక విలువల ప్రాధన్యతలను తన రచనలలో పేర్కొనడమే గాకుండా, అతడు నిజజీవితంలో కూడా ఆ విలువల పరిరక్షణకు ఎప్పుడూ త్రికరణ శుద్ధిగా కృషి చేశాడు. తద్వారా భావది తరాలవారికి, ప్రపంచ రాజకీయ వేత్తలకు మార్గదర్శకుడైనాడు. ఆయన భావాలలో కొన్ని మన రాజ్యాంగంలోని నాల్గవ భాగంలో చోటు చేసుకున్నాయి. అవి గ్రామపంచాయితీల అభివృద్ధికి కుటీర, చిన్న పరిశ్రమల ప్రాధాన్యత, పశు పోషణ, గోసంరక్షణ మొదలైనవి.

ఎడ్వర్డ్ ఆర్నాల్డ్ అనువదించిన 'భగవద్గీత' చదివినప్పటినుంచి అదే గాంధీజీకి ఆధ్యాత్మిక సంప్రదింపు గ్రంథమై ఉండేది. అతని దృక్పథాన్ని వికసింప చేయడంలో గీత అగ్రస్థానం వహిస్తుంది అదే అతనిని కర్మజీవిగా మార్చి వేసింది. ఫలితాలు ఆశించకుండా పోరాటం సాగించిన క్రియానుభవశాలి మహాత్మాగాంధీ. జాన్ రస్కిన్ రచించిన "అన్ టూ దిస్ లాస్ట్" గ్రంథం గాంధీ దృక్పథాలను ప్రభావితం చేసింది. "ఈ గ్రంథం నా జీవితంలో మలుపు బిందువును గుర్తిస్తుంది" అని గాంధీ అన్నాడు. దాని నుంచి మూడు ఆదర్శాలను గ్రహించాడు. 1. పొదుపరితనం, 2. వృత్తి గౌరవం, 3. శ్రమ జీవితం, శాసనోల్లంఘనంపై

హెన్రీ డేవిడ్ థోరో రాసిన వ్యాసాన్ని పరిపూర్ణ సిద్ధాంత గ్రంథంగా పరిగణించాడు. ఈ వ్యాసం గాంధీజీ మీద ప్రగాఢ ముద్రవేసింది. "ది కింగ్‌డమ్ ఆఫ్ గాడ్ ఈజ్ వితిన్ యూ" అనే టాల్‌స్టాయ్ రచన గాంధీజీ అత్యంత ప్రభావం చూపింది. గాంధీజీ అహింసా సిద్ధాంతాలలో అచంచలమైన నమ్మకాన్నేర్పర్చుకొన్నారు.

## గాంధీ దృక్పథం

మొదట దక్షిణాఫ్రికాలోను, తరవాత భారతదేశంలోను, కార్యంగా ఏర్పర్చుకొన్న రాజకీయ సాంకేతిక నిపుణుడిగా గాంధీ పనిచేశారు. అతడు సృజించని, ప్రభావితం చేయని జీవిత ప్రకరణమే లేదు. మానవ జీవితం క్రియాబద్ధం చేసేటందుకు విభిన్న రంగాలలో అహింసా మార్గాన్ని అమలుపరిచేందుకు నవ్యనైతిక వ్యూహాన్ని గాంధీ రూపొందించారు. వ్యక్తిపరంగా సమాజ పరంగా ఒకే నైతిక ప్రమాణాలుండాలని విశ్వసించారు. సత్యం, అహింసలను కేవలం వ్యక్తిగత అభ్యాసం కోసమే కాక సంఘాలు, సంస్థలు, జాతులు ఆచరించవలసిన మార్గదర్శకాలని చెప్పారు. వ్యక్తికి అంతర్ స్వేచ్ఛతో పాటు, బాహ్యస్వేచ్ఛ ఉండాలి. ఈ రెండింటిలోను నైతికత స్వతసిద్ధంగా ఉండాలి. వ్యక్తి, సమాజం పరస్పరం చర్య, ప్రతిచర్య కలిగి ఉంటాయి. ఆధ్యాత్మిక శాసనం సామాన్య జీవిత కార్యకలాపాలద్వారా తనను తాను వ్యక్తపరుస్తుందని గాంధీ భావించారు. ఆ విధంగా గాంధీ దృక్పథం సామాన్య మానవ జీవన స్థాయికి చేరుకుంది.

గాంధీ రాజకీయ సూత్రాలు, భావాలు అతని ప్రసంగాలలోను, వివిధ పత్రికలలోను వెలువడ్డాయి. సత్యాగ్రహ విధానం, అహింసా మార్గం, మతం, రాజకీయాల అనుబంధం నుంచి ఫలితాలకోసం మంచి పద్ధతులు, సంపద సంరక్షణ మొదలైనవి గాంధీ భావాలు.

## రాజకీయాలు - మతం

గాంధీజీ రాజకీయాలను మతం నుంచి వేరు చేయలేదు. ఆయన మతాన్ని విశాల దృక్పథంతో చూసి రాజకీయాలకు ఆధ్యాత్మికతను ఆపాదించాడు. రాజకీయాలతో మతానికి ప్రమేయం అక్కర్లేదనే వారికి మతమంటే ఏమిటో తెలియదంటారు. మతమంటే ఆయన దృష్టిలో ఆత్మ జ్ఞానం. గాంధీజీ సత్యాహింసల సమ్మేళనమే మతమని నమ్మారు. సత్యమే నా దైవం, ఆయనను చేరుకోవడానికి అహింస ఒక్కటే పరమ సాధనం అంటారు. మతం లేని రాజకీయాలు గాంధీజీ దృష్టిలో మరణ సదృశ్యాలు. అయితే గాంధీ మతం ఏ ఒక్క మతానికి చెందింది కాదు.



ఆయన సర్వాంతర్యామి అయిన దేవుడిని నమ్మాడు. మతం మానవునిలోని నైతిక విలువలను పెంచుతుంది. కాబట్టి రాజకీయాలలో మతం ఆవశ్యకతను గురించి ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుతం ఆచరణలో ఉన్న 'మాకియవెల్లి' కుటిల రాజకీయాలకు స్వస్తి చెప్పి కుల, మత, జాతి, వర్గ విచక్షణ స్వేచ్ఛాయుత మతాన్ని ఆయన అంగీకరించారు. మానవజాతి ప్రేమ అతని మతం కాబట్టి అది విశ్వజనీనతను సంతరించుకున్నది. నిన్ను నువ్వెంతగా ప్రేమిస్తావో పొరుగు వానిని కూడా అంతే ప్రేమించు అన్న బైబిలు సూక్తికి గాంధీ నీచుట్టూ ఉన్న ప్రతి వస్తువు నీ పొరుగువాడే అన్న భావాన్ని జోడించారు.

రాజకీయ లక్ష్య సాధనలో జయాపజయాలు న్యాయాన్యాయాలు అనివార్యం కాబట్టి లక్ష్యసాధన కన్నా సాధన మార్గాలకే గాంధీజీ ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. ఇక్కడే కార్ల్‌మార్క్స్‌కి గాంధీజీకి గల తేడా. ఇద్దరిదీ వర్గ రహిత, రాజ్య రహిత సమాజ స్థాపనే పరమ లక్ష్యమైనప్పటికీ మార్గాల విషయంలో వారిద్దరి మధ్య విభేదం ఉంది. మార్క్సిస్టుల దృష్టిలో మహత్తరమైన లక్ష్యం కోసం కృషి చేస్తున్నప్పుడు సాధన మార్గాలకు అంతగా ప్రాముఖ్యం ఉండనవసరం లేదు. కానీ గాంధీజీకి లక్ష్యం, సాధనమార్గాలు రెండూ పవిత్రమైనవిగా ఉండాలి. ఆయన దృష్టిలో లక్ష్యాల గొప్పతనం వాటి సాధన మార్గాలలోనే ఉంది. లక్ష్యం కన్నా సాధన మార్గాలకు ఆయన ఇంత ప్రాధాన్యం ఇవ్వడానికి కారణం ఏమంటే మనిషి కృషి చేయగలడే కాని ఫలితం అతని చేతిలో లేదు. అందుకే లక్ష్యం కన్న లక్ష్య సాధన మార్గాలు మహోన్నతంగా ఉండాలి. అంతేకాక లక్ష్యం సాధన మార్గాల నుంచే ఉద్భవించింది. కాబట్టి విత్తును బట్టి వృక్షం ధర్మాలున్నట్లు మార్గాలను బట్టే లక్ష్యం ఔన్నత్యం ప్రస్ఫుటమవుతుందని ఆయన భావన, ప్రపంచ శాంతికి మారణాయుధాల ఉత్పత్తే ముఖ్య మార్గమని భావించే నేటి అగ్రరాజ్యాల నీతిబాహ్యమైన ధోరణికి ముందు చెప్పిన గాంధీజీ అభిప్రాయాలు తగిన సమాధానం చెప్పగలవు.

రాజకీయాలకు మతమే పునాది గాంధీ వాదన. చాలామంది మతమనేది వ్యక్తిగతమైనదనీ అతని ప్రజాజీవితానికి దానికి సంబంధం లేదని అంటారు. కానీ ఇటువంటి విభేద కల్పనంలో గాంధీజీకి ఏమాత్రం నమ్మకం లేదు. అతి వినయంలో రాజకీయాలకు మతానికి ఏ మాత్రం సంబంధం లేదనే వాడికి మతమంటే సరిగా అర్థం తెలియదని గాంధీ, విద్యావంతులందరూ తనతో ఏకీభవించారా లేదా అన్న విషయం తనకు అప్రస్తుతమన్నారు గాంధీ. ఆయనకు దేవుని మీద అపరితమైన విశ్వాసం ఉండేది. ఆయనకు సహనం కూడా హెచ్చుగానే ఉండేది. కాబట్టి రాజకీయాలకు మతం పునాది అని గాంధీ చెప్పినప్పుడు మానవుని అభివృద్ధికి శ్రేయస్సుకు అని మాత్రమే అర్థం చేసుకోవాలి. మతాలు మనలోని పశుత్వాన్ని నశింపజేసి మైత్రి నెరపి వ్యక్తులలో పరస్పరం సహకారం పెంపొందిస్తాయని తెలుసుకోవాలి. ప్రపంచాన్ని అంతా పోగొట్టుకోవచ్చు గాని ఆత్మను పోగొట్టుకోకూడదు అన్న బైబిల్ సువార్తను గాంధీ కూడా అంగీకరించారు. పంచాయతీ రాజ్యమన్నా, రామ రాజ్యమన్నా దానికి నిజమైన పునాది మతమే అని చెప్పారు. మతమంటే సంఘసభ్యులంతా దేవుని చట్టాలను తుచ తప్పకుండా పాటించడమే గాని పరస్పర మత ద్వేషం, పరమత


అసహనం కాదన్నారు. అంతేకాదు మూఢ విశ్వాసాలు, మూఢాచారాలు మతం కాదన్నారు. మతానికి నిజ లక్షణం ప్రేమ అన్నారు. సంఘం నుంచి మతాన్ని వేరు చేసి అది పనికి రానిదని భావించడం సంఘ విధ్వంసనమేనని చెప్పారు. మతాన్ని బట్టి ఎవరికీ ఏ ప్రత్యేకమైన సదుపాయాలు చేయనక్కర లేదన్నారు. వ్యక్తి బాహ్యాంతర జీవితాలకు సన్నిహిత సంబంధమున్నదన్నారు. నైతిక జీవనమే జీవితమన్నారు. రాష్ట్రం మత ప్రమేయం లేనిదిగా ఉండాలన్నారు. మతం విషయంలో ఎవరినీ బలవంతం చేయరాదన్నారు. భారతదేశం మత ప్రమేయం లేని లౌకిక రాజ్యమని ప్రభుత్వానికి ప్రమేయం లేదని చెప్పడం ప్రస్తుత కాలంలో వింటున్నాం. దీనికి ఆధారంగా గాంధీ సిద్ధాంతమనే చెప్పవచ్చు.

## ధర్మ కర్తృత్వం

'ధనమూలమిదం జగత్' అనే దోపిడీ విధానానికి ఆలవాలమైన పెట్టుబడీదారీ వ్యవస్థను, ఇటు హింసతో, వర్గ ద్వేష పునాదులపై ఏర్పడ్డ సోషలిస్టు సమాజాలను తూలనాడారు. వాటి విషపూరిత ప్రభావాలకు శాంతియుత సమాజ స్థాపన కోసం ధర్మకర్తృత్వాన్ని బోధించారు. ప్రస్తుత పెట్టుబడిదారీ సమాజ వ్యవస్థను సమ సమాజ వ్యవస్థగా మార్చడానికి గాంధీజీ ప్రవచించిన ధర్మకర్తృత్వ సిద్ధాంతం సాధానంగా ఉపయోగపడుతుంది. ఉత్పత్తి సాధనాలు, ఆర్థిక వనరులు సమాజానికి చెందుతాయే తప్ప వ్యక్తులకు చెందవన్నారు. వీటిని వ్యక్తి వర్గ ప్రయోజనాల కోసం కాకుండా సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలన్నారు. అవసరానికి మించిన వ్యక్తిగత ఆస్తులకు యజమాని కేవలం ధర్మకర్తగా మాత్రమే వ్యహరించాలి.

ఏ విధంగా కనీస వేతనాన్ని నిర్ణయిస్తారో ఆవిధంగా గరిష్ఠ సంపదను కూడా నిర్ణయించాలిని గాంధీజీ అంటారు. మానవుల ప్రాథమికావసరాలను తీర్చే ఉత్పత్తి సాధనాలు ప్రజాబహుళ్యం ఆధీనంలో ఉన్నప్పుడు ఈ ఆదర్శ సమాజ స్థాపన సాధ్యమవుతుందని ఆయన భావం. భగవంతుని సృష్టియైన ఈ సాధనలు అందరికీ సమానంగా అందుబాటులో ఉండాలి తప్ప కొందరు వ్యక్తులకు దోపిడీ సాధానంగా ఉపయోగపడకూడదు. ఇది నేడు అందరూ కోరుకుంటున్న సోషలిస్టు సమాజం కూడా.

ధర్మకర్తృత్వ సిద్ధాంతం రాజకీయ ఆర్థిక వ్యవస్థకు గాంధీ చేసిన ముఖ్యమైన సేవ అని చెప్పవచ్చు. శాసనసభ ధర్మకర్తృత్వ విధానాన్ని బలపరచడానికి వినియోగం కావలసి ఉన్నదని గాంధీ తనకు ధనిక స్నేహితులెందరో ఉన్నందుకు గర్వించేవారు. 1931లో ఢిల్లీలో వాణిజ్య సంఘంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పేదవారికి కర్షకులకు దోహదమిస్తున్నా, ధనికులు, జమీందార్లు అంతరించాలిని అభిప్రాయం కాదని, వారందరూ పేదవారికి తోడ్పడాలని చెప్పారు. గాంధీ చెప్పినట్లు సంఘంలో జీవిస్తున్నప్పుడు ధనికులు కొన్ని లాభాలను త్యజించాలని, రాజులు కూడా ప్రజలకు సేవకులై ఉండాలని చెప్పారు. దీనివల్ల రెండు విధాలైన లాభాలుంటాయి. మొదటిది, పెట్టుబడిదారుల వ్యాపార సామార్థ్యాన్ని, వారి అనుభవాన్ని సమాజం ఉపయోగించుకోవచ్చు. వారి ప్రతిఫలం పోను మిగిలిన లాభమంతా సమాజం అనుభవించవచ్చు. ఇంక ఒకటి రెండు ఉంటుంది.



బలహీనుల ద్వారా రాజ్యాధికారం పొందినపుడు దోపిడీ విధానముంటుంది. ధైర్యస్థులైన ప్రజల నుండి అధికారం పొందినపుడు నాణ్యమైన ప్రజాస్వామ్యం ఉంటుంది.

గాంధీజీ ఉద్దేశంలో రాజ్యం దానంతటది తుది గమ్యస్థానం కాదు. మానవ సంక్షేమాన్ని వృద్ధిపరిచే ఇతర సంస్థల మాదిరిగా రాజ్యం కూడా ఒక సంస్థ. వ్యక్తి పరిమిత విధేయతను పొందుతుంది. ప్రజల సార్వభౌమాధికారానికి నైతికత్వముండాలి. రాజ్య విధానాలు అనైతికమైనపుడు అహింసాత్మక మార్గాల ద్వారా రాజ్యాధికారాన్ని ప్రతిఘటించే హక్కు ప్రతీ వ్యక్తికి ఉంది. ఈ హక్కు ఉన్నప్పుడే అది యదార్థమైన స్వరాజ్యం అవుతుంది. గాంధీజీ బోధనలు నిర్విరామ అపాయం అరాచకంతో ఇమిడి ఉన్నాయని తోస్తుంది.

రాజ్యానికి అనంతమైన అధికారం ఉండడాన్ని గాంధీజీ తిరస్కరించాడు. రాజ్యప్రమేయం లేకుండా లక్ష్యాలను సాధించుకునే జాతి యధార్థమైన ప్రజాస్వామ్యంగా ఉంటుంది. రాజ్యాధికారం ఎంత తక్కువగ ఉంటుందో వ్యక్తికి నైతిక స్వాతంత్ర్యం అంత ఎక్కువగా ఉంటుంది. అదే యధార్థమైన స్వరాజ్యం అవుతుంది. అందుకే గాంధీ స్వయం సమృద్ధిగా ఉండే గ్రామ సమాజాల స్థాపనను సమర్థించాడు. పంచాయతీలు గ్రామ నిర్వహణ సాగిస్తాయి. జిల్లా నిర్వహణ యంత్రాంగాన్ని గ్రామాలు ఎన్నుకుంటాయి. రాష్ట్ర నిర్వహణను జిల్లాలు ఎన్నుకుంటాయి. గాంధీ పరోక్ష ఎన్నికల విధానాన్ని సూచించారు. ఎన్నికలలో పోటీకి నిలబడే అభ్యర్థులు స్వార్థరహితంగాను, నిజాయితీగాను, సామర్థ్యంగాను ఉండాలని గాంధీ సూచించాడు.

గాంధీజీ వర్ణించిన రాజ్యం అంతర్గతంగా స్వేచ్ఛ పొందుతుంది. బహిర్గతంగా అహింసాత్మక విధానమవలంబిస్తుంది. వర్గ, వర్ణ విచక్షణ లుండవు. స్వేచ్ఛ దినదినాభివృద్ధి పొందుతుంది. రాజ్యంలో అంగాలన్నీ స్వేచ్ఛాపూర్వక స్వాతంత్ర్యంతో ఉంటాయి. రక్షక శాఖ సేవక కర్తవ్యాలను నిర్వహిస్తూ హింసాత్మక శక్తులను అదుపుచేసి ప్రజలకు సహకారాన్నందచేస్తారు. విదేశీ దురాక్రమణను, ఆంతరంగికమైన అలజడులను రాజ్యం సాధ్యమైనంతవరకు అహింసాత్మకంగా ఎదుర్కొంటుంది.

గాంధీజీ భావాలు నేటి ప్రపంచంలో వాస్తవికతను పొందలేక పోయినప్పటికీ అతని బోధనలు సాంకేతిక కాంతి పుంజంగాను, ఆవేశప్రేరితంగాను ఉన్నాయని చెప్పవచ్చు. "సామాన్య మానవుడు దూరదృష్టితో చూసేంతవరకు భగవంతుడు మరో విధంగా భావించే వరకు ఆదర్శం చర్చలలో పరిశోధన పత్రాలలో చర్చించడానికి ఆదర్శంగా ఎప్పుడూ ఉంటుంది.

## గాంధీజీ- అరాచక వాది

గాంధీజి తాత్విక అరాచక వాది. ఆయన రాజ్యాధికారాన్ని ఏ రూపంలోఏనూ సహించలేదు. ఈ భావనకు చారిత్రక, ఆర్థిక కారణాలున్నాయి. ఒక వ్యక్తి ఏకార్యాన్నయినా స్వేచ్ఛగా స్వచ్ఛందంగా నిర్వహించినప్పుడే అది నైతికంగా ఉంటుంది. కానీ రాజ్యాధికార నియంత్రణ వ్యక్తి కార్యంలోని నైతిక విలువలను భగ్నం చేస్తుంది. అంతే కాకుండా రాజ్యం ఎంత ప్రజాస్వామికమైనప్పటికీ రాజ్యావతరణ హింస నుంచే ఉద్భవిస్తుందని ఆయన భావం. హింస అంటే దోపిడీ, ప్రతి రాజ్యం బడుగు వర్గాలను దోచుకుంటుంది. మానవుడిలోని అసమగ్రత వల్లనే రాజ్యం కొనసాగుతుందని ఆయన అంటారు. అందుకే రాజ్యరహిత ప్రజాస్వామ్యమే గాంధీజీ ఆదర్శ సమాజం. ఇది అరాచక వాదానికన్న ఉన్నతమైనది. ఇందులో సమాజ జీవనం ఎటువంటి బాహ్యాధికారానికి లోబడకాకుండా స్వేచ్ఛాయుతంగా పరస్పరావగాహనపై జరుగుతుంది. ప్రతివ్యక్తి సమాజంలోని అంతర్భాగంగా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తాడు. గౌరవ ప్రదమైన ఈ హింసా యుత సమాజమే గాంధీజీ ఆశించిన పోషకాలైన గ్రామరాజ్యం.

ఈనాడు ఆధునిక ప్రభుత్వాలు సంక్షేమ రాజ్యస్థాపనకోసం సర్వాధికారాలను నిర్వహిస్తున్నాయి. అందువల్ల వ్యక్తి స్వేచ్ఛ మరుగునపడి ప్రభుత్వాధిక్యమే ప్రస్ఫుటంగా గోచరిస్తోంది. అందుకే అది హింసకు దారితీస్తుంది. గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్యం ఈ రకమైన పరిస్థితిని రూపుమాపి వ్యక్తికి ప్రాముఖ్యమివ్వడం వల్ల సమ సమాజ స్థాపనకు, శాంతికి దోహదం చేస్తుంది.

## ఉపయోగితావాదం - గాంధేయవాదం

బెంథామ్, జె.యస్.మిల్ మొదలైనవారు ప్రవచించిన ఉపయోగితా వాదం వల్ల అత్యధిక సంఖ్యాకుల శ్రేయస్సుకు కోరినప్పటికీ 51 శాతం వ్యక్తుల ప్రయోజనాలను నెరవేర్చడానికి 49 శాతం వ్యక్తుల ప్రయోజనాలు బలి అయ్యే ప్రమాదముంది. అందువల్ల గాంధీజీ అందరి శ్రేయస్సును కోరే సర్వోదయ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఈ విధంగా ఉపయోగితావాదం. గాంధీజీ కోరిన సర్వోదయం సిద్ధాంతం ఒక చోట కేంద్రీకరించడానికి అవకాశమున్నప్పటికీ అవి కొన్ని సమయాల్లో వికేంద్రీకరించి పరస్పర విరుద్ధమార్గాలలో పయనించడం ప్రారంభిస్తారు. ఉపయోగితావాది ఎట్టి పరిస్థితులలోను ఆత్మత్యాగం చేయడు. కానీ అహింసావాది ఎప్పుడూ ఆత్మ త్యాగానికి సంసిద్ధుడే. మనిషిలో నానాటికి పెరుగుతున్న స్వార్థప్రయోజనాలవల్లనే ప్రపంచంలో హింస, శాంతి ప్రజ్వరిల్లుతున్నాయి. ఇట్లాంటి పరిస్థితులలో గాంధీజీ ప్రవచించిన సర్వోదయ సిద్ధాంతం ప్రపంచ శాంతి స్థాపనకు దోహదం చేయగలదు.



## అహింస - సత్యం - సత్యాగ్రహ సిద్ధాంతం

గాంధేయవాదానికి అహింస, సత్యం మూల స్తంభాలు. అహింస మనిషిలోని నైతిక, ఆధ్యాత్మిక శక్తులను చిహ్నం మానవ సాధ్యమైన పరిపూర్ణమైన ఆత్మ శుద్ధే అహింస ఎప్పుడూ హింస కన్న బలీయమైనది. అహింసకు ఓటమి అన్నదిలేదు. కాని హింస ఎల్లప్పుడూ ఓటమితోనే అంతమవుతుంది. నిశ్చయ జయమే అహింస ధ్యేయం. వాస్తవంగా ఎక్కడ ఓటమి లేదో అక్కడ జయం కూడా లేదు. గాంధీజీ దృష్టిలో అహింస అన్ని మతాలకు ఆత్మ వంటిది. సత్యమే పరమోత్కృష్టమైన న్యాయం. అహింసే పరమోత్కృష్టమైన విధి అని గాంధీజీ భావించాడు. అహింస అంటే నిత్య జీవితంలో అనివార్యంగా కనిపించే హింసను విడనాడడం. మనసా, వాచా, కర్మణా హింసను విడనాడడమే అహింస. అంతమాత్రాన గాంధీజీ అహింసావాదాన్ని పిరికితనంగా భావించకూడదు. పిరికితనం, హింసలో దేనిని స్వీకరించాలన్న ప్రసక్తి వస్తే హింసనే స్వీకరిస్తానని గాంధీజీ అంటారు. సత్యాహింసలు గాంధీజీ కొత్తగా చెప్పిన సిద్ధాంతాలు కావు. అవి శాశ్వత జీవన సూత్రాలు. గాంధీజీ చేసిందల్లా ఆ సూత్రాలను ఆధునిక జీవనానికి అన్వయించేటట్లు పునరుద్ఘాటించి పున:పరిశీలన చేశారు. అయినా ఇతరులందరికన్నా ఎక్కువగా విస్తృత ప్రాతిపదికపై ప్రయోగాత్మకంగా ఆవరించి, జీవితంలో ప్రతి కారణానికి అన్వయించేటట్లు తనదైన పద్ధతిలో కృషి చేశారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు ఫాసిస్టు అహింసా శక్తులను పద్ధతులలో ఎదుర్కోవాల్సిందిగా ఆయన ఆదేశించారు. అహింస మానవ న్యాయం అన్నారు. అహింసను పూర్తి విశ్వసంతో ఆచరించినపుడు అది అన్తులను పోగొడుతుందేమో గాని ఆత్మాభిమానాన్ని మాత్రం పెంచుతుంది. అహింస మీద ఆయనకున్న విశ్వాసం ఎంతటిదంటే భారతీయులందరూ అహింసా సిద్ధాంతాన్ని మొదటి నుంచి చిత్తశుద్ధితో ఆచరించినట్లయితే భారత స్వాతంత్ర్యం ఇంకా చాలా ముందే వచ్చి ఉండేది అన్నారు.

## సత్యాగ్రహ సిద్ధాంతం

గాంధేయవాదంలో మరో మైలురాయి సత్యాగ్రహ సిద్ధాంతం. సత్యాగ్రహాన్ని గాంధీజీ తన రాజకీయ జీవితంలో బలమైన ఆయుధంగా స్వీకరించారు. గాంధీజీ ఈ పోరాట పద్ధతిని మొదటిగా దక్షిణాఫ్రికాలోని ప్రవేశపెట్టారు. విస్తృత ప్రాతిపదిక మీద ఈ సిద్ధాంతాన్ని మొట్టమొదట అంతర్జాతీయ సమస్య నివారణకు ప్రయోగించడం గమనార్హమైన విషయం. బ్రిటీష్ ఆఫ్రికాలోని వలస ప్రాంతాలైన నాటల్, ట్రాన్స్‌వాల్‌లలో మైనార్టీలైన భారతీయుల హక్కుల కోసం, అధిక సంఖ్యాకులైన స్థానికులైన బోయర్ జాతివారికి స్వయం పరిపాలనాధికారం కోసం గాంధీజీ బ్రిటిష్ పాలకులతో పోరాడారు. నిష్క్రియ ప్రతిఘటనకు, అహింసాయుత ప్రతిఘటనకు గల తేడాను వివరించి అహింసను బలహీనుల ఆయుధంగా భావించరాదని ఆయన హెచ్చరించారు.

సత్యాగ్రహమంటే అసత్యం ఒత్తిడికి లోను కాకుండా సత్యాన్ని

నిరంతరం కాపాడడమని అర్థం. ''ధర్మోజయం'' అన్న సూక్తిలో సాధారణంగా ''ధర్మం'' అన్న పదానికి మతపరమైన వర్ణ వ్యవస్థకు సంబంధించిన అర్థాన్ని చెప్పడం జరుగుతుంది. కాని ఇక్కడ ధర్మ అన్న పదానికి అన్న పదానికి అర్థం సత్యం.

సత్యాగ్రహం శక్తియుతమైన స్వయం భావనను బోధిస్తుంది. ఎప్పుడైతే అసత్యం దాడి మొదలవుతుందో అక్కడ సత్యాగ్రహం అవసరమవుతుంది. సత్యాగ్రహమంటే రాజకీయ ఆర్థిక శక్తుల ఆధిక్యాన్ని ఎదుర్కొనే ఆత్మశక్తి. అది మానవ అంతరాత్మకు ప్రకటన. ఇంకా చెప్పాలంటే సత్యాగ్రహమంటే సర్వవిధాలైన అన్యాయాలను, ఆక్రమణను, అధోగతిని ఎదుర్కోవడానికి ఉపయోగించే పవిత్రమైన ఆత్మశక్తి. సత్యం శక్తిని అది చాటుతుంది. ఇతరులను నొప్పించకుండా తనకు తానై బాధననుభవిస్తూ ఎదుటి వానిలో హృదయ పరివర్తనను సాధించడానికి చేసే తపస్సే సత్యాగ్రహం. నిరాహార దీక్ష , సహాయ నిరాకరణ, శాసనోల్లంఘనం, హిజరత్,సమ్మె అనేవి వివిధ సత్యాగ్రహ రూపాలు.

గాంధీజీ ''హిందూ స్వరాజ్'' చదివిన టాల్‌స్టాయ్ సత్యాగ్రహ సిద్ధాంతాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేశారు. ఇది మానవాళికి సర్వ సమస్యల పరిష్కార సాధనంగా దోహదపడుతుంది. క్రిస్టియన్‌లతో సహా ప్రపంచ ప్రజలందరూ ఆచరించదగిన సూత్రమన్నారు టాల్‌స్టాయ్. దక్షిణాఫ్రికాలో గాంధీజీ క్రీ.శ. 1913లో పోరాటం జరిపిన రోజుల్లో జనరల్ స్మట్, బొత్తాలు పాలుకులుగా ఉన్నారు గాంధీజీ ఆనాడు కానుకగా ఇచ్చిన కాలిజోళ్లను ఇరవై ఐదు సంవత్సరాల తరువాత తిరిగి ఇచ్చివేస్తూ, స్మట్స్, ''ఈజోళ్లను ధరించే ధైర్యం, అర్హత నాకు ఆశ్చర్యాన్ని కలిగించాయని  ప్రశంసించారు.

## విశ్వ జనీనత

గాంధేయవాదం విశ్వజనీనమైనది. ఆయన స్వేచ్ఛాయుత ప్రపంచ రాజ్యాల సమాఖ్య ఏర్పాటుకు సమానత్వ సిద్ధాంత ప్రాతిపదికపై కోరారు. మానవాళి శాంతి అవసరాలను నానాజాతి సమితి తీరుస్తుందని ఆనాడే విశ్వసించలేకపోయారు. క్రీ.శ. 1919లో ఏర్పరచుకున్న వెర్సైల్సు శాంతి ఒడంబడిక సమయంలో అగ్రరాజ్యాల స్వార్థపరత్వాన్ని, ఆధిపత్య దాహాన్ని ఆయన ఆనాడే గ్రహించారు. నిజానికి నానాజాతి సమితి, ఐక్యరాజ్య సమితి హింస ద్వారానే స్థాపితమైనాయి. ఐక్యరాజ్య సమితి స్థాపనను గురించి గాంధీజీ "United Nations set out to fight Hitler with his weapons and ended by out hitlering Hitler" అని ఛలోక్తి అన్నారు. ఐక్యరాజ్య సమితిపై అగ్రరాజ్యాల ఆధిపత్యాన్ని తొలిరోజుల్లోనే విమర్శిస్తూ చిన్నపెద్ద లేకుండా సభ్య దేశాలు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని అనుభవించనపుడే ఐక్యరాజ్య సమితి విజయవంతమవుతుందని అన్నారు. గాంధీజీ నాయకత్వంలో ఫ్రాంటియర్ గాంధీజీగా పేరొందిన అబ్దుల్ గఫర్ ఖాన్ "Khudai Khidmatgars" అనే రక్షణ శాంతి సేనలను నిరాయుధలైన ముస్లిం పఠానులను ఏర్పరచి భారత వాయువ్య సరిహద్దుకు రక్షణ కల్పించారు. క్రీ.శ. 1922లో బొంబాయిలో చెలరేగిన మత కల్లోలాలను శాంతిసేన ద్వారా రూపుమాపి హిందూ - ముస్లింల మధ్య సఖ్యతను నెలకొల్పారు.

ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థ కేవలం యుద్ధ నివారణకోసం కాక ప్రకృతి వనరులను ప్రపంచ దేశాలన్నీ పరస్పరావగాహనతో పంచుకొని మానవాభ్యుదయానికి తోడ్పడేందుకే కృషి చేయాలని ఆయన ఉద్దేశం. అప్పుడే సభ్యరాజ్యాల స్వాతంత్ర్యానికి సార్వభౌమత్వానికి భంగం కలగదు. దోపిడీకి, దురాక్రమణకు తావుండదు. నేటి ''నూనె రాజకీయాల'' (ఆయిల్ పాలిటిక్స్) వంటి సమస్యలుండవు. జాతీయ మైనార్టీల రక్షణ, వెనుకబడిన ప్రాంతాల ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుంది. అప్పుడే నిరాయుధీకరణ వాస్తవం కాగలదు. జాతీయ దళాల అవసరం ఉండదు. నిరాయుధీకరణను గురించి ఒక పక్క కోకొల్లలుగా కబుర్లు చెబుతూ మారణాయుధాల ఉత్పత్తి ద్వారా ప్రపంచాధిపత్యాన్ని పొందటానికి ప్రయత్నిస్తున్న అగ్రరాజ్యాల మధ్య జరిగే ప్రచ్ఛన్న ఐక్యరాజ్యసమితి గాని, శాంతి శిఖరాగ్ర సమావేశాలు గాని పరిష్కరించలేకపోతున్నాయి. దానికి కారణం అహింస, ప్రేమ సత్యం ఈ మూడు మార్గాల పట్ల వారికి అభిమానం లేకపోవడమే. దక్షిణాఫ్రికా, లాటిన్ అమెరికాలోని ఎన్నో దేశాలు ఇంకా విముక్తి పోరాటాలను హింసాయుత మార్గాల ద్వారా జరుపుతూనే ఉన్నాయి. ఈ రెండు వర్గాలకు చెందిన దేశాలు కూడా కర్మయోగి గాంధీజీ ప్రవచించి ఆచరించిన సత్యాహింసా సిద్ధాంతాలను త్రికరణ శుద్ధిగా నమ్మి ఆచరించినప్పుడే ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమవుతుంది.

## శాసనోల్లంఘన

శాసనోల్లంఘన మరో మార్గం. ఇదొక రకమైన సత్యాగ్రహం. అశాస్త్రీయమైన చట్టాలను ఉల్లంఘించడం దీని కార్యక్రమం ద్వేషరహితంగా, అహింసాయుతంగా నిర్వహించాలి. ఇది కూడా వినూత్నమైన ఆయుధం, రక్తపాతం లేకుండా తిరుగుబాటు నిర్వహించి కార్యసిద్ధికి ఉపకరిస్తుంది. ధ్యేయసాధనకు ఇతర ప్రయత్నాలన్నీ ఫలించని పరిస్థితుల్లో చాలా జాగ్రత్తతో ఉపయోగించినదగిన అస్త్రం.

## హిజారత్

ఆత్మగౌరవం భద్రత పరిస్థితుల్లో తన జన్మస్థలం వదిలి మరో చోటుకు నివాసం మార్చడం హిజారత్ అంటారు. దుర్మార్గాన్ని ఎదిరించడంలో ఇదొక మార్గం. బీహారులో అగ్రవర్ణాల బెడదను తట్టుకోలేని హరిజనులకు ఆత్మరక్షణోపాయం గాంధీజీ బోధించారు. స్వాతంత్ర్య సముపార్జనకు బేరు బేరీలో ఈ పద్ధతిని చేపట్టారు. విజ్ఞత గలవారు ప్లేగు పీడిత ప్రాంతాన్ని వదిలి సురక్షిత ప్రాంతానికి  చేరుతారు. ఇదీ అహింసతో కూడిన మార్గమే. దీనికి కూడా గాంధీజీ తన అస్త్రంతో తూణీరంగా ఉంచి గౌరవించారు.

## నిరసన పత్రం

న్యాయమైన దాన్ని సాధించడానికి ఆకలి, దప్పులను నిగ్రహించి, పరిమితంగానో లేదా నిరవధికంగానో ఉద్యమాన్ని నిర్వహించడాన్ని నిరసన పత్రం అంటాడు. గాంధీజీ దీనిని ఎంతో పెద్ద అవసరముంటేనే చేపట్టాడు. ఈ దీక్ష పూనడానికి వ్యక్తులలో భక్తి భావం, పవిత్రత వ్రతాన్ని భ్రష్టు పట్టించడం విచారకరం. ఈ దీక్షలో శరీరం కాక ఆత్మ మధనం జరిగినా అదొక యజ్ఞంగా భాసిల్లుతుంది.

### సమ్మె

న్యాయ సమ్మతంగా శ్రామికులకు రాదగిన పారితోషికం రాక బాధపడుతూ పని విరమణ అహింసా యుతంగా చేయడం సత్యాగ్రహంలో ఇంకో భాగం. దీనిలో హింస, దౌర్జన్యం, ఒత్తిడి విసర్జించి అన్యాయం చేస్తున్న అధికార వర్గంలో హృదయ స్పందన కలిగించి వారి దృక్పథం మార్చి కోరికలను సాధించడానికి శ్రామిక వర్గం తాముగా బాధను అనుభవించడం మరొక మార్గం. ఈ అన్ని పంథాలలోను అంతర్గంతగా అహింస ఉంది. వర్గ సంఘర్షణతో పెట్టబడిదారు నుంచి శ్రామికులు పరిశ్రమను స్వాధీన పరుచుకోవాలన్న మార్క్స్ సిద్ధాంతానికి ఇది భిన్నమైంది. గాంధీజీ సిద్ధాంతం ప్రకారం పరిశ్రమలో యజమాని, శ్రామికులు ధర్మ కర్తలుగా వ్యవహరించాలి. కానీ ఆశయం ధర్మమై, చేతలు అహింసాయుతమై అధర్మాన్ని అశక్తుతను, లంచగొండితనాన్ని నిర్మూలించేవిగా ఉండాలి. ఈ అస్త్ర శక్తిని గాంధీజీ దక్షిణాఫ్రికాలోనే ప్రయోగించి దాని తప్పుఒప్పులను సరిచేసి పదునుపెట్టిన ఆయుధంగా తయారు చేశారు.

### గాంధీజీ దృష్టిలో సాధనాలు- లక్ష్యాలు

"నా తాత్త్విక జీవనంలో సాధనాలు, లక్ష్యాలు రెండూ ఒకదానికొకటి ఎడతెగని సంబంధాన్ని కలిగి ఉన్నాయని" గాంధీజీ అన్నారు. ఇక్కడ సాధానాన్ని విత్తనంతోనూ, దాని లక్ష్యాన్ని వృక్షంతోనూ పోల్చవచ్చు. సాధానాలకు, లక్ష్యాలకు మధ్య విడదీయలేని సంబంధం ఉంటుంది, వృక్షానికి బీజానికి మధ్య ఏవిధమైన సంబంధం ఉందో ఆ విధంగానే సాధనాలకు లక్ష్యాలకు సంబంధం ఉంటుంది. కొందరు సాధనానికి ప్రాముఖ్యత నివ్వరు. కానీ సాధనాలే అన్నిటికి మూలం. సాధనాన్ని బట్టి లక్ష్యం ఉంటుంది. నిజానికి సాధనానికి, లక్ష్యానికి ఎటువంటి అడ్డుగోడలేదు. భగవంతుడు మనకు సాధనాలకు చక్కగా ఉపయోగించే శక్తిని ఇచ్చాడు కానీ లక్ష్యంపై ఎలాంటి అధికారం ఇవ్వలేదు. మన గమ్యస్థానం చేరుకోవడం మనం అనుసరించే సాధనంపైనే ఆధారపడి ఉంటుంది. సత్ ప్రవర్తన అనేది యూక్లిడ్ లంబరేఖ వంటిది కాదు. అది ఒక సుందర వృక్షం. దాని సౌందర్యం ఎలాంటిది అంటే దానికి గల వేల వేల ఆకులలో ఏ ఒక్కటీ ఒకదానికొకటి పోలి ఉండవు. అవి ఒకే విత్తనం నుంచి జన్మించినప్పటికీ దాని శాఖలు, విత్తనాలు, ఆకులు అన్నీ ఒకదానికొకటి సంబంధించినవని మనకు తెలుసు. విరగబూసిన వృక్షానికి సౌందర్య స్వరుపాలతో మరే ఇతర వస్తువు సాటిరాదు. అలాగే మనం ఎన్నుకునే మార్గాలను బట్టి ఫలితాలు ఉంటాయి. అవి మన జీవన మార్గాలను పవిత్రంగా, పరిమళంగా, మారుస్తాయి. దీర్ఘచతురస్రాకారం మధ్యలో ఫలకం ఉన్నప్పుడు ఏమాత్రం అజాగ్రత్తగా పట్టినా దాని కుడి కోణం నియమితైన దిశలోకి మారుతుంది. జాగ్రత్తగా ఒక కొన పట్టుకొన్నప్పుడు మిగితా మూడు దిశలు లంబకోణాలుగా మారుతాయి.

అపవిత్ర సాధనాల వల్ల వచ్చే ఫలితం కూడా అపవిత్రం గానూ, మలినంగాను ఉంటుంది. అసత్యం సాధనంగా చేసుకొని సత్యాన్ని లక్ష్యంగా పొందలేము. సత్యమే సాధనంగా ఉన్నప్పుడు లక్ష్యం సత్యంగా ఉంటుంది. అహింస, సత్యం, కవల పిల్లలు కావు. కాని సత్యం అహింసలో ఉంటుంది. అహింస సత్యంలో ఉంటుంది. అందువల్ల సత్యం, అహింస రెండూ ఒకే నాణానికి బొమ్మ, బొరుసు లాంటివి. వాటి మధ్య అవినాభావ సంబంధం ఉంది. అక్షరాలు వేరైనా వాటి విలువ ఒక్కటే, ఈ అసాధ్యమైన భావనా స్థితికి చేరడానికి సమగ్రమైన స్వచ్ఛత అవసరం. శారీరకమైన లేదా మానసికమైన అపవిత్రత హింసకూ, అసత్యానికి దారితీస్తుంది.

కర్మ చేయడంలో అధికారం ఉంది. కాని లక్ష్యం పైన అధికారం లేదు. ఇది భగవద్గీతలోని స్వర్ణ సదృశ్యమైన సిద్ధాంతం. "కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన" మనసు భగవంతుడు తన సంకల్పానికి ఉపయోగించుకుంటాడు. అందుకే మనకు ఏది సహాయపడుతుందో ఏది అడ్డంకిగా ఉంటుందో తెలియదు. అందుకే మనం సాధనాలను ఎన్నుకోవడంలోనే సంతృప్తి పడాలి. సాధనాలు పవిత్రమైనవైతే లక్ష్యాల గురించి ఆలోచించే ప్రసక్తే లేదు. మన గమ్యస్థానాన్ని నిర్ణయించడంలో, దానిని అర్థం చేసుకోవడంలో దానిని పొందుపరచడానికి మనం అనుసరించే సాధనాలు ఉన్నతంగా లేకపోతే దానిని చేరుకోలేం. అందుకే గాంధీజీ ముఖ్యంగా సాధనాల గురించి, వాటి పురోగామిపాత్ర గురించి ఆలోచిస్తాడు. సాధనాలను చక్కగా వినియోగిస్తే గమ్యస్థానం చేరుకొన్నట్లే. మనం గమ్య స్థానం చేరుకోవడం మన పవిత్ర సాధనాలపై ఆధారపడి ఉంటుంది. ఈ పద్ధతి చాలా దీర్ఘంగా అనిపించవచ్చు. కాని దానిని స్వల్ప కాలంలోనే చేరకోవచ్చు.

"మంచి ఉద్దేశాలకు నేనెప్పుడూ సుముఖుడినే. కాని మతి మంచి ఉద్దేశాలను సాధించడానికి హింసాయుత పద్ధతులను అనుసరించడం నేను ఒప్పుకోను. అందుకే నా అనుభవం ప్రకారం శాశ్వతమైన శ్రేయస్సు, అసత్యం నుంచి హింస నుంచి ఆవిర్భవించవు. ఈ నావిశ్వసం పిచ్చి నమ్మకంగా అనిపించవచ్చు. అయినా నాకివి ఆకర్షణీయంగా కనిపిస్తాయి" నేను చాలా సార్లు చెప్పినట్లుగా సాధనాలుగా చక్కగా ఉపయోగిస్తే లక్ష్యం దానికదే సిద్ధిస్తుంది. అహింస సాధనంగా చేసుకొన్న ఏదేశమైనా పరిపూర్ణ స్వాతంత్ర్యం పొందవచ్చు. సాధనాలను చక్కగా ఉపయోగిస్తే లక్ష్యం చక్కగా ఉంటుంది. అపజయం కాని విజయం కాని మన చేతుల్లో లేదు. మనవంతు కర్తవ్యాన్ని మనం చక్కగా నిర్వర్తిస్తే చాలు. మనం చేయవలసింది చేసి, మిగిలింది ఆ దైవానికి వదలివేయడం ఉత్తమ అని గాంధీజీ అన్నారు.

గాంధీజీ సహాయ నిరాకరణోద్యమాన్ని చాల కష్టపడి నిర్వహించి సాధించారు. ఆ ఉద్యమంలో ఏ ఒక్క దురదృష్టకరమైన సాధనం వాడకుండా మర్యాద, వినయం, కరుణలో, సాధు మనస్సుతో మంచి రీతి, నడవడితో నిలిచాడు. చెడునుంచి మంచి సాధించలేం కదా. శ్రీమతి'పొలాక్' మాటలలో 'జీసెస్" ఇలా అంటాడని "ముల్లు నుంచి మనుష్యుడు అత్తిపండును సేకరించలేదు సరికదా బాంబుల్ బస్ట్ (బ్లాక్ చెర్రి) చెట్టునుంచి ద్రాక్షపండ్లను పొందలేం" అందుకే గాంధీజీ పవిత్రమైన, ఫలితాల కోసం స్వచ్ఛమైన సాధానాలు కావాలంటారు.

"కారల్ మార్క్స్" ఇలా అంటాడు. 'సాధనాలు ఏవైనా మనం చేరుకొనే లక్ష్యాలు ముఖ్యమైనవి. లక్ష్యమే సంపూర్ణమైన ఫలం. లక్ష్యాన్ని ఎన్నుకొనే మార్గాలను మనం ఆలోచించాలి. వాటి ద్వారా లక్ష్యం చేరుకోవడానికి ప్రయత్నాలు చేయాలి. మార్క్స్ లక్ష్యానికి ప్రాముఖ్యత ఇచ్చాడు. సాధనాలు ఏవైనా లక్ష్యమే ముఖ్యమని, లక్ష్యమే సాధనానికి న్యాయం చేకూరుస్తుందని ఆయన అంటాడు. మోసం,

కపటం, కుతంత్రం, అన్యాయంతో కూడిన పద్ధతులు వాడినా సత్యాలు దాచినా నీవు అనుకున్న లక్ష్యాన్ని సాధించడమే ముఖ్యం అని లెనిన్ అభిప్రాయం. సాధనాలు, లక్ష్యాలు రెండు పేర్లు వేరైనా అవి ఒకేరకమైన వాస్తవ స్థితిని కలిగి ఉంటాయి. సైనికుడు, అధికారి ఒకే వ్యవస్థకు మూలస్తంభాలు. అలాగే కార్యసాధనకు సాధనాలు, లక్ష్యాలు మూలస్తంభాల వంటివి అని జాన్ డీవిన్ అభిప్రాయం. కాని గాంధీజీ సాధనాలకే ప్రాముఖ్యాన్ని ఇచ్చాడు. మంచి సాధనాల ద్వారా మంచి లక్ష్యాలను చేరుకోవచ్చని ఆయన అంటాడు. ఏ విత్తు నాటితే ఆవిత్తే వస్తుంది కదా. అందుకే గాంధీజీ పవిత్రమైన సాధనాలు అవసరమని అంటాడు.

## ముగింపు

మార్గాలు వేరైనా భగవంతుని చేరుకోవాలన్న సంకల్పం ఒక్కటే. ఎవరెవరు ఎన్నెన్ని మార్గాలలో ప్రయాణం చేసినా చేరుకునే గమ్యం ఒక్కటే. అయినా మనం ఎన్నుకునే సాధనాలను బట్టి వాటి లక్ష్యం ఉంటుంది. అలాగే గాంధీజీ జీవితమే ఒక సందేశం. దానికి ఆయన జీవితంలోని సంఘటనలు, అనుభవాలే సాక్ష్యం. ఆయన దృష్టిలో సత్యమే దేవుడు. సత్యమే సంపూర్ణమైనదని, శాశ్వతమైనది, ఉన్నత మైనది, అనంతమైనదీను, సత్యం ఎన్నో సూత్రాల కలయిక వంటిది. గాంధీజీ ఇలా అంటాడు. "ఇంతవరకు నేను ఆ దేవుణ్ని చూడలేదు. కానీ, నేను ఆయన అన్వేషకుడను, ఆయన కోసం ఎదురుచూసేవాడను, ఆ భగవంతుని అన్వేషించడం కోసం, వెదకడం కోసం నాకు ప్రీతికరమైన వస్తువులను త్యాగం చేయడానికి కూడా నేను సిద్ధమే. ఒక వేళ నా ప్రాణాన్నే కోరినప్పటికీ అర్పించడానికి వెనుకాడను" మంచి నడవడికతో, మంచి మనస్సుతో, మంచి సాధనాల ద్వారా భగవంతుని, సత్యాన్వేషణలో మంచి లక్ష్యాలను పొందవచ్చునని గాంధీజీ అభిప్రాయం.

మహాత్ముడిగా పేరు పొందిన గాంధీజీ శరీరం, బక్కపలుచగా, ఎముకల గూడుగా కనబడేది. ఏ భౌతికమైన ఆడంబరాలను కనబరచని వ్యక్తి ఆయన, సమయస్ఫూర్తి గల మహామేధావి. సత్యం, ఆత్మశక్తి అనే రెండింటితో కూడుకొన్న సత్యాగ్రహం. సత్యాగ్రహం సాధనంతో అహింస అనే ఆయుధంతో తెల్లదొరలకు ఎదురు నిలిచిన మహాశక్తి గాంధీజీ. ఆ శక్తితోనే ఆయన మహా ప్రజా సమూహాన్ని కదిలించి స్వాతంత్ర్య సమరం నడిపించి, ఎదురులేని నైపుణ్యాన్ని, రాజనీతిని ప్రదర్శించి స్వాతంత్ర్యం సంపాదించారు. భారత జాతిపితగా అందరి గుండెల్లో నిలిచారు. గాంధీజీ జీవితం, ఆయన మరణం ప్రపంచానికి ఒక పజిల్ లాంటిది. మానవుడు పరిపూర్ణుడు కావాలంటే హృదయాంతరాలలోని కల్మషాలను కడిగి వేయాలంటాడు బుద్ధుడు. ఈ భౌతిక ప్రపంచాన్ని సత్యంలోను, అహింసతోను జయించాలంటారు గాంధీజీ. ఈ ఇద్దరు భారతమాత ముద్దుబిడ్డలు.

గాంధీజీ గురించి నెహ్రూ ఇలా అంటారు. "నీవు చూపిన బాట, నీవు ప్రసరించిన వెలుగు, భారతజాతిని ఎంతో ప్రభావితం చేశాయి. ఎన్ని సంవత్సరాలు గడిచినా ఆ వెలుగు తరగనిది, అనంతమైనది. ప్రపంచ యావత్తూ నిన్ను చూస్తుంది. నీ భావాలకు, నీవు చూపిన సత్య మార్గాలకు ప్రజలు ప్రాణం పోస్తారు. "సామాన్య మానవుని చుట్టూ దుమ్ము, ధూళితో కూడుకొన్న ప్రపంచమే నీ స్వర్గం. నీవు అక్కడ నాకోసం, మన కోసం మన అందరి కోసం ఉంటావు" అని రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. గాంధీకి జాతీయతలో ఎంత నమ్మకమున్నదో, అంతర్జాతీయతలో కూడా అంతర్జాతీయతలో కూడా అంత విశ్వాసమున్నది. అంతర్జాతీయత వాస్తవానికి రావడానికి ముందుగా రాష్ట్రాలు వలస రాజ్యాలు వాటి భవిష్యత్తును అవి నిర్ణయించుకొని స్వతంత్రాలు కావాలని చెప్పినా, జాతీయత అన్నది అంతర్జాతీయతకు మార్గమని చెప్పాడు. భారతదేశ ప్రజలు గాంధీ నాయకత్వానికి ఘనమైన స్వాగమితమిచ్చారు. అప్పటికే ఆయన మహాత్ముడైనాడు. ఆయన రాజకీయ నాయకుడని మాత్రమే ప్రజలాయనకు గౌరవం చూపలేదు. ఆయన పవిత్ర సిద్ధాంతాలు ఉద్యమాలు, రాజకీయ ఉద్యమాలు ఎంతో ప్రాధాన్యతను కలిగించాయి.

గాంధీ అభిప్రాయానుసారం ఏ పరిస్థితిలోను అహింసాపద్ధతిని విడనాడకూడదు. నిష్క్రియ ప్రతిఘటన రాజకీయాలలో కొంతవరకు మాత్రమే ఉపయోగపడవచ్చు. కొంతకాలం స్వదేశీ ఉద్యమం. విదేశ వస్త్ర బహిష్కరణ, ఆ తరువాత అన్యాయ చట్టాలను ధిక్కరించడానికి కూడా దానిని ఉపయోగించాం. గాంధేయ సత్యాగ్రహం మాత్రం జీవిత లక్ష్యమై ఉన్నది. రాజకీయాలకు, దానికి చాలా సంబంధమున్నదని, దాని ద్వారా నిరంకుశ ప్రభుత్వాలను నిరంకుశ చర్యలను నశింపచేయడానికి ముఖ్య సూత్రమని గాంధీ వాదన. భారత రాజనీతి తాత్త్విక విధానంలో గాంధేయ వాదం సిద్ధాంతం ప్రముఖ స్థానం ఆక్రమించింది. అది కేవలం సిద్ధాంతమే కాకుండా ఆచరణ యోగ్యమైన ఉద్యమం కూడా, మానవుని మనోభావాలను అతి పవిత్రమైనవిగా ఈ సిద్ధాంతం భావిస్తుంది. ఈ విధమైన గ్రామ స్వరాజ్యం దేశంలో రామరాజ్యం స్థాపిస్తుందని ఆయన కలలు కన్నాడు. ప్రతి వ్యక్తి నిజాయితీతో జీవించాలని, కాయకష్టం చేయాలని ఉద్బోధించాడు. దానివల్ల జీవితంలో క్రమశిక్షణ అలవడుతుందని, ధనికవర్గంలో కూడా మార్పు వస్తుందని ఆ విధంగా వర్గరహిత సమాజం ఏర్పాటు సాధ్యమని ఆయన బోధించాడు. ఆదర్శ ప్రాయమైన సమసమాజం ఆవిర్భవిస్తుందని, మంచి మార్పు వస్తుందని ఆయన విశ్వసించారు. జీవనవిధానంలో భౌతిక, ఆధ్యాత్మిక చింతనలు పడుగు పేకలా ఉండాలని ఆయన ఆశించారు. ఆయన సామ్యవాది కాదు. సమిష్టివాది, కమ్యూనిస్టు కాదు. కానీ సంఘంలోని నిరుపేదలను ఉద్ధరించడం ఆయన ధ్యేయం. దానికోసం సంఘంలో నూతన ఆధ్యాత్మిక విలువలను పెంపొందించాలని ఆరాట పడ్డారు. ప్రజల్లో నైతిక జీవనం అవసరమని అందుకు తాత్త్విక విచారణ సాయపడుతుందని భావించాడు. గాంధీ చారిత్రక సిద్ధాంతాలు లోతు తెలియని మహాసముద్రం వంటివి. ఇప్పటికైనా గాంధేయ సిద్ధాంతాలను గుర్తించి అమలుపరిస్తే బాగుంటుంది. విదేశాలలో సైతం గాంధీయిజాన్ని గురించి పరిశోధనలు చేస్తున్నారు. మనదేశంలో గాంధీని విస్మరిస్తే గౌతమబుద్ధుణి విస్మరించినట్లే ఉంటుంది. ఈ మధ్య జరుగుతున్న విషయాలు చూస్తే గాంధీయిజం అంటే వెనుకకు పోవడం కాదనీ శాంతికి, అభ్యుదయానికి మార్గదర్శకమని గుర్తించాలి.

**తెలుగు అకాడమీ & సి.ఎం.పి. అవార్డు**

అజమాయిషీ అంటే భూముల వినియోగం, పంటలు, పంట కాలువలు, మురుగు కాలువలు, చెరువులు, భూముల హద్దులు, సర్వేదార్లు ప్రభుత్వ భూములలో ఆక్రమణలు, చెట్లు, చెట్ల ఫలసాయం, తనిఖీ చేసి, గ్రామ లెక్క నెం.3 అడంగలులో నమోదు చేయడం. ఈ ప్రక్రియ నిరంతరాయంగా ప్రతినెలలో 20-25 తేదీల మధ్య విధిగా నిర్వహించాలి.

**1. భూమిని గుర్తించే విధానం:** గుర్తించవలసిన భూమి యొక్క సర్వే నెంబరు/లెటరు దాని విస్తీర్ణం, భూ యజమాని పేరు, తండ్రి పేరు అడంగలు ఆధారంతో తెల్సుకోవాలి. గ్రామ పటం ఎదురుగా ఉంచుకొని గుర్తించవలసిన సర్వే నెంబరు గ్రామానికి ఏ దిశలో ఎంత దూరంలో ఉందో, అక్కడకు చేరే మార్గాలు ఏమిటో గుర్తించాలి. తర్వాత ఎఫ్.ఎమ్.బి. లో ఆ సర్వే నెంబరు పరిశీలించి, గుర్తించవలసిన భూమికి హద్దులలోనే సర్వే/ సబ్ డివిజను నెంబర్లు, వాటి విస్తీర్ణములు, వాటి యజమానుల వివరాలు పరిశీలించాలి.

7. పోరంబోకు భూములలోగల చెట్ల వివరాలు, వాటి వయస్సులు, కాచేవి, కాయనివి, చెట్ల ఫలసాయం

*ఎవరు, ఏ విధంగా అనుభవిస్తున్నారు?*

8. పట్టాపై యిచ్చిన, ప్రభుత్వ సాగు భూములు/ నివేశన స్థలములు లబ్ధిదార్లు/ వారి వారసులే అనుభవిస్తున్నారా? అన్యాక్రాంతమైనవా? అన్యాక్రాంతమైనచో ఎవరి స్వాధీన భుక్తములలో వున్నాయి?

*ఏవిధంగా? అన్యాక్రాంతముకానిచో పట్టా షరతుల ఉల్లంఘన ఏమైనా జరిగినదా?*

9. ట్రీ పట్టాదారులు-ట్రీ పట్టా షరతులు ఉల్లఘించి ప్రభుత్వ భూమిని అన్యదా వినియోగించుచున్నారా?

10. ప్రభుత్వ భూములు సాగుకు/ అనుభవమునకు లీజుకు యిచ్చి ఉంటే లీజుదారు లీజు షరతులకు లోబడి అనుభవించుచున్నారా? షరుతుల ఉల్లంఘన జరిగినదా?

11. స్థానిక సంస్థలకు, కంపెనీలకు, ఫ్యాక్టరీలకు, రిజిస్టర్డు కో-ఆపరేటివ్

# ప్రభుత్వ భూములు- పంట భూముల అజమాయిషీ

గ్రామపటం సహకారంతోగాని, ఐ.స్కెచ్ (ఐడింటిఫికేషన్ స్కెచ్) సహాయంతోగాని భూమి వద్దకుచేరి, అక్కడ ఉండే రైతాంగాన్ని కూడా అడిగి, హద్దులలో గల వ్యక్తుల వివరాలు, గుర్తించిన భూమి యొక్క యజమాని వివరాలు సరిచూసుకోవాలి. ఎఫ్.ఎమ్.బిలోని స్కెచ్ ఆధారంగా భూమి ఆకారం, కొలతలు పరిశీలించుకొని, గుర్తించిన భూమి సరియైనదనే నిర్ధారణకు రావాలి.

**2. అజమాయిషీలో పరిశీలించవలసిన అంశాలు**

1. సర్వేదార్లు, సరిహద్దులు సక్రమంగా ఉన్నాయా? లేదా?
2. పట్టాదారు/ కౌలు దారు వివరాలు 11 నుండి 15 కాలములతో సరిపోయాయా? లేదా?
3. ఏ పంట ఏ సీజనులో ఏ నెలలో విత్తారు? పంట పరిస్థితి పంట దిగుబడి అంచనా ఏవిధంగా ఉంది?
4. పండించిన పంటకు ప్రభుత్వ జలవనరుల నుండి నీటి పారుదల పొందుచున్నారా? లేదా? ఆయకట్టులో చేర్చబడినదా? లేదా? అక్రమ పద్ధతిలో నీటి పారుదల పొందుచున్నారా?
5. పంట నష్టం జరిగితే - అందుకు గల కారణాలు - ప్రకృతి వైపరీత్యం (తుఫానులు/వరదలు) వల్లనా? అనావృష్టి, చీడపీడల వల్లనా? దిగుబడి ఎలా ఉంది?
6. పోరంబోకు భూమి అయినచో లేదా బంజరు/ప్రభుత్వ భూమి అయినచో ఆక్రమణకు గురైనదా? ఆక్రమించబడితే ఆక్రమణ ఎంతకాలం నుండి, ఏవిధంగా, ఆక్రమించబడింది? ఆక్రమణ స్వభావం (ఆక్షేపణకరమైనదా? కాదా?) ఆక్రమణదారు పేరు, సాంఘిక/ఆర్థిక స్థితి, అర్హుడా? అనర్హుడా?).

సొసైటీలకు అన్యాక్రాంతంచేసిన భూములు అన్యాక్రాంత నిబంధనలకు లోబడి అనుభవించుకున్నారా? షరతుల ఉల్లంఘన జరిగినదా?

12. ప్రొహిబిటివ్ ఆర్డరు బుక్ (నిషేధపు ఉత్తర్వుల రిజిష్టరు) లో పొందుపరచిన ప్రభుత్వ భూముల ఆక్రమణలకు గురికాకుండా, లీజుకుగాని, పట్టాపై మంజూరుకుగాని సిఫార్సు చేయబడకుండా పరిరక్షించబడుచున్నాయా?

13. చెరువులు, కుంటలు, మురుగు కాల్వలలో పెరిగే మత్స్య సంపద ఎవరు ఏ విధంగా అనుభవిస్తున్నారు?

*పంచాయితీకి గాని/ ప్రభుత్వానికి గాని అట్టి మత్స్య సంపదపై ఆదాయం వస్తోందా?*

పై అంశాలు జాగ్రత్తగా పరిశీలించి, నంబంధిత గ్రామ లెక్కలలో నమోదు చేయాలి. ఎప్పటికప్పుడు తాజా పరుస్తూ ఉండాలి. అజమాయిషీకి సంబంధించిన రికార్డులు, రిజిష్టర్లు 1. ఎ-రిజిష్టరు డైగ్లటు/శెత్వారు రిజిష్టరు 2. గ్రామపటం 3. ఐ.స్కెచ్చి 4. ఫీల్డు పుస్తకం 5. గ్రామ లెక్క నెం. 1,. 3. , 4సి., 5పి.ఓ.బి, 6 డి. ఫారం పట్టా దార్ల రిజిష్టరు 7. నివేశన స్థలముల పట్టాల రిజిష్టరు 8. ట్రీ పట్టాదార్ల రిజిష్టరు 9. ఆయకట్టు రిజిష్టరు 10. అన్యాక్రాంతముల రిజిష్టరు 11. ఆక్రమణ రిజిష్టరు 12. లీజుల రిజిష్టరు.

ప్రభుత్వ భూములలో ఆక్రమణలు చేసినా, పాత ఆక్రమణల విస్తీర్ణాలు పెంచినా, కుదించినా కొలతలతో పటం తయారుచేయాలి. ఆక్రమణలకు బి.మెమో తో బాటు సెక్షన్ 7 నోటీసులు (డూప్లికేటులో) విధిగా తయారు చేసి మండల రెవెన్యూ అధికారి వారికి ఆమోదం కోసం పంపాలి.

◆



# తెలంగాణ ప్రాంతం కౌల్దారీ మరియు వ్యవసాయ భూముల చట్టం 1050

తెలంగాణా ప్రాంతంలో భూ యాజమానులకు, కౌలుదారులకు మధ్యగల సంబంధాలను క్రోడీకరించి కౌలుదారుల హక్కులకు రక్షణ కల్పించే సంకల్పంతో ఈ చట్టం రూపొందించబడినది.

ఈ చట్టంలో రెండు కౌలు పద్ధతులున్నవి -

1) రక్షిత కౌలుదారు

2) సామాన్య కౌలుదారు


చట్టంలోని 34 & 37-ఎ సెక్షన్‌ల ప్రకారం అర్హులైన కౌల్దార్లందరికీ రక్షిత కౌల్దార్ల సర్టిఫికెట్లను గతంలోతహసీల్దారుల (ప్రస్తుత యం.ఆర్.ఓలు)కు జారీ చేసే అధికారం కలదు. అయితే మైనర్లు, నేవీ, మిలటరీ మరియు వాయు సేనలో పనిచేసే వారి భూములకు మాత్రం కొంతమేరకు మినహాయిపు ఇవ్వబడింది. పై సర్టిఫికెట్లు కలిగి ఉన్న రక్షిత కౌలుదారుల్లో ఒకవేళ అట్టి భూముల పై ఖబ్జా లేనితీరుకు సెక్షన్ 36లో పొందుపరచిన మేరకు మండల రెవెన్యూ అధికారులు అట్టి భూమిని తమ స్వాధీనంలో తీసుకొని, సర్టిఫికెటు కలిగియున్న కౌల్దారు స్వాధీనంలో ఇవ్వాలి.

సెక్షన్ 40 ప్రకారం రక్షిత కౌల్దారు హక్కులు వారసత్వంగా సంక్రమించవలసిందే కానీ, అన్యాక్రాంతం చేయరాదు. మరణించిన రక్షిత కౌల్దారు వారసులు కానీ, అతని రక్తసంబంధీకులుగాని, పెంపుడు పిల్లలు గాని, భార్య (పునర్వివాహం కాకుండా ఉన్నంతకాలం) గాని మాత్రమే ఉండాలి.

రక్షిత కౌల్దారు భూమిపై 60% హక్కులు కలిగి ఉండును. మిగతా 40% మాత్రమే భూస్వామి హక్కుదారుడు సెక్షన్ 31 రక్షిత కౌల్దారుల భూముల కోర్టు డిక్రీ ద్వారా జప్తుకిగాని, అమ్మకానికి గానీ వీలు లేదు.

సెక్షన్ 38 ఇ

ఈ సెక్షన్‌లో పొందుపరచిన నిబంధనల మేరకు రక్షిత కౌల్దారు తనకు సర్టిఫికెటు ద్వారా సంక్రమించిన భూములపై పూర్తి యాజమాన్య హక్కులను పొందే వీలు కల్పించబడింది. ఇందుకు సంబంధించి




ప్రభుత్వం ఫిబ్రవరి 22, 1973న జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 125 (జి) ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉత్తర్వు తేది జనవరి 1, 1973 నుండి అమలులోకి వచ్చింది. ఈ ఉత్తర్వు మేరకు అర్హుడైన రక్షిత కౌల్దారు తాను పొందిన యాజమాన్య హక్కులకు ప్రతిఫలంగా ఖుష్కి భూమి

అయితే 60 రెట్లు, తరి అయితే 24 రెట్లు భూమి శిస్తు చెల్లించవలసి ఉంటుంది. యాజమాన్య ధృవీకరణ పత్రాన్ని గతంలో అదనపు రెవెన్యూ డివిజనల్ అధికార (భూ సంస్కరణలు) జారీ చేసేవారు.

ప్రస్తుతం ఈ అధికారాన్ని సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి/ సబ్ కలెక్టర్ / అసిస్టెంట్ కలెక్టరుకి బదిలీ చేయబడినంది.

అయితే సర్టిఫికెట్ జారీ చేయటానికి ముందు, డివిజనల్ అధికారి, యాజమాన్య హక్కులు కోరే రక్షిత కౌల్దారుకు ఒక ఫ్యామిలీ హోల్డింగు కన్నా ఎక్కువ భూమి ఉండకుండా, భూస్వామి రెండు ఫ్యామిలీ హోల్డింగు కన్నా ఎక్కువ భూమి ఉండకుండా, భూస్వామి రెండు ఫ్యామిలీ హోల్డింగుల కన్నా తక్కువ ఉండకుండా జాగ్రత్త పడాలి. ఈ షరతుకు లోబడి మాత్రమే సర్టిఫికెటు జారీ చేయాలి.

రక్షిత కౌల్దారు హక్కుల చట్టంలోని 19వ సెక్షన్‌లో పొందుపరచబడిన షరతులకు లోబడి మాత్రమే అనుభవించాలి. అందుకు ఏ మాత్రం భిన్నంగా జరిగినా మండల రెవెన్యూ అధికారి, తగు విచారణానంతరం రక్షిత కౌల్దారు హక్కులను రద్దు చేయవీలు కల్పించబడింది.

ఎం.ఆర్.ఓ. మరియు ఆర్.డి.ఓ. ల చర్యలపై కలెక్టరుకు అప్పీలు చేయవచ్చు. సెక్షన్ 91 క్రింద హైకోర్టులో రివిజను పిటిషన్ చేసుకొనే ఏర్పాటు చట్టంలో కల్పించబడింది.

సెక్షన్ 99 క్రింద ఈ చట్టంలో పొందుపరచిన విధంగా కాకుండా మండల రెవెన్యూ అధికారి, ట్రిబ్యునల్, కలెక్టర్, చీఫ్ కమీషనరు భూ పరిపాలనా లేక ప్రభుత్వం వారు ఇచ్చిన ఉత్తర్వులను ఏ సివిలు మరియు క్రిమినల్ కోర్టులలో సవాలు చేయు వీలులేదు.

### ఇనాం భూముల రద్దు చట్టం 1955

ఈ చట్టం ద్వారా తెలంగాణ ప్రాంతంలో ఉన్న రకరకాల ఇనాముల ఆగస్టు 20, 1955న రద్దు కాబడి ప్రభుత్వపరమైనవి. పర్యవసానంగా ఇతర పట్టా భూములపై వసూలు చేయబడే భూమి శిస్తు పూర్తిగా ఇట్టి రద్దయిన భూములపై కూడా వసూలు చేయబడింది.

ప్రభుత్వం ఇట్టి రద్దు చేయబడిన ఇనాము భూములలో గ్రామ అవసరాలకు, పశువుల మేతకు, గనులు, క్వారీలు, చెరువులు మరియు ఇతర జలాధారాలు, చెరువు షికాలు, వాగులు, వరదలుగా ఉపయోగించని భూములకు మాత్రమే పట్టా సర్టిఫికెట్లు ఇవ్వటానికి జూన్ 27, 1975 న జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 870 (రెవెన్యూ) ద్వారా ఆదేశాలు జారీ చేశారు.

ఎట్టి పరిస్థితులలోను చట్ట ప్రకారం ఎవరికైనను 4 1/2 ఫ్యామిలీ హోల్డింగుల కన్నా ఎక్కువ భూమిని పట్టా చేయటానికి వీలు లేదు. పట్టా పొందిన వ్యక్తులు చట్టంలో పొందుపరచిన మేరకు ప్రతిఫలం చెల్లించవలసి ఉంటుంది. అయితే పట్టాలు పొందటానికి అర్హులైన వారు, సెక్షన్ 4 క్రింద ఇనాందారులు సెక్షన్ 5 క్రింద ఖాబిజ్ ఖదీము సెక్షన్ 6 క్రింద శాశ్వత కౌలుదారులు, సెక్షన్ 7 క్రింద రక్షిత కౌలు దారులు మరియు సెక్షన్ 8 క్రింద అరక్షిత కౌల్దార్లు చెల్లించవలసిన ప్రతిఫలం ఈ క్రింది విధంగా ఉంది.

| | | | |
|---|---|---|---|
| 1. | ఇనాందారు | - | భూమి శిస్తు మరియు మాఫీ రకానికి మధ్య ఉన్న బేధానికి 25 రెట్లు |
| 2. | ఖాబిజ్ ఖరీదు | - | |
| 3. | శాశ్వత కౌల్దారు | - | ఖుష్కి భూమి అయితే 25 రెట్లు, తరి అయితే 9 రెట్లు భూమి శిస్తు. |
| 4. | రక్షిత కౌల్దారు | - | ఖుష్కి భూమి అయితే 40 రెట్లు, తరి అయితే 13 రెట్లు భూమి శిస్తు. |
| 5. | అరక్షిత కౌల్దారు | - | ఖుష్కి భూమి అయితే 60 రెట్లు, అయితే 25 రెట్లు భూమి శిస్తు. |

చట్టం క్రింద పట్టాలు పొందటానికి వ్యక్తులు నవంబర్ 1, 1973న వారు ఏ ఇనాం భూములపై పట్టా హక్కులు కోరుకున్నారో అట్టి భూములపై ఖబ్జా కలిగియుండాలి. ఫారం నెంబరు-1 పై, పట్టాకోరు వ్యక్తులు, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకొనినచో, జి.ఓ.ఎం.ఎస్. నెం. 870 (రె. తేది 27-06-1975 ద్వారా జారీ చేసిన నిబంధనలలో పొందుపరచిన మేరకు విచారణ జరిపి ఫారం నెంబరు పైన అట్టి ఇనాం భూమిని స్వాధీన పరచినట్లు సర్టిఫికెటు జారీ చేయును.

ఈ సర్టిఫికెటు ద్వారా పొందిన స్వాధీన హక్కులు తేది. 01-11-1973 నుండి ఇవ్వబడినట్లుగా పరిగణించబడునని, హైకోర్టు కేసు నెం. 1995(2) డబ్ల్యు.ఆర్. 116లో నిర్ణయించారు.



చట్టంలో (15)వ సెక్షన్ ప్రకారం ఇనాం భూములు ప్రభుత్వపరమైన తేది 20-07-1955 నుండి ఇనాందారు ప్రతిఫలం పొందే హక్కు కలిగి ఉండును. ఇట్టి ప్రతిఫలంపై సంవత్సరానికి నూటికి రూ. 2.75 ల వడ్డీ కూడా పొందటానికి హక్కు కలిగి ఉండును.

*- ల్యాండ్ సెల్, అపార్డు*

# రిజర్వుడు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ల పూర్వపరాలు

*మనిషికీ, మనిషికీ మధ్య సమాన అవకాశాలు లేక పోవడమే సమాజంలో ఇన్ని ఇబ్బందులకు కారణం మన భవిష్యత్తు మనపుట్టుక మీద కాని, గత జన్మమీద కాని ఆధారపడిలేదు. ఇది కేవలం మన శక్తి పైన, మన ప్రయత్నం పైన ఆధారపడి ఉంది. ఏ ప్రభుత్వమైనా - బలహీన వర్గాలను రక్షించడం, వారిని సమాజంలో అందరితో సమానంగా ముందుకు తీసుకపోవడం లక్ష్యంగా పనిచేయాలి.*

**- డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్**

**భారతదేశంలో అన్ని రంగాలలో వెనుకబడిన షెడ్యూల్డ్ కులాలు, జాతుల వారికి సమానమైన అవకాశాలు కల్పించేందుకే రిజర్వేషన్లు డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి వలన అమల్లోకి వచ్చాయి. రాజ్యాధికారంలోకి రాని కులాలు అంతరించి పోతాయి. కాబట్టి అన్ని వర్గాల, కులాల వారికి రాజకీయ రంగంలో రిజర్వేషన్లు తప్పక కల్పించాలని అంబేద్కర్ పోరాటం చేశారు.**

1919 చట్టం ద్వారా మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పిస్తే, డిప్రెస్సెడ్ తరగతులకు బ్రిటిష్ ఇండియా కౌన్సిల్ చట్టం ద్వారా ప్రత్యేక రిజర్వేషన్లను 1935 చట్టం ద్వారా కల్పించబడ్డాయి. అవే రిజర్వేషన్లు కూడా 1949 నవంబర్ 19న సామాజిక శాస్త్రవేత్త, దళిత మేధావి, విశ్వరత్న డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విశేషమైన కృషి వలన 1956 నుండి షెడ్యూల్డ్ కులాలు, జాతుల వారికి జనాభా దామాషా ప్రకారం ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించి అమలు చేయడం జరుగుతూ ఉన్నది.

తరువాత క్రమంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి చొరవ వలన 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 73వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక ప్రభుత్వాల్లో షెడ్యూల్డ్ కులాలు, జాతులు, వెనకబడిన వర్గాల వారికి మహిళలకు ప్రాతినిధ్యం వహించుటకు 'రిజర్వేషన్ ద్వారా అవకాశం కల్పించబడింది. ఈ అవకాశం ద్వారా 2014 సం॥ 4వ సాధారణ ఎన్నికల్లో జడ్పిటిసి సభ్యులుగా గెలుపొంది రిజర్వుడు జిల్లా పరిషత్‌లకు చైర్‌పర్సన్‌గా ఎన్నికైన గౌరవ సభ్యులున్నారు.

| | | |
|---|---|---|
| పేరు | : | గడిపల్లి కవిత |
| హోదా | : | చైర్ పర్సన్ - జిల్లా ప్రజా పరిషత్ |
| జిల్లా | : | ఖమ్మం |
| పుట్టిన తేది | : | 02-02-1971 |
| చదువు | : | ఎమ్మెస్సి, బి.ఎడ్. |
| తల్లిదండ్రులు | : | కొత్తగూడెం వాస్తవ్యులైన ఎస్. రాములు, రాజ్యలక్ష్మి దంపతులకు 2వ సంతానంగా జన్మించినది |
| భర్త పేరు | : | జి. కృష్ణ ప్రసాద్ గారు సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా కొత్తగూడెంలోని బొగ్గుగనిలో పని చేస్తున్నారు. |

**రాజకీయ ప్రస్థానం :**

- ఉపాధ్యాయ వృత్తి వదిలి / రాజీనామా చేసి 2000 సం॥లో కొత్త గూడెం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పదవికి పోటీలో కౌన్సిలర్‌గా ఓటమిచెంది చైర్‌పర్సన్ పదవి కోల్పోయింది.
- తెలుగు దేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా ఆర్గనైజింగ్ సెక్రేటరిగా
- ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా పనిచేశారు.
- 2002 నుండి 2004 వరకు విజయవాడ దుర్గా టెంపుల్ ట్రస్టు బోర్డు సభ్యురాలిగా
- 2011 ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా పదవులు నిర్వహించి ప్రజలకోసం పనిచేస్తూ ప్రజా నాయకురాలిగా అంచలంచలుగా ఎదిగారు.
- 2014 సం॥ స్థానిక ప్రభుత్వ 4వ సాధారణ ఎన్నికల్లో కొత్తగూడెం మండలం నుండి జడ్పిటిసి సభ్యురాలిగా ఎన్నికై ఖమ్మం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



| | | |
|---|---|---|
| పేరు | : | బండారి భాస్కర్ |
| హోదా | : | చైర్ పర్సన్ - జిల్లా ప్రజా పరిషత్ |
| జిల్లా | : | మహబూబ్‌నగర్ |
| పుట్టిన తేది | : | 18-10-1968 |
| చదువు | : | హైస్కూల్ |
| తల్లిదండ్రులు | : | గద్వాల మండలం కాకులారం గ్రామ వాస్తవ్యులైన శ్రీమతి దేవమ్మ, నారాయణ అను దంపతులకు మొదటి కుమారుడు. |
| భార్య పేరు | : | లక్ష్మిదేవి |

**రాజకీయ ప్రస్థానం :**

- వీరి తండ్రి నారాయణ గారు కాకులారం గ్రామ పంచాయతీకి 1979 నుంచి 1988 వరకు సర్పంచిగా పనిచేశారు.
- వీరు కూడా 2001 నుండి 2006 వరకు కాకులారం గ్రామ పంచాయతీకి సర్పంచిగా పనిచేశారు.
- 2014 సం॥ 4వ సాధారణ ఎన్నికల్లో గద్వాల మండల ప్రాదేశిక నియోజక వర్గం నుండి తెలంగాణ రాష్ట్ర సమితి - పార్టీ తరపున జడ్పిటిసి సభ్యులుగా ఎన్నికై ఎస్సీ రిజర్వుడు జిల్లా పరిషత్ మహబూబ్‌నగర్‌కు ప్రస్తుతం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.
- అతి నిరుపేద కుటుంబంలో పుట్టిన ఇతడు సర్పంచ్ కంటే ముందు రైల్వేలో హమాలీ కూలీగా పనిచేశాడు.
- ప్రజా సంఘాలలో / దళిత ఉద్యమాలలో క్రియాశీలకమైన కర్యకర్తగా పనిచేశాడు.

పేరు : నేనావత్ బాలూ నాయక్



హోదా : చైర్ పర్సన్ - జిల్లా ప్రజా పరిషత్

జిల్లా : నల్గొండ

పుట్టిన తేది : 03-07-1972

చదువు : బి.ఎ.

తల్లిదండ్రులు : ముదిగొండ గ్రామ పంచాయతీలోని సూర్యతాండ వాస్తవ్యులైన లష్కర్ గమాని అను దంపతులకు ఏకైక కుమారుడు.

భార్య పేరు : జ్యోతి ప్రసన్న

**రాజకీయ ప్రస్థానం :**

- 1990 సం॥లో రాజకీయాల్లోకి ప్రవేశం
- భారత జాతీయ విద్యార్థి సమాఖ్య దేవర కొండ నియోజకవర్గం అధ్యక్షులుగా
- జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా
- జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగా
- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులుగా
- 2004 సం॥ దేవరకొండ జడ్పీటిసి సభ్యులుగా అదే సమయంలో జిల్లా ప్రణాళిక కమిటి సభ్యులుగా
- 2008 నుండి 2009 వరకు దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా
- 2009 నుండి 2013 వరకు దేవరకొండ ఎస్టీ రిజర్వ్‌డు శాసనసభకు శాసన సభ్యులుగా ఎన్నిక కావడం.
- 2014 సం॥ స్థానిక ప్రభుత్వ 4వ సాధారణ ఎన్నికల్లో దేవరకొండ జడ్పిటిసి సభ్యులుగా ఎన్నికై జిల్లా పరిషత్ ఎస్టీ రిజర్వ్‌డు కాగా దీనికి చైర్‌పర్సన్‌గా ఎన్నిక కావడం అభినందనీయం.

పేరు : గద్దల పద్మ



హోదా : చైర్ పర్సన్ - జిల్లా ప్రజా పరిషత్

జిల్లా : వరంగల్

పుట్టిన తేది : 04-12-1978

చదువు : బి.ఎ.

తల్లిదండ్రులు : ఖిలాషాపూర్ గ్రామ వాస్తవ్యులైన మాణిక్యమ్మ, యాదగిరి అను దంపతులకు మొదటి సంతానంగా జన్మించింది.

భర్త పేరు : గద్దల నర్సింగరావు గారు గత 14 సం॥ల నుండి తెలంగాణ రాష్ట్ర సమితిలో క్రియాశీలకమైన నాయకునిగా పనిచేస్తున్నారు.

స్వస్థలం : గండి రామవరం, నర్మెట్ట మండలం, వరంగల్ జిల్లా

**రాజకీయ ప్రస్థానం :**

- నర్మెట్ట మండలంలోని అబ్దుల్ నగరం అను మండల ప్రాదేశిక ప్రాంతం నుండి 2001 నుంచి 2006 వరకు ఎం.పి.టి.సి మెంబర్‌గా పనిచేశారు.

పేరు : గూడూరు రవి

హోదా : చైర్ పర్సన్ - జిల్లా ప్రజా పరిషత్

జిల్లా : కడప

పుట్టిన తేది : 03-05-1975

చదువు : ఇంటర్

తల్లిదండ్రులు : ఎర్రగుంట్ల మండలం తిప్పలురూ గ్రామ వాస్తవ్యులు జి. శాంతమ్మ దానం అను అతి నిరుపేద కుటుంబానికి చెందిన దంపతులకు మూడవ కుమారుడుగా జననం.

భార్య పేరు : జి. పార్వతి

**రాజకీయ ప్రస్థానం :**

- ఎం.పి.టి.సి సభ్యులుగా 2001 సం॥లో తిప్పలూరు మండల ప్రాదేశిక నియోజకవర్గం నుండి ఓటమి
- 2014 సం॥ 4వ సాధారణ ఎన్నికల్లో ఎర్రగుంట్ల మండలం నుండి వైఎస్ఆర్‌సిపి పార్టీ తరపున జడ్పిటిసి సభ్యులుగా ఎన్నికై ఎస్సీ రిజర్వుడు జిల్లా పరిషత్ కడపకు ప్రస్తుతం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.
- అతి నిరుపేద కుటుంబంలో పుట్టిన ఇతడు ఈ పదవి కంటే ముందు డ్రైవర్‌గా పనిచేశారు.

పేరు : డా॥ శోభా స్వాతి రాణి



హోదా : చైర్ పర్సన్ - జిల్లా ప్రజా పరిషత్

జిల్లా : విజయనగరం

పుట్టిన తేది : 12-08-1987

చదువు : బి.ఎ.

తల్లిదండ్రులు : తల్లి: శోభా హైమవతి దేవి ఎక్స్ -ఎమ్మెల్యే, తండ్రి: శోభా అప్పల రాజు ఇంజనీర్‌గా హిందూస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్ నందు పనిచేస్తున్నారు.

భర్త పేరు : గుల్లి పల్లి గణేష్ - మేనేజింగ్ డైరెక్టర్‌గా హర్ష స్టీల్స్ శ్రీకాకుళం నందు పనిచేస్తున్నారు.

స్వస్థలం : గుమ్మకొట పంచాయతీ పరిధిలోని భీమవరం అనే గ్రామం, అనంతగిరి మండలం, విశాఖపట్నం జిల్లా

**రాజకీయ ప్రస్థానం :**

- దంత వైద్య డాక్టర్‌గా పనిచేస్తున్న సమయంలో తెలుగుదేశం పార్టీ నుండి జడ్పిటిసి మెంబర్‌గా వేపాడ మండలం నుండి పోటి చేసే అవకాశం రావడం తద్వారా రిజర్వుడు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఎన్నిక కావడం.
- తల్లిగారైన శోభా హైమావతి గారు తెలుగుదేశం పార్టీ తరపున 1999 నుండి 2004 వరకు శృంగవరపు కోట అసెంబ్లీ నియోజక వర్గం నుండి శాసన సభ్యురాలిగా పనిచేశారు.
- ప్రస్తుతము తెలుగుదేశం పార్టీ, తెలుగుమహిళా రాష్ట్ర అధ్యక్షురాలిగా పనిచేస్తున్నారు.

**వెంకటయ్య, డి.టి.ఎం. మహబూబ్‌నగర్**

# ప్రజల ప్రణాళికలతో అభివృద్ధిబాట

**మన ఊరు-మనప్రణాళికల అమలుకు కసరత్తు రానున్న బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు శాఖలవారీ కేటాయింపులకు ఇది అధనం.**

గ్రామీణ అవసరాలకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పెద్ద పీట వేయనుంది. మన ఊరు - మన ప్రణాళికలో గుర్తించిన గ్రామ, మండల, జిల్లా ప్రణాళికల్లో సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించనున్నారు. సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల ద్వారా ఇచ్చే నిధులకు అధనంగా ప్రభుత్వం నిధులను ఇవ్వనుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు మన ఊరు-మన ప్రణాళిక లకు ప్రత్యేక నిధుల కేటాయింపులపై కసరత్తు మొదలైంది. గత నెలలో తయారు చేసిన పంచాయితీ, మండల, జిల్లా ప్రణాళికల్లో ప్రాధాన్యాల మేరకు పనులు చేపట్టనున్నారు. మన ఊరు- మన ప్రణాళికను ఒక ప్రత్యేక కార్యక్రమంగా అమలు చేయడంతో పాటు వీటి ద్వారానే అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతాయనే స్పష్టమైన సందేశాన్ని ఇవ్వనున్నారు. తద్వారా ప్రజల భాగస్వామ్యం మరింత పెరుగుతుందని ప్రభుత్వం గుర్తిస్తుంది. ఈ ప్రణాళికలో "గ్రామ సభల" నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాల్సిన వేలాది అభివృద్ధి పనులను గుర్తించారు. ముందుగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో మూడు పనులను, మండల స్థాయిలో పది, జిల్లా పరిషత్ పరిధిలో 20 నుంచి 30 పనులు అత్యంత ప్రాధాన్యంగా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పనులను సంబంధిత శాఖల ద్వారా చేపట్టనున్నప్పటికీ ప్రభుత్వం రానున్న బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులను కేటాయించనుంది. గ్రామ సభల ద్వారా వచ్చిన వినతుల మేరకు సుమారు 36 కోట్ల రూపాయలు సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమౌతాయని గుర్తించారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులను వ్యయం చేయడం ఇబ్బందికరం కావడంతో వివిధ శాఖల ద్వారా అమలయ్యే కార్యక్రమాలకు గ్రామ ప్రణాళికలను ప్రాతిప్రదిక చేయనున్నారు. దీంతో ఆయా శాఖలకు నిధులు కూడా మన ఊరు-మన ప్రణాళికల మేరకే విడుదల కానున్నాయి.

### శాఖలవారీగా పనుల గుర్తింపు

గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో గుర్తించిన పనులను సంబంధిత శాఖల్లో సాధారణ కార్యక్రమాల్లో భాగంగా చేపడతారు. ఆయా శాఖలకు ఉన్న బడ్జెట్ పరిధిలోనే వీటిని పూర్తి చేస్తారు. దీనికి తోడు బడ్జెట్‌లో కూడా ప్రత్యేకంగా నిధులను కేటాయించనున్నారు. తొలిప్రాధాన్యంలో ఎంపిక చేసిన పనులను పూర్తి చేసి మలివిడతకు శ్రీకారం చుడతారు.



ప్రణాళికల్లో గుర్తించిన సమస్యలు ఏ శాఖకు సంబంధించి ఎన్ని ఉన్నాయి? వాటికి ఎంత వ్యయం అవుతుంది? వంటి అంశాలను పంచాయతీ, మండల, జిల్లా స్థాయిలో విభజించారు. పంచాయితీ ప్రణాళికలకు సంబంధించి వివిధ శాఖలు, వాటిలోని అనుబంధ శాఖలు కలిపి 80 విభాగాల ద్వారా అమలు చేయాల్సి ఉంటుందని, ఏ శాఖ లేదా విభాగం పరిధిలో ఎన్ని నిధులు అవసరమౌతాయనే విషయాన్ని వెల్లడించారు. మండల ప్రణాళికలకు సంబంధించి 64 విభాగాల బాధ్యత ఉండగా జిల్లా ప్రణాళికల్లో గుర్తించిన అంశాల అమలు బాధ్యత 33 విభాగాలదిగా గుర్తించారు.

**సి.ఎం.పి.**



# విజయ దశమి

**ఏ పండుగ మన ధర్మంలో కన్పించినా అది సామాజిక స్పృహ సంఘాభివృద్ధీ కోసం ఏర్పడినదే తప్ప ఏవో అప్పచ్చులు తిని ఆనందించి మర్చిపోయే వేడుకరోజు కానే కాదు. అలాంటి నేపథ్యంతోనే అన్ని పండుగలూ నిర్ణయించబడ్డాయి ప్రాచీనుల ద్వారా. ఈ దృష్టితో చూస్తే ఈ 'విజయదశమి' అనేది విజయదశమి గా స్త్రీల చైతన్యానికి ఎన్నేన్నో విషయాలని బోధిస్తుంది. క్రమంగా చూద్దాం!**

### జయం/ వి-జయం

ఓ రాజు కొంతమంది సైన్యంతో మరో రాజు మీదికి దండయాత్ర చేస్తే అదృష్టవశాత్తూ గెలిస్తే దాన్ని 'జయం' అని మాత్రమే అనాలి శాస్త్ర దృష్టి ప్రకారం. మళ్లీ ఇదే రాజు మరో మారు మరో మీదకి యుద్ధానికి వెళ్లినప్పుడు అపజయం పాలు కావచ్చు. ఇలా జయం అపజయం అనే రెండూ ఎప్పుడేది వస్తుందో మనకి తెలియకుండా ఉండే స్థితిని 'జయం' అంటుంది శాస్త్రం. అందుకే 'జయాపజయాలు దైవాధీన' మంటుంటారు లోకంలో.

ఇక 'విజయ' మనే మాటకి అర్థం అది కానే కాదు. నిశ్చయంగా గెలిచి తీరడం. ఆ గెలవడమనేది సర్వకాల సర్వావస్థల్లోనూ, సర్వశత్రువుల మీదా అవుతుంది. అలాంటి జయమే 'విజయ' మంటే. మరి ఇదేలా సాధం? మని మన కన్పిస్తుంది. మానవ సహజమైన బుద్ధితో ఆలోచనతో తోటివారి సహాయ సహాకారాలతో జయాన్ని సాధించే శక్తికి, భగవంతుని అండదండలున్నట్లయితే అది తప్పక సాధింపబడి 'విజయ' మన్పించుకుంటుంది. అందుకే ఎవరికైనా పెద్దలకి ముఖ్యమైన పనిమీద వెళ్లబోతూ పాదాభివందనాన్ని చేస్తే 'జయోస్తు' అనరు 'విజయోస్తు' అంటారు. అంటే నీ మానవ కృషికి ఆ దైవం అనుకూలించి నీకు గెలుపునే ప్రసాదించుగాక! అని ఆశీర్వదించడం దీనిలోని భావమన్న మాట.

ఎప్పుడూ మానవుడొక్కడే దేన్నీ సాధించలేడు. మనిషి తానుగా కోరుకుని పనిని ప్రారంభించనిదే దైవం ఏమీ చేయలేడు. ఈ ఇద్దరి పరస్పర సహకారమే విజయానికి మూలం. రామ లక్ష్మణులనే జంటలో లక్ష్మణుడు మానవశక్తికి ప్రతీక. రాముడు దైవానుకూల్యానికి సంకేతం. అందుకే ఆ జంటకి ఎప్పుడూ విజయమే తప్ప పరాజయమనేదే లేదు.

అదే తీరుగా కృష్ణార్జునుల్లో అర్జునుడు మానవశక్తికి ప్రతీక. కృష్ణుడు దైవానుకూల్యానికి సంకేతం. కాబట్టే ఐదుగురైన పాండవులు 7 అక్షౌహిణుల సైన్యంతో నూరుమంది కౌరవుల్ని 11 అక్షౌహిణుల సైన్యంతో కురక్షేత్ర యుద్ధానికి సిద్ధపడినా ఓడించగలిగారు.

రాముడులేని లక్ష్మణుడూ, కృష్ణుడు లేని అర్జునుడు ఎలా మనకి కన్పడరో అలాగే మానవకృషికి దైవానుకూల్యమనేది మనం ప్రార్థించిన వేళ తప్పనిసరిగా ఉంటుంది.

అలాంటి మానవుని జయప్రయత్నానికి ఆ దేవీ అనుగ్రహం తోడైనప్పుడు లభించే గెలుపుని 'విజయం' అన్నారన్నమాట.

### 'దశమి' అంటే...?

సంస్కృతంలో దశ అంటే 'పది' అని అర్థం. 'దశమ' అంటే 10వది

లేదా పదవవాడు అని అర్థం. 'దశమి' అంటే 'తొమ్మిదింటి శక్తి తనలో దాగిన పది' అని అర్థం. ఒక ఆహార పదార్థంలో వస్తువుల సమూహం దాగి వుంటే ఆ తొమ్మిదీ తనలో కలిగిన తాను 'దశమి' అని అర్థం.

అందుకే ఈ వి-జయ-దశమి పండుగకి ఉత్సవాలు నవ(9) రాత్రులపాటే సాగుతాయి. ఏ అమ్మవారు గడిచిన 9రోజులపాటూ యుద్ధాన్ని రాక్షసులతో చేస్తూ చేస్తూ పదవ రోజుకి వి-జయాన్ని సాధించారో, ఈ విజయం వెనుక ఆ తొమ్మిది రోజుల కృషి శక్తీ దాగి ఉందో ఆ కారణంగా ఇది 'విజయదశమి' అయిందన్నమాట.

దశ(10) అనేది పూర్ణసంఖ్య. శుభానికే అశుభానికీ కూడ వాడబడే పవిత్రమైన సంఖ్య- అపవిత్రత ఏ మాత్రమూ లేని సంఖ్య. అందుకే శ్రీహరి ప్రధానంగా దశ అవతారాలనే ఎత్తాడు. మనని రక్షించే దిక్కులు కూడ భూమ్యాకాశాలనే రెంటితో కలిపి పదే. దశదిశలని అందుకే అంటాం. ఏ యింటినైనా కుటుంబమనాలంటే ఆ ఇంట్లో ఓ పదిమంది ఉండాలంటుంది విష్ణుపురాణం.

***మాతా పితా స్నుషే పుత్రౌ పుత్రీ పత్న్యతిథి స్స్వయమ్।***

***దశ సంఖ్య కుటుంబేతి విష్ణునోక్తం ద్విజోత్తమ॥***

తన తల్లీ, తండ్రీ, ఇద్దరు కోడళ్లూ, ఇద్దరు పుత్రులూ, ఇటీవలే పుట్టింటిని చూడ్డానికొచ్చిన కుతురూ, తన భార్యా, ఓ అతిథీ, తానూ కలిపి పదిమంది అందుకే 'పదిమంది ఉన్న ఇల్లు' అంటుంటారు. శ్రీహరి విరాట్పురుషునిగా అవతరించినప్పు ఆయన పరిమాణం కూడ 10 అంగుళాలే (అత్యతిష్ఠ ద్దశాంగులమ్) అంటుంది. పురుష సూక్తం. దురదృష్టవశాత్తూ ఎవరైనా మరణిస్తే దశాహం దశదినకర్మ అని చేస్తుంటారు. ఇలా 10 అతి ప్రాధాన్యముంది కాబట్టే వ్యక్తి తన ప్రతి 10 ఏళ్లకీ ఒక్కో మార్పుని పొందుతూ 10×10=100 సంవత్సరాల ఆయుష్యం కలిగి ఉండటాని జ్యోతిశ్శాస్త్రం చెప్తుంది. తాను చేసిన దుష్కర్మల కారణంగా ముందే గతించవచ్చునేమో గాని, నిజానికి వ్యక్తి ఆయుష్కాలం 'శతమానం భవతి.... (100)' మాత్రమే.

ఏ జగదంబిక 10 వరోజున మహిషాసురుణ్ణి చంపి విజయాన్ని కైవశం చేసుకుందో ఆ కారణంగా విజయాన్ని సాధించిన ఆ దశమి వి-జయ-దశమి' అయితే, లోకంలో ఉన్న ప్రతి వివాహిత స్త్రీ కూడ 9 నెలలపాటు గర్భంలో శిశువుని దాచుకుని వ్యాధులతో పోరాడి పోరాడి 10నెలలో 10రోజులోగా విజయాన్ని సాధించి 'తల్లి' గా తన స్థానాన్ని పెంచుకొంటోంది. ఆ కారణంగా జగదంబిక 10వరోజు లోకంలోని తల్లికి 10వనెలకి సంకేతమన్నమాట!

ఆ తొమ్మిది రోజుల్లో జగదంబిక ఎలా విశుక్ర -విషంగ-దక్షాక్ష-రక్తబీజ- రక్త జిహ్వ- భండాసుర-శుంభ - మహిషాసురుల్ని క్రమంగా వధించిందో అలా మనని కన్నతల్లి కూడ ఏ నెలలో ఆ శారీరకబాధల్నీ వ్యాధుల్నీ దాటి మనవి కంది. అయితే జగదంబికాను గ్రహం కారణంగానే మనం జీవిస్తూ పుట్టాం జీవిస్తున్నాం కాబట్టి అమ్మ సాధించింది కూడ వి-జయమే అన్నమాట.

## సామాజిక స్పృహ....?

ఈ పండుగలో గొప్ప సామాజిక స్పృహ కూడ ఉంది. అమ్మ ఆ పైన అనుకున్న రాక్షసుల్ని చంపిందనగానే అమ్మ పెద్ద హంతకురాలనే అభిప్రాయం మనకి అన్పించవచ్చు మనమంటే గిట్టనివాళ్లు మన అమ్మని ఆ తీరుగా దుల్పిమర్శ చేయనూవచ్చు. కాబట్టి ఆ రాక్షసవరధల్లో ఉన్న అంతర్థాన్ని మనం తెలుసుకోవాలి.

## విశుక్రుడు

'శుక్ర' అనే పదానికి జారిపడమని అర్థం. వి-శుక్రడంటే మరింతగా జరిపడేవాడని భావం. జారిపడడమేమి? టనిపిస్తుంది. ఎవరైతే తానన్న మాట మీద నిలబడకుండా ఎప్పుడూ మాట విషయంలో జారిపోతూ ఉంటాడో (తానన్న మాట ప్రకారం నడుచుకోడో) వాడు విశుక్రుడన్న మాట. ఈ లక్షణాన్ని మనం తొలగించుకోవాలంటోంది. అమ్మ పరోక్షంగా.



## వి-సంగుడు

వి+సంగుడు కలిస్తే విషంగుడౌతుంది. సంగమంటే సంబంధం. వి + సంగమంటే ఎప్పుడూ ఎక్కడా ఎవరితోనూ ఏ విధంగాను కూడ సంబంధబాంధవ్యాలని కలిగుండకుండా కేవలం తానూ తనభార్యా తన పుత్రులూ' అనే ధోరణిలో ఉండడమని అర్థం.

అలాంటి లక్షణం కలవాడు 'విషంగుడు' వాణ్ణి సంహరించింది అమ్మ అంటే మనం అలా ఉండనే కూడదని పరోక్షంగా మనకి చెప్పడమేనని అర్థం. అమ్మకదామరి! మనం ఎలా 'నడుచుకోవాలో ఇంకేవరు చెప్తారు?

### రక్తాక్షుడు

ఎదుటివాళ్ల విద్య రూపం గుణం సంపద... అన్నింటినీ చూసి కళ్లనిండా నిప్పులు పోసుకుంటూ ఈర్ష్యాద్వేషాలతో పగతో ఉంటూ-ఎప్పుడు మనకి ఏ చెడు జరుగుతుందా! సంతోషిద్దా-మనే అభిప్రాయంతో ఉండేవాడన్నమాట. ఆ లక్షణముంటే తొలగించుకోవలసిందని చెప్పడం ఈ రాక్షసవధలోని ఆంతర్యం.

### రక్తబీజ

ఒక్కొక్కరికి తమలో దుర్గాణాలు చాడీలు చెప్పడం-నిందలు వేయడం- ఇద్దరికి మధ్య కలహాన్ని పెట్టడం... సహజంగా పుట్టుకతో వస్తాయి. అలాంటి తమ లక్షణాన్ని తాము తమతోనే ముగింపజేసుకోకుండా, పోనీ మార్పుకోసం ప్రయత్నించకుండా ఆ లక్షణాన్ని పదిమందికీ వ్యాప్తి చేయడం (బీజాన్ని నాటి చెట్టుని పెంచి పోషించినట్టుగా) రక్తబీజ లక్షణం. అందుకే రక్తబీజుడన్నాడు. గదా!- నాశరీరం నుండి ఒక్క రక్తపు బొట్టు నేలన పడ్డా నాలాంటి వాళ్లు ఒక్కో బొట్టు నుండి వేయిమంది పుట్టా-లని. ఎంత దుర్మార్గం? కాబట్టి అలాంటి వ్యాప్తి చేసే లక్షణమున్నవారిని దూరంగా ఉంచాలనీ, వారికి దూరంగా ఉండాలనీ, మంచికిగాని చెడుకి గాని వాళ్లకి మనం చర్చనీయాంశం కారాదనీ అమ్మ చెప్తోందన్నమాట!

### రక్త జిహ్వా

జిహ్వ అంటే నాలుక. నాలుక నాలుక అనేది మాటని తెప్పించే చక్కని అవయవం. ఒక్కొకడు మాట్లాడుతూ ఉంటే వినలేనంత



ఘోరమైన భాష, పదిమందిని దుర్విమర్శ చేసే విధానం, ఓర్వలేని తనం...ఇలాంటివి కన్పిస్తాయి. అలా కఠినంగా పరుషంగా ఉండే తనం ఉండరాదని అమ్మ ఉపదేశించడమే వీని వధతోనలి రహస్యం.

### భండాసుర

'భండవ' అంటే బద్ధకమని అర్థం. ఇవాళ్టి పనిని రేపూ, ఇవాళ్టి రేపటి పనిని ఎల్లుండికీ... అలా వాయిదా వేసుకుపోతూండే బద్ధకం భండత్వం. ఇది ఓ రాక్షసలక్షణం. అలాంటి భండాసురుడు ఏలుతుండే రాజ్యం పేరు 'శూన్యకం' ట. (అవునుమరి! బద్ధకమున్న వానిలో అభివృద్ధి ఏముంటుంది? అందుకే వాడి రాజ్యం శూన్యం) అలాంటి భండాసురుణ్ణి సంహరించిదంటే బద్ధకాన్ని విడనాడవలసిందిగా చెప్తోందన్నమాట.

### శుంభుడు

శుంభ నిశుంభలనే వాళ్లిద్దరు. వాళ్లే అహంకార, మమకారాలకి ప్రతీకలు. ఒక్కొక్క వ్యక్తి మాట్లాడుతుంటే అన్ని అక్షరాల్లోనే 'నేనూ-నాది-నా....' అనే తనమే తప్ప మరోటి కన్పడనే కన్పడదు. అహంభావివల్ల జరిగేదంటూ ఏమీ ఉండదనిత చెప్పడానికే వాణ్ణివధించింది అమ్మ.

### మహిషాసురుడు

దున్నపోతు అనే తెలుగు పదాన్నే సంస్కృతంలో 'మహిష' మంటారు. దానికి సొంత ఆలోచన ఉండదు. తన తిండిని కూడ ఎవ్వరైనా తెస్తే తినే లక్షణం దానిది. అంతటి తమోగుణం నిండిన జంతువది. ఎవరు తనని చేలో గడ్డినో పంటనో మేస్తోందనే అభిప్రాయంతో మోదినా ఏ మాత్రపు అభిమానమూ లేకుండా మళ్లీ అదే చేలో పడి పంటతోపాటు దెబ్బల్ని కూడ తినే లక్షణం దానిది. చేసిన తప్పునే చేసేవాళ్లూ- దేన్నీ పట్టించుకోని వాళ్లూ- విశేషించి అభిమానమనేదే లేనివాళ్లూ- తమ ఈ తీరు ప్రవర్తన ద్వారా తమని నమ్ముకున్న వారికి మృత్యువుని (చావుతో సమానమైన కష్టాన్ని) తెచ్చేవాళ్లూ నిజమైన మహిష+అసురులు. అలాంటివారిని ముందే గుర్తించి వాళ్లతో ఏ తీరు పరిచయమూ లేకుండా ప్రవర్తించాలనేది అమ్మ హితబోధ.

ఇలా అమ్మ మనందరికీ సంఘంలో బతకవలసిన విధానాన్నీ- ప్రవర్తించవలసిన తీరు తెన్నులీ - ఉండకూడని లక్షణాలీ - ఆయా వ్యక్తుల కథల్ని చెప్తున్నట్టుగా చెప్తు వాళ్లని మన చేరువలోని కూడా రాకుండా ఉండేలా మనం చేసుకోవాలని మంచి ఉపదేశాన్నిస్తోంది.

ఇలాంటి వి-జయ-దశమి పండుగలోని పరమార్థాన్ని ఇలా గ్రహించిన పక్షంలో తగు జాగ్రత్తలో ఉన్న సందర్భంలో ఈ దశమి విజయాన్నే ఇస్తూ నిజమైన విజయదశమి కాక నురేమౌతుంది? సర్వేషాం విజయోస్తు.

**- డా॥ మైలవరపు శ్రీనివాసరావు**

# భూగర్భ జలాలను జాగ్రత్తగా ఉపయోగించాలి

- ☆ ఆందోళన కలిగిస్తోన్న భూగర్భజలశాఖ నివేదికలు
- ☆ అడుగంటిన భూగర్భజలాలు
- ☆ జంట జలశయాల నీటి నిల్వలు ప్రమాదకరం
- ☆ అప్రమత్తమైన అధికారులు
- ☆ అత్యవసర పంపింగ్‌కు అధికారుల ముమ్మర ఏర్పాట్లు

జూలై నెలవరకు 303,8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 199.9 మి. మీటర్లు మాత్రమే నమోదయ్యింది. అంటే నివేదికల ప్రకారం 34 శాతం మేర తక్కువగా నమోదైనట్లు బేగంపేట వాతావరణ శాఖ అధికారుల రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది జూలైతో పోల్చితే అన్ని ప్రాంతల్లోనూ భూగర్భనీటి మట్టాలు తగ్గాయని, ప్రస్తుతం 300 మీటర్లు దాటితేనే బోరు పడే పరిస్థితులు నగరంలో నెలకొన్నాయని జల వనరులు నిపుణులు చెబుతున్నారు.



### గత ఆరేళ్లుగా నమోదైన వర్షపాతం..

| సంవత్సరం | వర్షపాతంనమోదు(మి.మీ) | తేడా శాతం |
|---|---|---|
| 2009 | 563 | -8 |
| 2010 | 966 | 51 |
| 2011 | 523 | -18 |
| 2012 | 633.8 | -2 |
| 2013 | 738.9 | 15 |
| 2014 | 303.8 | --- |

వర్షాభావ కారణంగా నగర దాహార్తి తీర్చడంలో కీలకమైన జంట జలాశయాలు ఉస్మాన్‌సాగర్, హిమయత్‌సాగర్‌లో నీటి నిల్వలు వేగంగా అడుగంటుతున్నాయి. ప్రస్తుత నీటి నిల్వలు మూడు నుంచి నాలుగు నెలలు మాత్రమే వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికోసం యుద్ధప్రాతిపదికన రూ. 51 కోట్లతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

### నీటి విలువ తెలుసుకొని వాడుకోవాలి

నగరవాసులు భూగర్భజలాల వినియోగంలో పొదుపు పాటించాలని, వాననీటి సంరక్షణకు పక్కా ఏర్పాట్లు చేసుకోవాలని సహాయ శాస్త్రజ్ఞుడు జి. నర్సింహులు తెలిపారు. అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలే కాక ఇళ్లలోనూ ఇంకుడు గుంతల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. వ్యర్థ పదార్థాల కారణంగా వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదన్నారు. పూర్తిస్థాయిలో వాల్టా చట్టం అమలైతే భూగర్భజలాల పరిస్థితి మరింత మెరుగుపడే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

వాస్తవంగా గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రతి ఏటా 643. 5 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదు కావాల్సి ఉంది.

2014 లో ఇప్పటివరకు 303.8 వర్షపాతం నమోదు కావాల్సి ఉందని వాతావరణం శాఖ అంచనా. కానీ ఆగస్టు 2 నాటికి 199.9 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదు చేసుకుంది. -34 శాతం తక్కువ వర్షపాతం నమోదు చేసుకోవడం గమనార్హం.

### ప్రమాదంలో పాతాళ గంగ..!

ప్రతి నెల మాదిరిగానే జూలై చివరి నాటికి భూగర్భజల వనరుల శాఖ అధికారులు గ్రేటర్ మండలాల్లో పీజో మీటర్ల ద్వారా భూగర్భజలాల పరిస్థితిపై అధ్యయనం చేశారు. 2013 జూలై నాటికి ఈ ఏడాది జూలైతో పోల్చితే అన్ని ప్రాంతల్లో భూగర్భ జలాలు ఆందోళనకర స్థాయిలో పడిపోయాయి. అన్ని ప్రాంతాల్లో కలిపి మొత్తం 2.20 మీటర్ల మేర పడిపోయింది. బోర్ల వాడకం ఎక్కువగా ఉండడం, ఇంకుడు గుంతల నిర్మాణాల లేమి ఇతరత్రా కారణాలతోనే వరద నీరు ఇంకే మార్గం లేకపోవడం భూగర్భజలాలు పెరగకపోవడానికి కారణం.

ఇంకుడు గుంతల నిర్మాణాలకు జల మండలి అధికారులు వినియోగదారుల నుంచి రూ. 22 కోట్ల వసూలు చేసినా నిర్మాణాల విషయానికొచ్చే సరికి ఏడు వేలు పూర్తి చేసుకోలేకపోవడం అధికారుల పనితీరును అద్దం పడుతుంది.



## ఆందోళనకర స్థాయిలో తాగునీటి సరఫరా..

వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టని ఫలితంగా చాలా వరకు జలమండలి అందిస్తున్న తాగునీటిపై అదనపు భారం పడుతుంది. ఈ నేపథ్యంలోనే వర్షాభావ పరిస్థితులతో ప్రధాన జలాశయాల్లో నీటి మట్టాలు వేగంగా అడుగంటుతున్నాయి. ప్రస్తుతం ఉస్మాన్‌సాగర్‌లో 0.747 టీఎంసీలు (149 రోజులకు సరిపడా), హిమాయత్‌సాగర్‌లో 0.575 టీఎంసీలు (144 రోజులకు సరిపడా) వస్తున్నాయని జలమండలి అధికారులు అంచనా వేశారు.

**గత సంవత్సరంతో పోల్చుతూ... ప్రస్తుతం భూగర్భజలాలు... ఉన్నస్థాయి (మీటర్లలో)**

| ప్రాంతం | గత ఏడాది | ఈ ఏడాది | తగ్గిన నీటిమట్టం |
|---|---|---|---|
| ఎస్.ఆర్ నగర్ | 18.85 | 1.15 | -0.20 |
| హుమాయున్‌నగర్ | 1.15 | 3.30 | -2.15 |
| కుల్సుంపుర | 4.00 | 9.29 | -5.29 |
| చంద్రాయణగుట్ట | 8.20 | 10.60 | -2.40 |
| చార్మినార్ | 10.45 | 11.37 | -0.92 |
| మారేడ్‌పల్లి | 22.05 | 25.25 | -3.20 |
| నాంపల్లి | 7.00 | 8.77 | -1.77 |
| గచ్చిబౌలి | 1.85 | 3.65 | -1.80 |
| సైదాబాద్ | 2.85 | 7.00 | -4.15 |
| బహుదూర్‌పుర | 1.10 | 1.67 | -0.57 |
| కుత్బుల్లాపుర | 4.30 | 5.60 | -1.30 |
| సరూర్‌నగర్ | 10.90 | 14.13 | -3.23 |
| బాలానగర్ | 8.80 | 10.95 | -2.15 |
| మల్కాజ్‌గిరి | 22.35 | 24.26 | -1.91 |
| రాజేంద్రనగర్ | 10.65 | 12.00 | -1.35 |

ముందుస్తుగా రూ.51 కోట్లతో కార్యాచరణ ప్రణాళిక కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. అత్యవసర పంపింగ్ కోసం ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది.


చినుకు పడితే నగరం చిగురుటాకులా వణికి పోతుంది.. బస్తీ, వీధులు, కాలనీలు చెరువుల్లా మారిపోతాయి. కానీ వాన వెలిసిందంటే మళ్లీ నీటికి కటకటే! ఇదీ భాగ్యనగర ప్రజల దుస్థితి.



వరద నీరంతా మూసీ పాలవుతుండడం శోచనీయం. ఈ క్రమంలోనే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నగర తాగునీటి వ్యవస్థ ఆందోళనకర స్థాయికి చేరే ఛాయలు కనిపిస్తున్నాయి. మున్ముందు కూడా వర్షాభావ పరిస్థితులు నెలకొంటే నగర నీటి బొట్టు ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయని సంకేతాలు తెలియజేస్తున్నాయి. దీంతో ఇటు ప్రజలను, అటు అధికారుల్లో గుబులు పుట్టిస్తుంది. భూగర్భజలవనరుల శాఖ, వాతావరణ, జలమండలి అధికారుల తాజా నివేదిక ఆధారంగా నగరంలో జలాల పరిస్థితులపై 'టీ' మీడియా కథనం.

*- ప్రభుత్వ మీడియా & సి.ఎం.పి.*

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ 2014-2015 సంక్షేమ అభివృద్ధికి ప్రాధాన్యత



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ 2014-15కి గాను 1,11 లక్షల కోట్లతో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు 20.8.2014 శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో రూ.19 వేల కోట్ల లోటును చూపించారు. ప్రాథమిక విద్యకు భారిగా కేటాయింపులు చేశారు. 2029కి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. సాగునీటికి గాను 8,475కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు.**

మొట్టమొదటి ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో లక్షా 11వేల 884 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో ప్రణాళిక వ్యయం 26,673కోట్లు, ప్రణాళికేతర వ్యయం 85,151కోట్లుగా వుంది. రెవెన్యూ లోటు 6064 కోట్లుగా మంత్రి వెల్లడించారు. ప్రాథమిక విద్యకు 12,595కోట్లు కేటాయించారు. అభివృద్ధి కోసం ఏడు మిషన్లను ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ శాఖల అనుసందానంతో వ్యూహాత్మక అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సామాజిక సాధికారికత సేవారంగ మిషన్ మిషన్లు ఉంటాయని ప్రతి మిషన్‌కు ముఖ్యమంత్రి అధ్యక్షునిగా వ్యవహరిస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్నో సవాళ్ళును ఎదుర్కుంటుందని వాటిని ఎదుర్కొనెందుకు మనమందరం కృషి చేయాలని అన్నారు.

**వివిధ శాఖల పరంగా జరిపిన కేటాయింపులు అ విధంగా ఉన్నాయి**

- హోంశాఖకు ............ రూ. 3734 కోట్లు
- విపత్తుల నిర్వహణకు ............ రూ. 403 కోట్లు
- ఐ.టి. శాఖకు ............ రూ. 111 కోట్లు
- పరిశ్రమల శాఖకు ............ రూ. 615 కోట్లు
- ఇంధన శాఖకు ............ రూ. 7164 కోట్లు
- యువజన సర్వీసులశాఖ ............ రూ. 126 కోట్లు
- వికలాంగుల సంక్షేమ & వృద్దులకు ............ రూ. 65 కోట్లు
- మహిళా శిశుసంక్షేమశాఖకు ............ రూ. 1049 కోట్లు
- మైనార్టీ సంక్షేమ శాఖకు ............ రూ. 371 కోట్లు
- వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ............ రూ. 3130 కోట్లు
- గిరిజన సంక్షేమ శాఖకు ............ రూ. 1150 కోట్లు
- రోడ్లు భవనాల శాఖకు ............ రూ. 2612 కోట్లు
- మౌలిక వసతులకు ............ రూ. 73 కోట్లు
- అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతికశాఖ ............ రూ. 418 కోట్లు
- విద్యకు ............ రూ. 2275 కోట్లు
- ఇంటర్ విద్యకు ............ రూ. 812 కోట్లు
- పాఠశాల విద్యకు ............ రూ. 12,595 కోట్లు
- వైద్య ఆరోగ్య శాఖకు ............ రూ. 4388 కోట్లు
- కార్మిక, ఉపాధి కల్పనకు ............ రూ. 276 కోట్లు
- పట్టణాభివృద్ధి శాఖకు ............ రూ. 3134 కోట్లు
- గ్రామీణ నీటి సరఫరాకు ............ రూ. 1115 కోట్లు
- పంచాయతీ రాజ్‌కు ............ రూ. 4260 కోట్లు

కేటాయింపులు చేశారు.

\- సి.ఎం.పి.

Printed & Published by: J. Raymond Peter, Commissioner, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : J. Raymond Peter**